Vol. IV
Book No. 3

4th August 1982
(Wednesday)
13 Sravan, 1904 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | Statement by the Chief Minister | |
| | Re: Strike of Secretariat Emplo---- | 273 |
| 2. | Point of Information: | |
| | Re: Strike of the Nurses in the State | 287 |
| 3. | Annual Financial Statement (Budget) for 1982-83 (General Discussion) | 298 |
| 4. | Announcement: | |
| | Re: Constitution of Joint Select Committee | 349 |
| 5. | Statement bp the Finance Minister: | |
| | Re: Strike by the Secretariat Employees (Called off) | 350 |

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
at Prasad Printers Hyderabad.
1987

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker :

Deputy Speaker : Sri A. Eswara Reddy

Panel of Chairmen :
1. Smt. D. Indira
2. Sri D. K. Samarasimha Reddy
3. Sri B. Niranjana Rao
4. Sri V. Sobhanadreeswara Rao
5. Sri K. Govinda Rao
6. Sri C. N. Reddy

Secretary : Sri I. Sadasiva Reddy

Joint Secretary : Sri D. L. Narasimham

Deputy Secretary : Sri M. Ramanadha Sastry

Assistant Secretaries :
1. Sri S. Purnananda Sastry
2. Sri M. Viswanatham
3. Sri J.V. Ramana Murthy
4. Sri P. Bashaiah
5. Sri A.V.G. Krishna Murthy
6. Sri M.V. Hanumantha Rao
7. Sri N. Pattabhirama Rao
8. Sri Habeeb Abdur Rahman

Chief Reporter : Smt. M. V. S. Jayalakshmi

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Fifteenth Day of the Twelfth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 4th August, 1982

The House met at Half-past Eight of the Clock
(Mr. Deputy Speaker in the Chair)

## STATEMENT BY THE CHIEF MINISTER

re :- Strike of the Secretariat Employees.

శ్రీ జి. లచ్చన్న (సోమ్‌పేట) :- అధ్యక్షా. ఈవేళ ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడింది దానిమీద ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు చేయడం మంచిది. ఇప్పుడు సెక్రటేరియట్‌లో ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంప్లాయిస్, నర్సెస్ స్ట్రయికు చేస్తున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటు చేయడం మంచిదని మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రి *శ్రీ టి వెంకట్రాం :- అధ్యక్షా, గత 2 రోజులుగా జరుగుతున్నటువంటి విషయాలు ఎప్పటికప్పుడు సభవారికి నేను తెలియజేస్తూ వచ్చాను. మరల ఇప్పటివరకు జరిగినటువంటి విషయాలన్నీ కూడా గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేయదలచుకున్నాను. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినటువంటి సచివాలయ సిబ్బందికి ఇంటర్నల్‌గా డిపార్టుమెంటల్ ఆర్గనైజేషన్స్‌కు సంబంధించిన వ్యవహారాలలో వచ్చినటువంటి ఏర్పాటు గురించి మాట్లాడడం జరిగింది. సెక్రటేరియట్‌నుంచి ఇంత శాతం, డిపార్టుమెంటులో కాని డైరక్టరేటులో కాని ప్రమోషన్సుకు వుండాలి, అలాగే మఫిసిల్ నుంచి సెక్రటేరియట్‌కు ఇంత శాతం వుండాలనే విషయాలపైన డిపార్టుమెంటల్ ఆర్గనైజేషన్‌లో సెక్రటేరియట్ స్టాఫ్‌కు మఫిసిల్ స్టాఫ్‌కు చేసే రేషియోపైన సెక్రటేరియట్ అసోసియేషనువారికి కొన్ని డిమాండ్సు వున్నాయి. ఆ డిమాండ్సు కోసం వారు యాజిటేషను మొదలుపెట్టడం, మొన్న లాఠీ ఛార్జి జరిగే రెండు రోజుల ముందు వారు జి.ఎ డి కి రాకముందు స్లోగన్సు షౌట్ చేయడం, మధ్యాహ్నం 1, $1\frac{1}{4}$ గంటలకు షౌట్ చేయటం తరువాత వెళ్ళడం జరుగుతూ వచ్చింది. అప్పుడు నేను చీఫ్ సెక్రటరీకి కబురుచేసి వారితో మాట్లాడే ఏర్పాటు చేయండి. మీరు మాట్లాడండి.

---

* An asteristic before the name indicatek confirmation by the Member.

వారి గ్రివెన్సెస్ ఏమివున్నా ఈ విధంగా విత్ ఇన్ ది కాంపసు స్లోగన్స్ షౌటు చేయడం మంచి పద్ధతి కాదేమో మాట్లాడండి అని చెప్పడం జరిగింది. ఆయన మీరు చర్చ కు రావలసిందని జాయింటు సెక్రటరీతో కబురు పంపినా వారు ఏ కారణంచేతనో చర్చ కు రాలేదు. చివరకు మీరు చర్చలకు రావడం లేదు చర్చలకు రమ్మని ఆహ్వానించినా రావడంలేదు. ఈరకంగా డిమాన్‌స్ట్రేషను చేయడం మంచిది కాదు మీరు సామరస్యాపూర్వకంగా మీకున్నటువంటి డిమాండ్సును, ఇబ్బందులను తొలగించు కొనడం మంచిది. కాని ఈ పద్ధతిలో చేయడం మంచిదికాదని ఆయన నోటీసు ఇస్తూ మీరు ఈ విధంగా చేస్తున్నారని నలుగురు ఆఫీసు బేరర్సును సస్పెండు చేయడం జరిగింది. సోమవారం మనం యిక్కడ సమావేశమవుతున్న సమయంలో మామూలుగా 1, 1¼ గంటలకు స్లోగన్సు షౌటు చేసే అలవాటు వున్నా 11 గంటలకే మొదలు పెట్టడం జరిగింది ఈ లోపుగా వారు కొంత ఉధృతం చేయబోతున్నారని, ఉధృతం చేసే అవకాశం వుందని, ఉద్యోగస్థులు ఏమైనా పొరపాటు చేసే అవకాశం వుందని 144 ఆర్డర్సు ఇస్యూ చేయడం, పోలీసును భద్రతకోసం అక్కడ వుంచడం జరిగింది.

ఇప్పుడు సరే రాళ్లు రువ్వడం చెప్పులు వేసుకోవడం అలాంటిది జరిగినటువంటి కారణంగా ప్రొవకేషన్ ఉండి, ఆఫీసులోనికి పోయి ఫ్యూజులు లాగడం కొంతమందిని బయటికి లాగడం ఉద్యోగస్థులను, ఇలాంటివి అన్నీ జరిగినాయి. ఇక్కడ మనమంతా సభలో ఉన్నాము. ఆ సమయంలో అలాంటిది జరగడంవల్ల తప్పనిసరిగా లాటీ చార్జీ చేశాము అని చెప్పి పోలీసులు చెప్పడం జరిగింది. ఆ తరువాత నేను మొన్న సాయంకాలం స్టేటుమెంటులో కూడా చెప్పి ఉన్నాను. గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు తరువాత జైపాలరెడ్డిగారు అక్కడ నేను దగ్గరకి వెళ్ళి వారు వారితో మాట్లాడడం తరువాత ఇతరత్రా ఉన్న సెక్రటేరియటు ఎసోసియేషన్ వారు అందరు కూడా ఇక్కడికి వచ్చి నన్ను కలుసుకోవడం, కలుసుకున్నప్పుడు ఏది ఎట్లా ఉన్నా ఈ లాటీ చార్జి జరగడం మన ఎంప్లాయీసుకి ఈ రకమైనటువంటి హర్టు జరగడం ఇవి అన్నీ దురదృష్టకరము.

మీ సమస్యల సాధన కోసం సామరస్యంగా పరిష్కారం చేసుకుంటే బాగుంటుంది జరిగినటువంటి సంఘటన విచారకరమైనది, దురదృష్టకరమైనది సత్వరం వారిని కూడా పిలిపించిమాట్లాడడానికి నాకు ఇబ్బంది ఉండదు. మాట్లాడాలనే వున్నది. మీరు దయచేసి వాళ్లని ప్రశాంత వాతావరణం నెలకొల్పేట్లు దానికి సహకరించవలసిందిఅని నేను చెప్పాను. వారు కోరిన వెంటనే ఎవరిని అయితే అరెస్టు చేశామో వారిని రిలీజు చేయడం తరువాత సస్పెన్షన్ ఆర్డరు చేసిన వారికి సస్పెన్షన్ ఆర్డరుని ప్రొవోక్ చేయడం, 144 ఆర్డర్సు కూడా [illegible], తరువాత పోలీసులన్నీ అక్కడ నుంచి విత్‌డ్రా చేయడం ఇవి

అన్నీ కూడా జరిగినాయి. ఆరోజు సాయంకాలము 6 1/2-7 గంటలనుండి దాదాపు 10 1/2 గంటల వరకు కూడా నేను వాళ్లతో చర్చ చేస్తూనే వచ్చాను. అప్పుడు వేరే పనిమీద అక్కడ నా దగ్గరకు వెంకయ్యనాయుడుగారు వచ్చినప్పుడు కూడా వారిని నేను కూర్చోమని చెప్పి రిక్వెస్టు చేయడం జరిగింది. వారు ప్రొహిబిటరీ ఆర్డరు ఎత్తి వేయమన్నప్పుడు ఎత్తి వేశాము. సస్పెన్షన్ తీసివేయమన్నప్పుడు సస్పెన్షన్ తీసి వేశాము. వారికి వుండే గ్రీవెన్సెస్ అన్ని కూడా, మరొక ఎంప్లాయీసుకి జిల్లాలో పని చేసే ఎంప్లాయీసుకి ఇబ్బంది లేకుండా వాళ్ల రిప్రజెంటేటివ్స్‌ని కూడా కూర్చో పెట్టుకుని మీ రిప్రజెంటేటివ్స్‌ని కూర్చోబెట్టుకుని చర్చ చేద్దాము అని చెప్పడం జరిగింది. ఒకవేళ మీరు చీఫ్ సెక్రటరీతోటి చర్చ జరిగితే చాలదు అని అనుకుంటే నేను కూడా పాల్గొంటా నని చెప్పకాడను, నేను కూడా తప్పకుండా చర్చలలో పాల్గొంటాను అనికూడా చెప్పడం జరిగింది. ఇవి అన్ని జరిగినాయి. అదే కాకుండా ఈ సంఘటన ఎంక్వయిరీ చేయాలి అంటే నేను మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీగాని లేదా సీనియర్ ఐ. ఎ. ఎస్. ఆఫీసరుతో ఎంక్వయిరీగాని మీ ఇష్టము ఏ ఎంక్వయిరీ అయినా చేయిస్తాను మరి ఎవరైనా పొర బాటు చేసి వుంటే, తప్పుచేసి వుంటే ఆ ఎంక్వయిరీ అయిన తరువాత వాళ్లపైన మనం చర్య తీసుకోవచ్చు కాబట్టి మీరు యధావిధి డ్యూటీసుకి రావలసిందని. మీకు అన్యాయం చేయాలని మాకు ఎప్పుడూ లేదు, మీరంతా సంతృప్తిగా వుండాలనే మా కోరిక.

మరి జరిగినటువంటి సంఘటనకి నేను విచారం వ్యక్తం చేసిన తరువాత మీరు చెప్పినటువంటి విషయాలు అన్నీ కూడా మేము అంగీకరిస్తాము అని చెప్పిన తరువాత మీరు మరల డ్యూటీకి రావడం భావ్యము అని చెప్పి విజ్ఞప్తి చేయడం జరిగింది అప్పుడు ఇంతకుముందు వారు ఇచ్చిన ప్రకటనలో లేనటువంటి డిమాండు ఒకటి, మీరు ఇవి అన్ని అయిపోయినప్పటికి చీఫ్ సెక్రటరీని ఏ పరిస్థితిలో అయినా సరే మీరు మార్చాలి. బదిలీ చేయాలి. ఆయన పని చేస్తున్నప్పుడు మేము మాత్రము అందులో ఉండము, ఉండలేము అని చెప్పారు. అప్పుడు అది భావ్యము కాదని, చీఫ్ సెక్రటరీని ట్రాన్స్‌ఫరు చేయమని లేకపోతే చీఫ్ సెక్రటరీని ఈ కారణాన బదిలీ చేయమని అడగడం, తీసివేయ మని అడగడం అనేది మంచి పద్ధతి కాదు. ఒకవేళ ఆయన ఏదైనా పొరపాటు చేశాడని అనుకుంటే ఏమి చర్య తీసుకోవాలి అనేది తరువాత ఆలోచన చేయవలసినది. కాని చీఫ్ సెక్రటరీ వల్ల మాకు ఏదో జరిగింది అనేటటువంటి అనుమానం పెట్టుకుని ఆయన మారితే గాని మేము రాము అనే వాదన మంచిది కాదు. ఇది ఒప్పుకోవడం కష్టము. అసాధ్యము. మరి మిగతావి మీకు సంబంధించి, మీ సర్వీసెసుకు సంబంధించిన విషయాలు మీరు ఉద్యోగులుగా పనిచేసేదానికి మీకు వున్న ఇబ్బందులు ఏమి వున్నా కూడా మేము నివృత్తి చేయడానికి సిద్ధముగా ఉన్నాము అని అన్నప్పుడు మీరు ఈ విషయంలో కూడా పట్టుదలపట్టడం మంచిది కాదని చెప్పడం జరిగింది.

అక్కడ ఉన్నటువంటి సోదర శాసన సభ్యులు కూడా ఇగే సహా కూడా ఇవ్వడం జరిగింది. ఆ తరువాత మేము చెప్పలేము మాకు ఇవి పీలు రాప అనే మాట ఒక సంఘానికి సంబంధించిన వారు అన్నారు. మిగతావారికి నేను చేసిన సూచన మంచిదిగా తోచినప్పటికి ఏ కారణం ఆయినప్పటికి వారు గట్టిగా చెప్పలేకపోయారు. దానితో వారు వెళ్ళిపోయారు. సరే నిన్న జరిగిన సంఘటనలలో, నిన్న వారంతా కూడ సమ్మె చేయడం, సమ్మె చేసినప్పుడు లోపల కాంపౌండులో పోలీసుని పెట్టరాదు అనే వుద్దేశముతో ఎంప్లాయిసుకి పొరబాటున కూడా ఏ రకమైన ఇబ్బంది జరగకూడదు హర్ట్ కాకూడదు అని చెప్పి ఇన్స్ట్రక్షన్సు యిచ్చినందువల్ల వారు ఎంత ఇదిగా మాట్లాడినా దుర్భాషలు ఆడినా దౌర్జన్యము చేయబూనినా ఏమి ఎక్కడా కూడా ప్రొవకేషన్ కాకుండా వుంచడం జరిగింది. ఎందుకంటే సెక్రటేరియట్ ఆవరణ లోపల రికార్డ్సు వున్నాయి. అవి అన్ని కూడా ఏరకంగా కూడా నష్టపోకూడదు కొంత మంది అవాంఛనీయమైన పరిస్థితులకు దారితీసే వారు వుండవచ్చు; ఎవరైనా ఒక ఇంపార్టెంటు ఫైలు ఉంది అంటే ఇదే సమయము కదా అని, ఒక దొంగవ్యాపారస్థుడు కావచ్చు. మరొకడు కావచ్చు, ఎవరైనా ఏజెంటు కావచ్చు ఏదైనా పొరబాటు చేసే అవకాశాలు ఉంటాయి కాబట్టి వాటిని అన్నిటిని భద్రముగా వుంచడం కోసంగా ఎస్. పి. కాన్స్టేబిల్సుని ఎస్. పి. ఇన్స్పెక్టర్సుని మాత్రం కొంతమందిని లోపల కాపలాగా ఉంచడం జరిగింది. జరిగితే లోపలికి వెళ్ళినటువంటి ఎంప్లాయిసు కొంతమంది వాళ్ళని దాదాపు 9, 10 మందిని ఎస్. పి. యిన్స్పెక్టర్సుతో సహా అందరిని కూడా కొట్టుకుంటూ మరి గేటుదాకా తీసుకుని రావడం జరిగింది. వారందరికి దెబ్బలు తగిలినాయి.

వారందరు దెబ్బలు తింటున్నా కూడా రెసిస్టు చేయకుండా తోటి ఎంప్లాయిస్ ఆ విధంగా చేస్తున్న రెసిస్టు చేయకుండా గేటు బయటికి వచ్చేశారు. ఆ తరువాత వారు లేరు అయినా కూడా కాపలా ఉంచబడింది. నిర్దుష్టమైన కాపలా బయట అంతా కూడా పెట్టడం జరిగింది. కొంతమంది లోపలికి వెళ్ళి పని చేయాలి అని అనుకుంటున్నా వారిని లాక్కుని రావాలని ప్రయత్నం చేయడం చేశారు గాని మన ఎంప్లాయీసుని రెచ్చ కొట్టకూడదు మన ఎంప్లాయీసుకి ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు సర్ది చెప్పుకుంటాము, ఒక ఘర్షణ, సంఘర్షణ పరస్పర బేధాభిప్రాయాలు పెరిగేటటువంటి అవకాశం లేకుండా ప్రశాంతత నెలకొల్పేముందు కొంత ఓర్పు వహించాలి అనే దృష్టి తోటి నిన్న సాయంకాలం వరకు పూర్తిగా ఓర్పు వహించడం జరిగింది. సెక్రటేరియట్ రికార్డ్సు అన్నిటిని కాపలాకాయడానికి భద్రమైనటువంటి ఏర్పాట్లు చేశాము. సరే ఇది ఇలా ఉండగా మరల నేను నిన్న ప్రభుత్వము వైపునుంచి వారికి మరల అప్పీలు చేయడం జరిగింది. ఇప్పటికైనా మీ మీ విధులు బాధ్యత కలిగినటువంటి ఎంప్లాయీస్గా పౌరులుగా మీరు నిర్వర్తించండి, మీరు మీ విధి నిర్వహణలో లోపము లేకుండా చేసి ప్రజలకు మీరు సేవ

చేయవలసిందని ఏదైనా ఇబ్బందులు ఉంటే మేము వాటిని తొలగించడానికి సానుభూతితో పరిశీలించడానికి ఎప్పుడూ కూడా సంసిద్ధమే. మీరు మాట్లాడడంకోసం రావడానికి ఎప్పుడైనా రావచ్చు. యు ఆర్ ఆల్వేజ్ వెలకం ఫర్ టాక్సు అని చెప్పడం జరిగింది. సరే రాత్రి కొంతమంది స్నేహితులు వారి దగ్గరకు వెళ్ళి వారితో మాట్లాడడం మీరు ఈ రకమైన చర్యలకు పాల్పడడం దురదృష్టకరమైన పరిస్థితి రావడం మంచిది కాదు, మీ సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కారం చేయడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉన్నప్పుడు మీరు కూడా ముందుకుసాగి రావాలి. ప్రభుత్వం ఎంతవరకు మీతో మీ సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగి రావాలో అంతవరకు సాగి వచ్చింది ; కాబట్టి మీ వైపు నుంచి రెసిప్రోకసీ ఉండాలి అని చెప్పి అనే మాట అటు అపోజిషన్‌లో ఉండే సోదరులు కొంతమంది టీచర్ ఎం. ఎల్. సి..లు తరువాత కాంగ్రెస్ పార్టీలో ఉండే పెద్దలు కొంతమంది అందరు కూడా వచ్చి చెప్పడం కోసం ప్రయత్నం చేశారు. చేస్తే, బహుశః వాకు రాత్రి వచ్చిన ఇన్‌ఫర్మేషనును బట్టి వారు ఈ రోజు 9, 10 గంటల మధ్య వచ్చి నన్ను కలుసుకుంటాము అని చెప్పి కబురు చేయడం జరిగింది. వారు వచ్చి 9. 10 గంటల మధ్య నాతో మాట్లాడితే మాట్లాడిన తరువాత ఈ సమస్య పరిష్కారం అవుతుంది అనే ఆలోచన ఆశ నాకు ఉంది.

ఈ విషయంలో గౌరవ సభ్యులు అపోజిషన్ వారితో సహా అందరికీ సరియైనటువంటి అబ్జక్టివ్ అండర్‌స్టేండింగ్ ఉన్నందుకు, ఓపెన్ మైండెడ్‌గా ఉన్నందుకు యిక్కడ ప్రశాంతత నెలకొల్పబడి అందరూ కూడా బాగా పని చేసేదానిని ప్రయత్నం చేస్తున్నందుకు గౌరవ సభ్యులు అన్ని పార్టీల వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యిప్పుడు సెక్రటేరియట్ సిబ్బందితో వచ్చిన యిబ్బందుల గురించి స్టేట్‌మెంటులో వివరంగా తెలియజేశారు. వారికి నా ధన్యవాదాలు. ఇప్పుడు యీ సమస్య చక్కగా, సాంప్రదాయ రీత్యా ఒక పరస్పర అవగాహన ఉండాలనే భావాన్ని ప్రాతిపదికగా పెట్టుకున్నామని చేసిన స్టేట్‌మెంటు యీ సమస్య ఉత్పన్నం కాకముందే యీ విధానం అవలంభించి ఉంటే యివి వచ్చి ఉండేది కాదేమోనని నా అభిప్రాయం. క్రమశిక్షణను కాపాడకూడదని ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ఉన్న యే వ్యక్తి కూడా చెప్పడానికి లేదు. క్రమశిక్షణను కాపాడవలసిందే. మన దేశం యొక్క ప్రజాస్వామ్య పరిపాలనా విధానానికి అయితేనేమి, ప్రజలలో ప్రభుత్వం మీద విశ్వాసం, గౌరవం ఉండాలనే పద్ధతికి దోహదం అయ్యేటట్లుగా యీ సెక్రటేరియట్ నడుస్తూ ఉండాలి. అటువంటప్పుడు యీనాడు మన సెక్రటేరియట్‌లో ఆందోళన రావడం, యిటువంటి సమస్యలు రావడం, దౌర్జన్యాలు జరగడం యిది చాలా విచారకరమైన పరిస్థితి. ఎవరయినా సరే యిది

చాలా అనవసరమైనది. జరగకూడని పని జరిగిందని చెప్పడానికి సందేహం లేదు కాని ఒక కుటుంబంలో యెవరయినా ఒకరు తప్పు చేసినప్పుడు, ఆ కుటుంబ పెద్దలు దానిని యెట్లా పరిష్కరించుకోవాలనే విధానం బట్టి ఆధారపడి ఉంటుంది. మన సెక్రటేరియట్ ఆవరణలో ఆందోళనకు కారకులయిన వారిని వెంటనే సస్పెండ్ చేసే బదులు 24 గంటలు టైము యిచ్చి ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేసి ఉంటే మరొక విధంగా ఉండేదేమో అనుకుంటున్నాను. వెంటనే సస్పెన్షన్ అనే మాట కొంత ప్రొవకేషన్‌కు దారితీసింది. అది లాఠీచార్జ్‌కు దోహదకారి అయింది. అది అగ్గిమీద నెయ్యి పోసినట్లుగా తయారయింది. కనుక యీ రెండు సంఘటనల వల్ల పరిస్థితి విషమించిందనే విషయాన్ని అంగీకరిస్తారో లేదో నాకు తెలియదు కాని ముఖ్యమంత్రిగారు తమ పాత్రను ఉన్నతంగా విశాల భావంతో వ్యవహరించారని చెప్పడానికి సందేహం లేదు ఇప్పుడున్న పరిస్థితులలో సెక్రటేరియట్‌నే గవర్నమెంటు సక్రమంగా నిర్వహించలేనప్పుడు యీ ప్రభుత్వం ప్రజలకు యింక యేమి చేయగల్గుతుందనే సమస్య వస్తుంది.

ముఖ్యమంత్రిగారు యీ ఒకవిషయంమీదనే మాట్లాడినారు. మన హెల్త్ మినిస్టరుగారు వచ్చినారు పవర్‌మినిస్టర్‌గారు రాలేదు ఒకవేళ వచ్చి బయటఉన్నారేమో తెలియదు. వారికి సంబంధించినసమస్య ఉంది. పవర్‌మినిస్టరుగారుకూడా సమ్మెలోకలవలేదుఅనుకుంటాను. వస్తారేమో అనుకుంటాను. వారు వచ్చి స్టేట్‌మెంట్ చేసేదానిమీద మేముమాట్లాడుతాము. ఒకేసారి యీ మూడు సమస్యలు రావడం చాలా దురదృష్టకరం. ముఖ్యమంత్రిగారు విశాల భావంతో, పరస్పర అవగాహనతో ఆ సమస్య పరిష్కారానికి పూనుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఇక ముందు అపసవ్యమైన, తొందరపాటు చర్యలు జరగకుండా ప్రభుత్వం జాగ్రత్త పడుతుందని అనుకుంటున్నాను. పోలీసు వారికి యిది ఒక ఆచారం అయిపోయింది. అదేమిటంటే యెక్కడయినా సరె యెవరయినా డిమానస్ట్రేషన్ చేసే రాళ్ళు పడ్డాయి కనుక లాఠిచార్జ్ చేశామని చెప్పకుండా మిగిలిపోయిన సంఘటన మన దేశంలో లేదు. ఆరోజున యింత సెక్రటేరియట్‌లో, రాజధానిలో వారికి 25, 26 లారీలు దొరకకపోవడం అనేది ఉండదు కదా. మీ 144 సెక్షన్‌ను డిజ్ఒబై చేసినారని లారీలలో ఎక్కించుకొని యెక్కడికో ఒక చోటకు తీసుకొని వెడితే వద్దు అన్నారా ? వారిని కొట్టినట్లు ఫొటోలు వస్తున్నాయి. పిడిక్కి బియ్యానికి ఒకటే మంత్రంలాగా లాటి చార్జీలు గేస్ బాంబులు కాల్చడం యిటువంటి పరిస్థితి రాకుండా యీ సంప్రదింపులు ముందుగా జరిగి ఉంటే యీ సమస్య వచ్చేది కాదేమో. అందువల్ల యిక ముందు యెక్కడయినా యిటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు రెచ్చగొట్టే కార్యక్రమాలకు ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యంగా పోలీసు యంత్రాంగం దిగకుండా సక్రమంగా పని చేసేటట్లు చూడవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

re :- Strike of the Secretariat Employees.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :- అధ్యక్షా, సెక్రటేరియట్ సిబ్బంది సమ్మెలకు దిగడం, యీ నాటు కూడా యింకా పరిష్కారం కాకపోవడం, అనేక ముఖ్యమైన కార్యక్రమాలు స్థంభించిపోవడం దురదృష్టకరమైన పరిణామమని భావిస్తున్నాను. అయినా అనేక సందర్భాలలో ప్రభుత్వోద్యోగులు, కార్మికవర్గం తమ ఆర్థికపరమైన సహజమైన కోరికల పై పోరాటం చేయడం అవసరం, వాటిని అర్థం చేసుకొని సకాలంలో పరిష్కారం చేయడం కూడా అవసరం. కాబట్టి మొన్న సెక్రటేరియట్ సిబ్బంది సమ్మె ప్రారంభం అయినప్పుడు అది వారి ఆర్థికపరమైన, తక్షణ అవసరమైన సమస్యలు కాకుండా మరికొన్ని సమస్యలు కూడా కలిసిపోయి ప్రధానమైన సమస్య పేరుగా వచ్చి వారు ఆందోళన చేయడం జరిగింది. అటువంటి పరిస్థితులలో అనుభవశాలురైన అధికారులు ఆ సమస్యను పరిశీలించే శక్తి ఉన్నట్లయితే దానిని చాలా చాకచక్యంగా, ఉపయుక్తంగా పరిశీలన, చేసే పరిష్కారం చేసే అవకాశం ఉండేదని అనుకుంటున్నాను.

ఏదైతేనేమి పట్టింపులకు దిగి, హద్దులు మీరి వాదోపవాదాలకు దిగడం ఫలితంగా పోలీసు జోక్యానికి అనుమతి యివ్వడం ఆ ఫలితంగా సున్నితమైన సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితిలో కాకుండా పోలీసులు వారి సహజ ధోరణిలో లాఠీ చార్జీ చేయడం స్వైర విహారం చేయడం, చాలామందికి దెబ్బలు తగలడం యిదివరకు ఎన్నడూ సెక్రటేరియట్ ఆవరణలో పోలీసులు దమనకాండ జరపడం, ముఖ్యంగా స్త్రీలకు దెబ్బలు తగలడం, గర్భిణి స్త్రీ పడిపోవడం, యింకొక స్త్రీకి స్పృహ రాకపోవడం, ఒక స్త్రీకి అబార్షన్ కూడా అయిందని వింటున్నాము. ఇటువంటి దురదృష్టకరమైన పరిణామాలు సెక్రటేరియట్ ఆవరణలో జరగడం యెవరూ దీనిని ఆమోదించే సమస్య లేదు. దీనిని యీ లాఠీచార్జ్ పద్ధతి కాకుండా అదుపులో పెట్టగల పరిస్థితులు ఆనాడు ఉన్నాయి. దీనిని ఆవిధంగా చేపట్టక తొందరపాటు చర్యలు తీసుకోవడం వల్ల ఉద్యోగస్థులలో ఆగ్రహం కలగడం జరిగింది. ఇప్పుడు మరల సమ్మె కొనసాగిస్తున్నారు. దీనిని పరిశీలిస్తే సెక్రటేరియట్‌లో పనిని స్థంభింపజేసి నలుమూలల నుంచి ప్రభుత్వ కార్యక్రమాలు కూడా స్థంభింపజేసే అవకాశానికి తోడ్పడే దానికి సాంఘిక రాజకీయ పరిస్థితులు ఉన్నాయని నేను అనుకోవడం లేదు. కాబట్టి ఉద్యోగస్థులు తమ హక్కులు, కార్యక్రమాలు సాగించే సందర్భంలో కొన్ని పరిమితులు విధించుకోవలసిన అవసరం యెప్పటికయినా ఉంటాయని భావిస్తున్నాను. ప్రజల కార్యక్రమాల పట్ల తమ బాధ్యతలు గ్రహిస్తారని, తమ కోరికలపట్ల ముఖ్యమంత్రిగారు అంగీకరించినారు కాబట్టి, ముఖ్యమంత్రిగారు యిప్పుడు చెప్పినారు కనుక యే కోరికలయితే ఖచ్చితంగా అమలు పరచుకోవాలో విచక్షణాదృష్టితో ముఖ్యమంత్రిగారితో చర్చించి, సహకరించి పరిపాలనా కార్యక్రమాన్ని పునరుద్ధరించడానికి సిబ్బందిని కోరుతూ, ప్రభుత్వము చాలా జాగ్రత్తగా, సునిశితంగా టాకిల్ చేసి, మరింత చెడుకు పోకుండా, సామాన్య పరిస్థితుల పునరుద్ధరణకు

ప్రయత్నము చేయాలని అందుకు మేము కూడా సహకరిస్తామని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసమ్‌పేట):- అధ్యక్షా, మొన్ననే సాయంత్రము మా అభిప్రాయాలు చెప్పాము. ప్రధానంగా గోటితో పోవలసినది గొడ్డలివరకు వచ్చేసింది, పోలీసు లాఠీచార్జి జరగడం, దురదృష్టకరం. జరగకుండా చూడవలసింది. అట్లా జరగడం పొరపాటని ఖండించడం జరిగింది. అదేరకంగా సి. ఎం. గారు అప్పటికి వున్న పరిణామాల ననుసరించి, వారు చేసిన స్టేట్‌మెంట్‌ను మేము బలపరచడమే కాకుండా, సస్పెన్షన్ రద్దు చేయడం, యూనిలేటరల్‌గా, కాటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇవ్వండని అంటే వారు యివ్వడం జరిగింది. నిన్న ఇక్కడ నేను లేను. ఇపుడున్న తాజా పరిణామాలనుబట్టి, సి. ఎం. గారు 9-30 గంటలకు జరిపే సమావేశం ఫలప్రదం కావాలని నా ఆకాంక్ష. ఈ రకమైన ఎటువంటి స్టేట్‌మెంట్‌లు దానికి భంగము కలుగకుండా ఉండకూడదనే నా వుద్దేశము. ఈ ప్రభుత్వానికి, ఉద్యోగస్తులకు ఒక విజ్ఞాపన చేయదలుచుకొన్నాను. అనేక సెక్షన్స్ ఉద్యోగస్తుం కోరికలు ఏవైతే వున్నాయో అవి వారి హక్కు. ఒక సెక్షన్ ఉద్యోగస్తుల హక్కులను భంగపరచే ప్రయత్నము మరొక సెక్షన్ ఉద్యోగస్తులు చేయకూడదు. ఎవరి కోరికలు వారికి వుండడం సహజం.

అదేవిధంగా ప్రభుత్వానికి సంబంధించిన చీఫ్ సెక్రటరిని బర్తరఫు చేయాలని, జైలులో పెట్టాలని, లేదా సస్పెండు చేయాలని ఈ రకమైన కోరిక ఈ దశలో కలగడం బాగులేదు. ఒక సమస్య ఆకస్మికంగా ఉత్పన్నమైంది, పోయింది. దానిమీద ఈ రకమైన కోరికలు అంతదూరం వెళ్ళి కోరడం మంచిది కాదని, నేను చెబుతున్నాను. ప్రభుత్వము కూడా ప్రతిష్టకు పోకుండా ఏదో దాన్ని 24 గంటలలోనో. 2 గంటలలోనో పరిష్కరించాలనే విధంగా కాకుండా, ఎంత తొందరగా వీలైతే అంత మంచిది. ఒకసారి కాలుజారిన తరువాత కాస్త దగ్గరకు రావాలంటే టైం పడుతుంది. జారడం దీని వంతు. తీసుకొని రావడం మనవంతు. ఇటువంటి దీనికి తప్పనిసరిగా కృషి అవసరము. సామరస్యంగా పరిష్కారము చేయాని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భము లోనే నిన్న వరంగల్‌లో సామాన్యమైన టాక్ వచ్చింది. ఈ పరిస్థితి అంతా ప్రెసిడెంటు రూలుకు పోతుందో ఏమోనని, మామూలు వాండ్లు డౌట్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. ఎవరినైనా అపాదించడం గాని నిందించడం గాని కాదు సమస్యయొక్క తీవ్రత ఏమిటి ? బజారులో సామాన్య జనం ఏవిధంగా అర్థము చేసుకొంటున్నారు ? ఎలా చర్చిస్తున్నారు అనేది మీ దృష్టికి తెస్తున్నాను. ఇపుడు 9-30 గంటల చర్చలు ఫలప్రదం అవుతాయని, బహుశ 11 గంటలకల్లా సి. ఎం. గారు జయప్రదమైన వివరాలతో కూడిన స్టేటుమెంటును ఈ హౌసులో చేస్తారని ఆశిస్తున్నాను.

re :- Strike of the Secretariat Employees.

ఎలెక్ట్రిసిటీ ఎంప్లాయీస్, నర్సెస్ స్ట్రయిక్‌లో వున్నారు. వారి విషయంలో మీరు ఏమేరకు మీ చర్చలు ఫలప్రదం అయినాయి, ఈ సమస్యపై తీసుకొన్న చర్యలు ఏమి ? వాటిని సభ ముందు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :- అధ్యక్షా, ఈ సంఘటన, ఆ తరువాత దరిమిలా దానిమీద జరుగుచున్న సంఘటన నిజంగా చాలా దురదృష్టకరమైన సంఘటన. ఎక్కడ, ఎప్పుడు, ఏ రాష్ట్రము యొక్క...

శ్రీ ఎం. ఓంకార్ :- వెంకయ్యనాయుడుగారికి క్షమాపణ చెప్పుకుంటున్నాను. మీద్వారా ఒక మాట చెప్పడం మరచాను. సెక్రటేరియట్‌లో నిన్న భద్రతా సిబ్బంది మీద సి.ఎం.గారు చెప్పింది వాస్తవమైతే మేమెవరమూ సమర్థించేదికాదు. భద్రతకోసము ఎవరమైనా పెట్టుకొంటాము. వాళ్లను కొట్టి, వెళ్లగొట్టడం మాత్రము చేయవలసింది కాదు. ఎంప్లాయీస్ ఆ విధంగా చేయడం మంచిది కాదు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇలాంటి సంఘటన జరగడానికి వాస్తవమైన కారణము, ఏ పరిస్థితులవల్ల ఈ సంఘటన జరిగింది, రాష్ట్ర ప్రభుత్వము ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరము వుంది. ముఖ్యమంత్రిగారు తీసుకొన్న చర్యలవల్ల, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో అవలంభించిన వైఖరిపట్ల, నాకు రెండవ అభిప్రాయం లేదు. నా అభిప్రాయం నేను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం, ప్రతిపక్షము మా బాధ్యతలను మేము నిర్వర్తిస్తున్నాము. ఇది సెన్సిటివ్ ఇస్యూ. ఇది తీవ్రతరమైతే ప్రజానీకము బాధపడతారనే ఉద్దేశముతో మేము స్వయంగా చొరవ తీసుకొని, నేను, జయపాల్‌రెడ్డి వారితో మాట్లాడడం, తరువాత ముఖ్యమంత్రితో మాట్లాడడం, కొంతమంది ఉద్యోగస్తుల నాయకులు మాకు పరిచయం వున్నవారితో, నచ్చచెప్పడం కోసము మేము ప్రయత్నము చేయడం, ముఖ్యమంత్రిగారు వారి దగ్గరకు వచ్చినపుడు, మేము అక్కడ వుండడం అదే కారణము. ప్రజలు గ్రామాల నుండి వచ్చిన వారు, దూరప్రాంతాల నుండి వచ్చిన వాళ్ళు, అర్జెంటుగా ఆర్డర్సు కావలసిన వాళ్ళు, ఆర్డర్సు రాకపోతే ప్రజల కొంపలు మునిగే పరిస్థితి వున్నవాళ్ళు, వారు పడే బాధలు మరింత ఎక్కువ అవుతాయని, పరిష్కారము చేసుకోవలెనని చెప్పి, దీన్ని పెద్దగా చేయకూడదని చొరవ తీసుకోవడం జరిగింది. పరిష్కార మార్గముకూడా చూపించడం జరిగింది. సెక్రటేరియట్‌లో లాఠీచార్జీ జరగడం, స్త్రీలతోసహా చాలామందిని దారుణంగా కొట్టడం, ఇది నిజంగా మనమంతా సిగ్గుతో తలవంచుకోవలసిన విషయం. మన ప్రభుత్వము, మన వ్యవస్థ, మన పోలీసు ప్రజల పట్ల, రాజకీయ నాయకులపట్ల, మొదటి నుండి అవలంభిస్తున్న వైఖరి సరియైనది కాదని చెప్పుటకు ఇదొక ఉదాహరణ చాలు. ఏది ముఖ్యమో, ఏది కాదో తెలియదు. మొన్న అంబేద్కర్ జయంతి రోజున మేము ఊరేగ

గింపు చేస్తే దానిమీద లాటీచార్జీ చేసి, దెబ్బలు తిని, అన్నీ అయిపోగా ఈ రోజు "షిర 144 సెక్షన్ డిఫయి చేశారు కాబట్టి సమన్స్ పంపిస్తున్నాము" అని సమన్స్ పంపారు కేసు పెడితే నాకు బాధలేదు. ఎట్లా ఏ విధంగా న్యాయం వుందో ఆ విధంగా జరుగుతుంది. అసలే వారి వైఖరి ఏమిటో ఆలోచించండి. చేసిన నేరం ఏమిటి ? వారు అవలంభించిన వైఖరి ఏమిటి ? మొన్న మాత్రం ముఖ్యమంత్రిగారు ఒక విషయం గమనించలేదు.

It is the police excesses that complicated the issues. It is the high-handedness of the police that has aggravated the situation.

అది జరగకుండా వుండివుంటే ఇది జరిగి వుండేది కాదు. అందువల్ల దానిమీద విచారణ జరిపిస్తామని చెప్పారు. వారు విచారించి, ఎవరయితే ఈ కర్రలు, తీసుకొని గర్భిణీ స్త్రీని కొట్టారో, మరికొందరిని డొక్కలో కొట్టారో, ఎవరయితే దీనికి బాధ్యులో, వారిమీద కఠినాతికఠినమైన చర్య తీసుకోవలసిన అవసరము ఎంతయినా వుంది.

It is the high-handed-ness of the people that brought this situation and united all the Secretariat and other employees. The Government is responsible for this.

అనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. మిగతా చీఫ్ సెక్రటరీగారిని బదిలీ చేయాలనే ఉద్యోగస్తుల కోరికలకు సంబంధము లేదనేది మొదటినుండి నా వైఖరి. వారియొక్క మిగతా సమస్యలపట్ల సంపూర్ణమైన మద్ధతును ప్రకటిస్తున్నాము. వాటిని ప్రభుత్వముతో చర్చించి తేల్చుకోవలసిన అవసరము ఎంతయినా వుంది. సుహృద్భావపూరిత వాతావరణములో ప్రభుత్వము వుంది. రాత్రి ముఖ్యమంత్రిగారితో చెప్పాము. వీలైనంతవరకు సర్దుబాటు ధోరణిలో, సామరస్య ధోరణిలో ఉద్యోగులు వ్యవహరించవలసిన అవసరముందని మరొకసారి ముఖ్యమంత్రిగారికి చెబుతూ, చర్చలు ఫలప్రదం కావాలని, ఉద్యోగులు కూడా విజ్ఞతతో ఆలోచించాలని, ప్రభుత్వ అధికారులు అవసరమైతే పట్టు సడలించాలని, సామాన్య ప్రజల ఇంటరెస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని, వ్యవహరించాలని సెక్రెటేరియటు ఎంప్లాయిసుకి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి (కల్వకుర్తి) : అధ్యక్షా, మొన్న ఈ సంఘటన జరిగిన తరువాత నేను, వెంకయ్యనాయుడు గారు సెక్రెటేరియటుకు వెళ్లడం జరిగింది. అపుడు ఉద్యోగస్తులు చాలా మంది భయభ్రాంతులై వున్నారు. వారు భవనాల్లో దాక్కోవడం జరిగింది. మేము వారి కొరకు వెదకవలసి వచ్చింది. తరువాత మేము

ఏమిటంటే, మీ న్యాయమైన అన్ని కోరికలకు మేము సంపూర్ణ సహకారము, సమర్థత ఇస్తాము.

ఈ పోలీసు లాఠీఛార్జి అనేది సెక్రటేరియటు ప్రాంగణంలో జరపడం దురదృష్ట కరమే కాకుండా అన్యాయం కూడా. దాని విషయంలో యిపుడు విచారణ జరగాలి. మిగతా కోర్కెలు వుద్యోగస్థులవి ఏమున్నాయో వాటిని మేము సమర్థిస్తున్నాము. కాని చీఫ్ సెక్రటరీయే యీ పోలీసు లాఠీఛార్జికి కారణమని వుద్యోగులు వ్యక్తపరుస్తూ వారిని ట్రాన్స్‌ఫర్ చేయమని అనడం భావ్యం కాదు. ఎవరు చీఫ్ సెక్రటరీగా వుండాలో ప్రభుత్వం నిర్ణయించడం భావ్యంకాని, ప్రభుత్వోద్యోగులు దానిని నిర్ణయించడం భావ్యంకాదు. ఈ కోరిక తప్ప మిగతా వాటిని తప్పకుండా మేము సమర్థిస్తున్నాము. కేవలం ఒక కార్యాలయంలో వుండే వుద్యోగులు ఎవరు చీఫ్‌సెక్రటరీగా ఉండాలో నిర్ణయించకూడదు. లాఠీఛార్జీ జరిగిన రోజున సాయంత్రం యీ సభలో చర్చ జరిగినపుడు ప్రతిపక్షాలవారి కోరికమీద ముఖ్యమంత్రిగారు ఉద్యోగస్థుల కోరికలు మన్నించారు. ఇంకా కోరికలు ఏమైనా ఉంటే వాటిని సానుభూతితో ఉదారమైన వైఖరి అవలంబించాలని ముఖ్యమంత్రి గారి దృఢ అభిప్రాయం. అయితే యీ పరిస్థితి ఏలా ఉత్పన్నం అయినది, దానికి కారణం ఏమిటంటె ఏదైనా ఆందోళన కార్యక్రమానికి ఉద్యోగస్థులు ఉపక్రమించ వలసి వచ్చినపుడు వారు అవలంభించవలసిన పద్ధతిలో మనము ఒక నిర్ణయానికి రావాలి. ఈ డిమోన్‌స్ట్రేషన్స్ సెక్రటేరియటు ప్రాంగణంలో లంచ్ అవర్‌లో జరిపినందుకు కారణం అడిగితే ఉద్యోగస్థులు అన్నది ఏమిటంటే 'మా సాంప్రదాయం ప్రకారంగా చేస్తున్నాము అని యిపుడు కొత్త సాంప్రదాయాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టి నిషేదాజ్ఞలు పెట్టిందని' అన్నారు ఇకముందు ఆ ఉద్యోగస్థులు ఏదైనా కార్యక్రమం చేపట్టడానికి యీ లంచ్ అవర్ డిమోన్‌స్ట్రేషన్ ఒక భాగం అయినపుడు ఎక్కడ చేయాలి, ఎలా చేయాలి అనేది ఒక అవగాహన కూడా సంప్రదింపుల ద్వారా ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నదో ఆ విధంగానే ఉద్యోగులు కూడా దీనిని ప్రతిష్ఠాకరమైన సమస్యగా తీసుకోకుండా ఇంకొక ప్రతిష్ఠ చీఫ్ సెక్రటరీని బదిలీ చేయడం విషయంలో సృష్టి చకుండా సమస్యను పరిష్కరించుకోవాలి.

Instead of going into the merits of the action taken by tee Chief Secretary, and excepting the demand of the transfer of the Chief Secretary.

మిగతా కోర్కెలు ఏమి ఉన్నా ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించాలని చెప్పి కోరుతున్నాను. ఉద్యోగులు కూడా సమరస వైఖరిని అవలంభించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు : అన్ని రాష్ట్రాలలో కంటే నాకు తెలిసినంతవరకూ మన రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగస్థులకు మధ్య ఉన్నటువంటి సమైక్యత ఎక్కువ అని నేను అనుకుంటున్నాను. 1974 నుంచి కూడా మన రాష్ట్రంలో ఉద్యోగస్తులు తమ కోర్కెల కోసము బజార్లకు ఎక్కడం మంచిది కాదని నెగోషియేషన్స్ ద్వారా వాటిని పరిష్కరించుకోవాలనే సూత్రాన్ని అంగీకరించి, పే స్కేల్ రివిజను కోసము కమిషన్స్ అప్పాయింటు చేసి ఆటోమేటిక్‌గా ధరల సూచికను అనుసరించి వారికి యివ్వవలసిన కరువుభత్యాలు పెంచడం జరుగుతోంది. ఆ విధంగా ఉద్యోగస్థుల యాజిటేషన్స్ అవసరం లేకుండా చేసాము. ఇది ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తరపునుంచి మొదటినుంచి కూడా ప్రభుత్వం, ఉద్యోగస్థులు ఒక కుటుంబం మాదిరిగా ఉండి ఎప్పుడూ తగదాలు ఉండకుండా కలిసి పనిచేయడం జరిగింది. అందరు కలిసి పని చేస్తే తప్ప ఏ ప్రభుత్వ యంత్రాంగం కూడా పని చేయలేదు అనే విధంగా ఉన్నాము. కాని యిపుడు దురదృష్టవశాత్తు ఏది అయితే సంఘటన జరిగిందో దానికి న్యాయంగా వెంటనే పరిష్కారం జరిగి ఉండేది. కాని ఉద్యోగస్థులు కోరిక సర్వీసు మేటర్స్‌కు సంబంధంగా ఉంది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలలో ఉన్న పరిస్థితులను సమన్వయం చేసుకొని జిల్లాలలో వారిని యిక్కడ సెక్రటేరియట్ వారిని కూర్చోబెట్టుకొని పరిష్కారం చేయవలననే ఉద్దేశ్యం ఉన్నది కాని వేరే కారణం ఏదీ ప్రభుత్వానికి లేదు. అందువల్ల యీ ఉద్యోగస్థులు యీ ఏజిటేషన్ ఎందుకు స్టార్టు చేసారో తెలియదు. వారి కోర్కెలు ఏమైనా ఉంటే ముఖ్యమంత్రిగారికి, చీఫ్ సెక్రటరీగారికి వారి సెక్రటరీ గారికి చెప్పి ఉంటే మంచిదిగా ఉండేది. ఏది ఏమైనా ఇప్పుడు యీ సంఘటన చాలా దురదృష్టకరమైనది. ఇపుడు ఆ రోజున లాఠీచార్జీ జరిగిన సంఘటన మీద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటంటే దానిమీద జుడీషియల్ ఎంక్వయిరీ వేసాము. ఇక మిగతా సర్వీసు మేటర్స్ విషయంలోకి ఉద్యోగస్తులు పోకూడదని ప్రతిపక్షాలు వారు కూడా అంగీకరించారు. అందువల్ల యిపుడు ఉద్యోగస్థులు కూడా పరిస్థితిని గమనించి యీ సమస్య పరిష్కారానికి దోహదం చేస్తారని ఆశిస్తున్నాను. ఇకపోతే రెండు విషయాలు గౌరవ సభ్యులు సభాదృష్టికి తీసుకువచ్చారు. మొదటిది పవర్ స్ట్రయిక్. దాని విషయంలో సంప్రదింపులు జరుగుతున్నాయి. కాని దురదృష్టవశాత్తు కావలి పార్లమెంటు సభ్యుడు కామాక్షయ్యగారు ఢిల్లీనుంచి వస్తూ వరంగల్‌లో రైలులో చనిపోయినారు అందువల్ల వారి బాడీని నెల్లూరు తీసుకువెళ్ళడానికి గాను జనార్ధనరెడ్డి గారు నెల్లూరు వెళ్లారు. అందువల్ల యిక్కడ వారు స్టేటుమెంటు యివ్వడానికి వీలులేక పోయింది. రెండవది నర్సుల స్ట్రయిక్ విషయంలో నాకు, ఆరోగ్యశాఖామంత్రి మదన్ మోహన్‌గారికి యీ బాధ్యతను అప్పగించారు. ఈ నర్సుల స్ట్రయిక్ విషయంలో సత్వరం పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి (వెంకటగిరి) :- ఇపుడు ఎంప్లాయీస్ సెక్రటేరియట్‌కు సంబంధించినవారు చేస్తున్న స్ట్రయిక్ విషయంలో మన ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులు ప్రకటించిన ప్రకటనను హర్షించతగినవిగా ఉన్నాయి. ప్రతిపక్షాలు, అధికారపక్షంకూడా యీ విషయంలో ఏకాభిప్రాయానికి రావడం చాలా సంతోషదాయకమైన విషయం ఇప్పుడు ట్రేడ్ యూనియన్ మూవ్‌మెంటు అన్న తరువాత ఆర్థికపరమైన కోర్కెలతో ఆందోళన చేయడం అది కూడా సరైన పద్ధతిలో సక్రమమైన పంథాలో చేయడం న్యాయమైన సమంజసమైన విషయం. మరి జరిగింది ఏదో జరిగి పోయింది. ఇది దురదృష్టకరమైన సంఘటన కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిమీద జుడిషియల్ ఎంక్వయిరీ వేసిన తరువాత కూడా యింకా స్ట్రయిక్ కొనసాగించడం మంచిది కాదు. 6 కోట్ల జనాభా మొత్తం రాష్ట్రంలోని వారు యీ విషయంలో ఆతృతగా చూస్తున్నారు. ఏదైనా ఉద్యోగస్థుల సమస్యలను ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు కూడా సానుభూతితో చూస్తామని ప్రకటించిన తరువాత స్ట్రయిక్ ఉపసంహరించుకోవడం జరుగుతుందని ప్రతి వ్యక్తి అనుకుంటారు. ఇప్పుడు సెక్రటేరియట్‌లో పోలీసు బందోబస్తు ఉపసంహరణ విషయంలోనూ, ఉద్యోగస్తుల సస్పెన్షన్ విషయంలోనూ విత్‌డ్రా చేసుకుంటూ ఉత్తర్వులు చేసారు.

లాఠీ చార్జ్‌పై మేజిస్టీరియల్ ఎంక్వయిరీకి ఆదేశిస్తున్నట్లు కూడా చెప్పారు, జరిగినది చాలా దురదృష్టకరమైన సంఘటన, తప్పు ఎవరిది అయినప్పటికి - తప్పు ఎవరిదో మేజిస్ట్రియల్ ఎంక్వయిరీలో తేలుతుంది - ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అని ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత, ప్రతిపక్ష నాయకులు ఏకీభవించిన తరువాత - దీనిని తెగేదాకా లాగడం మంచిది కాదు, ప్రతిపక్షం నుంచి ఏకోన్ముఖంగా ఒక వాయిస్ వినబడింది. ఫలానా వారు ప్రధాన కార్యదర్శిగా వుండాలని ఒక సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్ మాండేట్ ఇవ్వడం, థ్రెట్ ఇవ్వడం భావ్యం కాదని ప్రతిపక్ష నాయకులంతా ఎలుగెత్తి చెప్పినప్పుడు, ముఖ్యమంత్రిగారు చెప్పినదానిని సపోర్టు చేసినప్పుడు ఒక సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్ ఫలానా వారు ముఖ్యమంత్రిగా వుండాలని, ఫలానా వారు స్పీకర్‌గా వుండాలని, ఫలానా వారు ప్రధాన కార్యదర్శిగా వుండాలని ఆదేశించడం మొదలు పెడితే ప్రజాస్వామ్యం ఏ వైపుకు వెడుతుందో ఆలోచించమని నేను మనవి జేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు చెప్పినదానితో మేము కూడా ఒక విషయంలో ఏకీభవిస్తున్నాము. ప్రజానీకం యీనాడు చాలా దురవస్థలపాలు అవుతున్నది, హోటలు రేట్సు పెరిగిపోతున్నవి మామూలు హోటల్‌లో రోజుకు 60 రు. లు చెల్లించుకుంటూ, 18 రోజుల నుంచి ఇక్కడ కాపలాకాస్తున్నారు, సెక్రటేరియట్ స్టాఫ్‌తోబాటు, అసెంబ్లీ సెక్రటేరియెట్‌లో వున్న స్టాఫ్ కూడా మూతపడినారంటే - యిది చాలా విచారకరమైన విషయం. ఆరు కోట్ల ప్రజానీకానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు ఇక్కడ కూర్చొని

అతి ముఖ్యమైన విషయాలు - ప్రజలకు సంబంధించిన విషయాలు చర్చిస్తున్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పాటుపడడం కోసం ఇక్కడకు వచ్చినప్పుడు - లక్షలు ఖర్చు పెట్టి సమావేశమై, మనం చర్చలు జరుపుతున్న సమయంలో వున్నట్టుండి మెరుపు సమ్మె - మన లెజిస్లేచర్ సెక్రెటేరియెట్ వారు కూడా - ఒక సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్ చేరారంటే - ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అని చెప్పకతప్పదు. ఇంతకంటే ఎక్కువ భాష వాడడం, తక్కువ భాష వాడడం మంచిది కాదేమో, ఇది చాలా డెలికేట్ ఇస్యూ సున్నితమైన విషయం, ఏమి వాడినా, హృదయాన్ని గాయ పరిచేది అవుతుంది. అందువలన, ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోమని మాత్రం యీ లెజిస్లేచర్ సెక్రటేరియెట్‌కు సంబంధించి సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను అభ్యర్థిస్తున్నాను.

అదేవిధంగా, సచివాలయంలో సమ్మె జరుపుతున్న ఎంప్లాయీస్‌ను కూడా ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోమని నేను మీ ద్వారా అభ్యర్థిస్తున్నాను. ప్రజా సంక్షేమం కొరకు, ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకుని, అవగాహన చేసుకుని, ముఖ్యమంత్రి గారు యిచ్చిన అపీలును, ప్రతిపక్ష నాయకులు యిచ్చిన అపీలును దృష్టిలో పెట్టుకుని వెంటనే, ఇప్పుడే, పది గంటలకు సమ్మెను వుపసంహరించుకుని లెజిస్లేచర్ సెక్రెటేరియెట్‌కు వెళ్ళవలసిన వారు వెళ్ళాలి; సెక్రెటేరియెట్‌కు వెళ్ళవలసిన వారు వెళ్ళాలి. అప్పుడే ప్రజలు హర్షిస్తారు ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులంతా హర్షిస్తారని మరొకసారి మీ ద్వారా వారికి మనవిజేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులంతా యీ విషయంలో తీసుకున్న వైఖరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఉద్యోగులంతా ఒక కుటుంబానికి సంబంధించిన వారు, మనవారు. మనమంతా ఒక కుటుంబానికి సంబంధించిన వారమని భావించి యీ సమస్యా పరిష్కారానికి వారు విశాల హృదయంతో, ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా వుండడం కొరకు, గౌరవ సభ్యులందరి అభిప్రాయాన్ని మనసులో పెట్టుకుని, యీ సభ యొక్క విజ్ఞప్తిని కూడా మనసులో పెట్టుకుని వారు సమ్మె విరమింపజేసుకోవాలనే మాట తమద్వారా మరొకసారి ఉద్యోగులకు విజ్ఞప్తిగా మనవిజేస్తున్నాను.

మరొక విషయం. నర్సెస్ విషయంలో - నిన్న మంత్రిమండలి సమావేశంలో ఒక సబ్-కమిటీని వేయడం జరిగింది.

## POINT OF INFORMATION

re : Strike of the Nurses in the State.

శ్రీ గౌతు లచ్చన్న :- అధ్యక్షా, ఒక చిన్న మనవి. నర్సెస్ విషయంలో వారొక స్టేట్‌మెంటు చేస్తున్నట్లుగా వుంది. మా అభిప్రాయాలు కూడా తెలుసుకుని చేసె బాగుంటుంది.

శ్రీ బి. వెంకట్రామ్ :- నేను స్టేట్‌మెంట్ చెయ్యడం లేదు. మదన్‌మోహన్ గారు, ప్రభాకరరావుగారు, ఫైనాన్స్ సెక్రెటరీ, హెల్త్ సెక్రెటరీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, జి.ఎ.డి. సెక్రెటరీ, చీఫ్ సెక్రెటరీ - వీరంతా కూర్చుని, యీ రోజున యీ సమ్మె విషయం పరిష్కారం కాగానే, అది కూడా వెంటనే పరిష్కారం చెయ్యడానికి ప్రయత్నిస్తారని మనవిజేస్తున్నాను. రెవిన్యూ మినిస్టర్‌గారు రాకపోవడానికి కారణం ప్రభాకరరావుగారు చెప్పారు. దురదృష్టవశాత్తూ కామాక్షయ్యగారు, రాత్రి రైలులో హఠాత్తుగా చనిపోవడం జరిగింది. హార్ట్ ఫెయిల్యూర్. వరంగల్లు నుంచి ఆయన డెడ్ బాడీని నెల్లూరు తీసుకుపోతున్నారు. రెవిన్యూ మినిస్టర్‌గారు నా అనుమతి, నా ఉద్దేశం, నా విజ్ఞప్తి ప్రకారంగా అక్కడకు వెళ్లారు. ఇంక, కొశ్చెన్స్‌కు సంబంధించి-ఆన్సర్సు అందరికీ సర్క్యులేట్ కావడానికి అవకాశం లేకపోవచ్చు. తరువాత దీనిని మీరు టేకప్ చెయ్యండి. ఇప్పుడు బడ్జెట్‌పై జనరల్ డిస్కషన్ కొనసాగిస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నర్సెస్ స్ట్రయిక్ గురించి, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల స్ట్రయిక్ గురించీ సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. అది ఏ స్టేజ్‌లో వుందో మాకు అర్థం కాలేదు. ఈ సంప్రదింపులు అన్నవి వారు స్ట్రయిక్‌లో దిగిన తరువాత ప్రారంభించే పరిస్థితిని మార్చుకోలేరా ? అని నా ప్రశ్న. స్ట్రయిక్ రావాలి, నాలుగు రాళ్లు పడాలి, అప్పుడు సంప్రదింపులు జరపాలనే పద్ధతి మార్చుకోవాలి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు యీ సమస్యా పరిష్కారానికి ఏ విధంగా ఒక నూతన అవగాహనను, ఆలోచనను వారు అవలంబిస్తున్నారో, అదే విధంగా ఈ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల స్ట్రయిక్ విషయంలోగాని, నర్సెస్ స్ట్రయిక్ విషయంలోగాని, అసలు స్ట్రయిక్సు రాకముందే ఒక కొత్త పద్ధతి అవలంబించవలసి వుంది. వీరు యీ నోటీసులు ఎప్పుడో యిచ్చారు. ఈనాడు అకస్మాత్తుగా వచ్చినవి కావివి. ఈనాడు అకస్మాత్తుగా వస్తే, 'ఏమి చెయ్యమంటారు, అకస్మాత్తుగా నోటీసు యిచ్చారు' అనవచ్చు. కాని, వీరు ఎప్పుడో యిచ్చినా, వాటిపై యిప్పటివరకూ మూకీభావం వహించడం వలన, యిప్పుడు వారు స్ట్రయికు చేస్తున్నారు. ఆ పద్ధతి మార్చుకుని, స్ట్రయికు రాకుండానే సమస్యా పరిష్కారానికి నూతన పద్ధతి అవలంబించలేదా ప్రభుత్వం ? అని అడుగుతున్నాను.

re :- Strike of the Nurses in the State.

శ్రీ బి. వెంకట్రామ్ : అధ్యక్షా, నర్సెస్ విషయంలోగాని, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ విషయంలోగాని-యీ రెండు విషయాలలో కూడా అంతకుముందే సంప్రదింపులు జరుగుతున్నవి. వారొక అంగీకారానికి రాకపోవడం వలన, కుదరకపోవడం వలన వచ్చిన సమస్యేగాని, సమ్మె వచ్చిన తరువాత సమస్య పరిష్కారం కావాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

We have been continuously discussing about these problems. Inspite of the best efforts made by the Minister for Health, Minister for Power and other officers concerned, this situation has come.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : అధ్యక్షా, ఈ నర్సెస్ విషయం గురించి మాత్రం నేను మాట్లాడతాను. మేము దీని గురించి నోటీసు కూడా యిచ్చాము. వారి సమ్మె ప్రారంభం కాకముందే నోటీసు యిచ్చాము. దానిగురించి ఇంతవరకు పోస్టు చేసినట్లు సమాధానం లేదు. వారి ప్రధానమైన కోర్కెలు ఏమిటి ? దేనివలన ప్రభుత్వం అంగీకరించలేకపోయింది? ఆరోగ్యశాఖామంత్రిగారు యిక్కడే వున్నారు కాబట్టి సమగ్రమైన సమాధానం వారు యిస్తే బాగుంటుంటుంది. వారు యీ విషయంలో ఒక స్పష్టమైన ప్రకటన చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నకెరికల్) : అధ్యక్షా, నర్సెస్ సమ్మె పరిష్కారించేంత వరకు ఇప్పుడు హాస్పిటల్స్‌లో వున్న ఇన్-పేషెంట్సునందరినీ డిస్‌చార్జ్ చేస్తున్నారు. దానిని వెంటనే ఆపమని నేను మంత్రిగారిని కోరుతున్నాను. డిస్‌చార్జ్ చెయ్యడంవలన-కాళ్లు విరిగిన వారు, చేతులు విరిగిన వారు, సీరియస్‌గా వున్న వారు వీధిలో పడే పరిస్థితి వున్నది. వారిని డిస్‌చార్జు చెయ్యడం ఆపమని, మొట్టమొదట ఆ చర్య తీసుకోమని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :- నర్సుల విషయం చిన్నది ఏమీ కాదు. మనుష్యుల ప్రాణాలతో కూడినది. నిన్న, మొన్న ఎంతోమంది ఇన్ పేషంట్సని యిళ్ళకు పంపించివేశారు. నర్సులు నెలక్రితము నోటీసు యిచ్చారు వారు సమ్మెకు దిగేవరకు సమస్యను పరిష్కారము చేయలేక ప్రభుత్వం విఫలమైనది. వారికోర్కె చాల స్వల్పమైనది. ఒక జత డ్రెస్ కాకుండా ఇంకొక జత డ్రెస్ యివ్వాలని కోరుతున్నారు. ఆపరేషన్స్ చేసేటప్పుడు, కంటేజియస్ డిసీజన్‌కి అటెండ్ అయ్యేటపుడు రిస్క్‌కి ఎక్స్పోజ్ అవుతున్నారు. కనుక వారికి రిస్క్ అలవెన్స్ యివ్వాలని కోరుతున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ నర్సులు వున్నారు. టీచింగ్ నర్సులను టీచింగ్‌కు నాన్ టీచింగ్ నర్సులను నాన్ టీచింగ్ సైడ్‌కి పంపించాలని అడిగారు. పెద్ద ఖర్చుతో కూడినది కాదు. వారు సమ్మెకు దిగడము అంటే ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని మనవి చేస్తు

న్నాను. ముఖ్యమంత్రి గారు చెబుతూ సబ్ కమిటీ వేశామని అన్నారు. సమస్యను పరిష్కరించి వారు సమ్మెను విరమింప చేయడానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

డా. ఎన్. చంద్రమౌళి (చీరాల) :- నర్సుల విషయంలో నగరాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నట్లు వుంది. ఇది రాష్ట్రము మొత్తానికి సంబంధించిన సమస్య. వారు సమ్మె చేస్తున్న సమస్యల గురించి సంవత్సరం నుంచి చెబుతున్నారు నెల క్రితం నోటీసు యిచ్చారు నర్సుల సమ్మె అంటే ప్రజల ప్రాణాలతో కూడిన సమస్య. నర్సుల సహకారం లేకుండా హాస్పిటల్స్‌లో డాక్టర్లు ఏమీ చేయలేరు అది టీమ్ వర్క్. వారి న్యాయమైన కోర్కెలను సమ్మతించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఆల్టర్నేటివ్. అరేంజ్‌మెంట్ చేశామన్నారు. అలాంటప్పుడు ఇన్‌పేషంట్స్‌ని డిస్‌చార్జి చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఎమర్జెన్సీ కేసులు వస్తూ ఉంటాయి పేదప్రజలు ప్రైవేటు హాస్పిటల్స్‌కి వెళ్ళి వైద్యం చేయించుకొనలేరు. అందువల్ల ఆల్టర్‌నేటీవ్ అరేంజిమెంట్స్ చేయడమే కాకుండా రీజనబుల్ డిమాండ్స్‌ని ఈరోజున పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ) :- అధ్యక్షా, నర్సుల సమస్యల గురించి వారి యూనియన్‌వారు, నేను కలిసి సి. ఎస్. గారికి రిప్రజెంటేషన్ ఇచ్చాం. నేను కూడా రిప్రజెంట్ చేస్తున్నాను. సమ్మె నోటీసు యివ్వక్కర్లేదు అని చెప్పాను నెల పదిహేను రోజుల క్రితము మెడికల్ డైరెక్టరుగారి వద్దకు నేను ఆ యూనియన్ వెళ్ళి స్వయంగా చెబితే కొన్ని విషయాలు వారు చేయడానికి వీలు అవుతుందని, కొన్ని డిమాండ్స్ గవర్నమెంటు చేయడానికి వీలవుంటుందని వారు చెప్పారు. హైదరాబాదు, విశాఖపట్నం నెల్లూరు. గుంటూరు, విజయవాడ, అనంతపురము నుంచి రిప్రజెంటేటివ్స్ వచ్చి చెప్పారు. నెల పదిహేను రోజులైనా డైరెక్టరుగారు తన అధికారములో వున్న విషయాలను అయినా చేయకపోయేసరికి వారు సమ్మె చేయవలసిన అవసరం ఏర్పడింది. ఈ నర్సులసమ్మెవల్ల ధనవంతులు ఎవరూ బాధపడ్డము లేదు, కార్మికులు, కడుపేద పజానీకము యిబ్బంది పడుతున్నారు. ముఖ్యమంత్రిగారికి కూడ రిప్రజెంటేషన్ యిచ్చాము. వాటిని ప్రభుత్వం పరిశీలించి నర్సులు రేపు పనిలో చేరే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆరోగ్యశాఖామంత్రిగారు అప్పుడు లేకపోవుటవల్ల కాగితము యివ్వలేదు ఇప్పుడు వారికి కూడ యిస్తాను. ఇంకొక జత డ్రెస్ యివ్వాలన్నారు. అది న్యాయమైన కోరిక, అలాంటివి కొన్ని అయినా అంగీకరించి వారు రేపు డ్యూటీలోకి వచ్చే విధంగా చర్య తీసుకోవాలని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను,

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడుమోలు) .- సాధారణముగా నర్సులు సమ్మె చేయరు. వారి న్యాయమైన డిమాండ్స్‌ని అంగీకరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. నర్సుల సమ్మెవలన రోగులు యిళ్ళకు పంపబడుతున్నారు. ముఖ్యముగా పేద

ప్రజానీకము ఇబ్బందులకు గురిఅవుతున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్స్‌ను పరిశీలించి సమ్మె విరమించేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సబ్ కమిటీ ఫారమ్ అయింది. మంత్రిగారు స్టేట్‌మెంట్ చేశాక మీరు క్లారిఫికేషన్ అడగవచ్చు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) :- అధ్యక్షా, కార్మికులు, వర్కర్స్ వారి డిమాండ్స్ కోసం స్ట్రైక్ చెయడం వారి చేతుల్లో వున్న ఆయుధం అయితే హెల్త్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి నర్సులు సమ్మె చేయడం హర్షనీయం కాదు అభిలషణీయం కూడా కాదు. నర్సుల జీతాలు కానీ, వారు పనిచేసే ప్రదేశాలలో సౌకర్యాలు కానీ వారికి తగినట్లుగా లేవు. వాటిని పెంచాలని వారి కోర్కె న్యాయమైనదే కావచ్చు. వాటిని ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చవలసినదే. కాని ఇలాంటి సమయంలో వారు ఒక విషయం దృష్టిలో వుంచుకోవాలి. తమ కన్నా ఎన్నో రెట్లు హీనాతిహీనమైన స్థితిలో వున్న హరిజనులు, గిరిజనులు, పేదవారు ప్రైవేటు డాక్టర్ల దగ్గరకు వెళ్ళలేక, ఎంతో డబ్బుతో మందులు కొనక్కో లేక గవర్నమెంటు హాస్పిటల్స్‌లో చేరిన వారు వున్నారు. వీరు సమ్మెకు పూనుకోవడంవల్ల అటువంటి పేదవారి పరిస్థితి ఏమి అవుతుందో దృష్టిలో వుంచుకోవాలి. ఆర్గనైజ్డ్ ట్రేడ్ యూనియన్స్ లక్షలలో వున్న అన్‌ఆర్గనైజ్డ్ పీపుల్‌ను ఇబ్బంది పెట్టటం సదభిప్రాయింతో చేసే పని కాదు. వీరి సంపతి పోయిన తరువాత ఆర్గనైజ్డ్ యూనియన్స్ ఏమీ సాధించలేరని మనవిచేస్తున్నాను. వారు సఫిషియంట్ టైమ్ ఇచ్చారు. వారు తమ గ్రీవెన్స్‌ను ప్రభుత్వానికి చెప్పుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం కూడా వెంటనే చర్యలు తీసుకుని వారికి సంతృప్తిని కలుగ చేయాలి నర్సులు సమ్మెను విరమించి ప్రభుత్వ హాస్పిటల్స్ మామూలుగా నడిచేటట్లు, పేద ప్రజలకు ఆటంకం లేకుండా వైద్య సదుపాయం సకాలంలో అందేటట్లు ప్రభుత్వం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని మనవిచేస్తున్నాను

శ్రీ చిన మల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, నర్సుల సమ్మెవల్ల నాకు ప్రాక్టికల్‌గా ఒక అనుభవం జరిగింది. నిన్న నా కుమారుని ఉస్మానియా హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాను అక్కడ నర్సుల సమ్మె చేస్తున్న విషయంపై సివిల్ సర్జన్స్ అందరూ చర్చిస్తూ వున్నారు తప్ప రోగులను పట్టించుకోలేదు. నా కళ్ళతో నేను స్వయంగా చూస్తూ అలాగే నిలబడ్డాను కొంతమందిని బయటకు పంపివేయడం, పేషంట్స్‌ను తీసుకోకుండా వుండడం నా కళ్ళతో నేను గమనించాను నర్సు పోస్టులకు వచ్చే వారే తక్కువ మంది ఉంటారు వచ్చిన వారికి కూడా తగిన సౌకర్యాలు కలుగచేయకపోతే వారు ఏలా పని చేయగలుగుతారు? వారికి మరో జత డ్రెస్ కావాలంటున్నారు. వేతనాలు సరిగా లేవంటున్నారు. నెల రోజుల క్రిందటే తమ డిమాండ్లు తెలుపుతూ నోటీసు ఇచ్చారు. నెల రోజులైనా ఇంత

re :- Strike of the Nurses in the State.

వరకూ పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం శోచనీయం. వారి కోర్కెలను అంగీకరించి సమ్మెను విరమింప చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) :- అధ్యక్షా, నర్సులు సమ్మె చేస్తున్నారంటే వారికేం ఆడవారు, ఎన్ని కష్టాలు పెట్టినా పడతారు, ఎన్ని బాధలు పెట్టినా సహిస్తారు అని మంత్రిగారు వారిని నిర్లక్ష్యం చేస్తున్నట్లు కన్పిస్తున్నది.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- నేను ఏ విషయాన్నీ నిర్లక్ష్యం చేసేవాడిని కాను. ప్రత్యేకంగా నర్సులంటే, వారు చేస్తున్న సేవంటు వారంటే నాకు ఎంత అభిమానం వున్నదో నర్సులనే అడిగితే తెలుస్తుంది.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :- నర్సులను వేరే అడిగే అవసరం లేదు. వారు సమ్మె చేస్తున్నారంటేనే వారి మాట మీరు వినడంలేదని అర్థం అవుతున్నది. నోటీసు ఇచ్చి నెలరోజులైనప్పటికి వారు సమ్మెకు దిగారంటే వారిని ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో తెలుస్తోంది. వారి కోర్కెలు సామాన్యమైనవి. బడ్జెటుకు లోటు వచ్చే కోర్కెలు కావు. డ్రెస్ ఇవ్వడం, బాత్‌రూమ్స్ ఏర్పాటు చేయడం ప్రైవేట్‌గా ప్రాక్టీస్ వేయడం వంటివి. వాటి గురించి మంత్రిగారు ఇప్పుడే ఒక ప్రకటనచేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. సభకు మర్యాద ఇచ్చినట్లు వుంటుంది. ఆడవారే కదా, చాకిరీ చేసేవారే కదా అని మంత్రిగారు అనుకొంటే పొరబాటు. ఆడవారు తిరగబడితే కూడుతో సహా అన్ని కార్యక్రమాలూ బంద్ అవుతాయి. అది గమనించి వారి కోర్కెలు అంగీకరించి, వారి సమస్యలను పరిష్కరించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :- మంత్రిగారు మదనమోహన్‌గారు నర్సులన్నా, వారి సమస్యలన్నా వారికి చాలా శ్రద్ధ వుందని చెప్పారు. శ్రద్ధ వుంటే పరిస్థితి ఇలా వుంటుందా ? మాట్లాడటానికి కూడా నిరాకరిస్తున్నారా ? సమ్మెచేసే పరిస్థితి ఎందుకు కల్పించారో చెప్పవలసిన బాధ్యత వారిమీద వుంది. హాస్పిటల్స్‌లో పేషెంట్సును డిస్చార్జ్ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది ? మిగిలిన సర్వీసెస్ వేరు, ఈ సర్వీస్ వేరు. మంత్రిగారు ఆ విషయం ఎందుకు గమనించడం లేదో అర్థం కావడం లేదు. మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు, విషయాలమీద శ్రద్ధ వున్న మనిషి. ఆయన డిపార్టుమెంటులో ఇలాంటి పరిస్థితి రావడం, శాసనసభలో అడిగే పరిస్థితి రావడం ఎందుకు తీసుకువస్తున్నారో అర్థంకావడం లేదు. వారు కోరినవి సీరియస్ డిమాండ్స్ కావు. కాంప్లికేటెడ్ వ్యవహారాలు లేవు. టైమ్ తీసుకోకుండా వీలైనంతవరకూ ఇవాళే పరిష్కారం చేసి సమ్మెను విరమింపజేయటానికి ప్రయత్నించండి. ఎడమెంటు యాటిట్యూడ్ తీసుకోకుండా నర్సులు అని చులకన చేయకుండా వెంటనే వారి సమస్యలను పరిష్కరించండి అని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

re :- Strike of the Nurses in the State.

Sri A. Madan Mohan : Sir, I will make a statement at the appropriate time.

శ్రీ పి. సుబ్బయ్య :- ఎప్రొప్రియేట్ టైమ్ అంటే ఎప్పుడు ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సబ్ కమిటీ ఫారం అయింది. వారు చర్చలు జరుపుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఆలస్యం చేస్తే వారి ప్రాణాలతో చెలగాటం ఆడినట్లు అవుతుంది రోగులను బయటకు పంపుతున్నారు...

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- నేను ప్రాణాలతో చెలగాటం ఆడటం లేదు. పద జాలం వాడాలంటే వాడటం నాకూ తెలుసు. నేను కూడా ఉద్యమాల్లో పెరిగిన వాడినే. నాకు అర్థమయినంతవరకూ నిన్న మొన్న జరిగిన ఉద్రిక్తత, ఆ వాతావరణంలో, ఆ విషగాల్పులలో మా వాళ్ళు కూడా ఆ సుడిగుండంలో చుట్టుకుపోయినట్లు చుట్టుకు పోయారేమోనన్న తప్ప నర్సెస్ స్ట్రయిక్‌కు పోషణం కాని, అలాంటి పరిస్థితికి తీసుకు వెళ్ళడం కాని ఇంతవరకూ జరగలేదు. మా డిపార్టుమెంటు చేతుల్లో వున్నంతవరకూ వారి డిమాండ్స్ చేశాము. చేసిన సంతృప్తి వారికి వుంది. మొన్న నా దగ్గరకు వచ్చి నప్పుడు డైరెక్టరు, డెప్యూటీ సెక్రటరీ వారి సమక్షంలోనే కూర్చుని విషయాలన్నీ మాట్లాడటం జరిగింది. వారి లీడర్స్‌ను పిలిస్తే వారితో ఒకరు కోణార్క్ ఎక్స్‌ప్రెసులో వెళ్ళిపోయారన్నారు. తెలంగాణా నర్సెస్ ఎసోసియేషన్ తరఫున భాస్కర్ వారు వెళ్ళిపోయిన తరువాత నేను వస్తే కూడా లాభం లేదని చెప్పారు. ఎవరు వీధి ఎక్కిం చారో, ఎవరు ఉద్రిక్తత కలిగించారో తెలియదు. వారి పట్ల ప్రభుత్వం పూర్తి సాను భూతితో వుంది. సబ్ కమిటీ ఫారమ్ ఆయింది. నేను, హెల్త్ సెక్రటరి, డైరెక్టర్ అఫ్ మెడికల్ సర్వీసెస్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్, ఫైనాన్స్ మినిస్టర్, ఫైనాన్స్ సెక్రటరి చీఫ్ సెక్రటరి ఆ కమిటిలో వున్నాము. వారిని పిలిపిస్తాము. శోభనాద్రీశ్వర రావుగారు బాధ్యత గల సభ్యులుగా మాట్లాడటం జరిగింది. అంటే మిగిలిన వారు మాట్లాడలేదని కాదు. వారు ఆర్గనైజ్డ్ సెక్టారు కోట్ల కొలది వున్న అనార్గనైజ్డ్ సెక్టార్‌ను హెరాన్ చేయడం మంచిది కాదేమో, ప్రజలు అభిమానంతో చూడరేమో అన్నారు నేను ఆరోగ్య శాఖామంత్రిగా వున్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఒక్క సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ సమ్మె తప్ప నా డిపార్టుమెంటులో సమ్మె జరగలేదు. వీరి సమస్యను త్వరగానే పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- సెక్రటేరియట్ సమ్మె విషగాడ్పులలో వీరు చిక్కు కున్నారని మంత్రిగారు అనడం పొరబాటు. సెక్రటేరియట్‌వారు ప్రారంభించక ముందే వీరు నోటీసు ఇవ్వడం జరిగింది. వారు నోటీసు ఇచ్చిన తర్వాత మేము ఇక్కడ జరిగింది. ఆర్గనైజ్డ్ సెక్టారుకు నర్సులకు వున్న మౌలికమైన వ్యత్యాసాన్ని అర్థం చేసు

కోవాలి, వీరిని మానవతా దృష్టితో అర్థం చేసుకోవాలి అంతేగానీ ఒకే త్రాటితో కట్టివేయడం మంచిది కాదు. మంత్రిగారి ప్రకటన వల్ల వారికి సానుభూతి లేదని స్పష్టమవుతున్నది. పేషంట్స్‌ను డిస్‌చార్జి చేస్తున్నారు. కొత్తవారిని చేర్చుకోవడం లేదు. కనీసం మంత్రిగారు రేపు అయినా ఒక స్టేటుమెంటు చేస్తారా?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :- మంత్రిగారి సమాధానం విన్నాము. సమ్మెకు కారణాలు ఏమిటి? వారి కోర్కెలు ఏమిటి, ఎంతవరకూ పరిష్కరించారు, ఎంతవరకూ పరిష్కరించబోతున్నారు, వారి కోర్కెలు ఎంతవరకు రీజనబుల్, ఎంత త్వరగా పరిష్కరిస్తారు అనే వివరాలు వారు చెప్పలేదు. వాటికి కాంక్రీట్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :- మంత్రిగారికి ఆవేశం, ఆందోళన, ఆత్మత లేవని కాదు. మా కంటె ఎక్కువ ఆదుర్దా వుంది కాని ఆపరేషన్ సక్సెస్ బట్ పేషంట్ డైడ్ అన్నట్లు వుంది. సెక్రటేరియట్ వారి సమ్మెకు సంబంధించి ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. ఈ మంత్రిగారు మాట్లాడుతున్నాము చేస్తాం అంటూ జనరల్‌గా సమాధానం చెప్పారు. ఏ సమస్యల మీద భిన్నాభిప్రాయం వచ్చింది. ఏ డిమాండు లను అంగీకరించలేకపోతున్నారు. ఎందుకు అంగీకరించలేకపోతున్నారు, అందులో వున్న ఇబ్బందులేమిటి అనేవి సభకు చెప్పడం మంత్రిగారి కనీస ధర్మం అని నా అభిప్రాయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వున్న రోగులనైనా డిస్చార్జ్ చేయకుండా ఆపుతారా?

శ్రీ పోతిన చిన :- అధ్యక్షా, నాకు మీరు మాట్లాడటానికి అవకాశం ఇవ్వటం లేదు. అవతలి పక్షం వారికే ఇస్తున్నారు.........

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- చినగారూ, మీరు ఆ సందర్భంగా మాట్లాడాలంటారు సెక్రటేరియట్ వారు సమ్మె చేస్తున్న విషయం గురించి మాట్లాడతాను, నాకు అవకాశం ఇవ్వండి అని నర్సుల విషయం మాటాడుతున్నప్పుడు అడిగితే ఎలా? పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఇచ్చేదానికి ఎలా వుంటుంది?

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమల్‌పూర్) :- సెక్రటేరియట్ ఉద్యోగులు సమ్మె చేస్తే సమాజం ఏమీ కాదు. కాని నర్సులు హ్యూమన్ సర్వీస్ చేసేవారు. ప్రతిచోటా లంచాలు దొరుకుతాయి కాని నర్సులకు లంచాలు దొరకవు వారు మానవతాదృష్టిలో సేవచేస్తారు. మంత్రిగారు దయార్ద్ర హృదయులు. వారి డిమాండ్స్ పూర్తిగా ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ (వైద్య, ఆరోగ్యశాఖామంత్రి) :- అధ్యక్షా, నర్సుల స్ట్రైయికు విషయంలో గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పడం జరిగింది. వారి డిమాండ్సు ఏమిటి, మనం ఏమి చేసాము అని నేను క్లుప్తంగా చెబుతాను. ఈవేళ సంప్రదింపుల తరువాత పరిష్కారం అయిన తరువాత నేను డిటెయిల్డు స్టేట్‌మెంటు చేస్తాను. ఆర్గనైజ్డ్ సెక్టారు దీనిని జరుపుతున్న మాట వాస్తవమా అని శ్రీ జైపాల్‌రెడ్డిగారు అన్నారు. నర్సులను ఆ కోటగిరికి తీసుకొని రావడం మంచిది కాదని నేను ఎప్పుడూ చెప్పలేదు. వారు ఎపడూ ప్రభుత్వంతో కోఆపరేట్ చేస్తూ వచ్చారు. ఎప్పుడూ స్ట్రైయికు లోకి పోలేదు. వారు ఎప్పుడు స్ట్రైయికు నోటీసు ఇచ్చినా వారితో నెగోసియేషన్సు జరుపుతూ వచ్చాము. ఆ డిమాండ్సును ఒప్పుకుంటూ వాటిని ఇంప్లిమెంటు చేస్తూ వచ్చాము. అనేకసార్లు వారు స్టయికు నోటీసులు ఇవ్వడం, విత్‌డ్రా చేసుకొంటూ రావడం జరిగింది. మేము సదుద్దేశంతో ఆలోచించకపోతే అనేక సార్లు స్ట్రైయికు నోటీసు ఇచ్చి ఎందుకు విత్ డ్రా చేసుకుంటారు ? ఇప్పుడు మా డైరెక్టరును, డెప్యూటీ డైరెక్టరును, కూర్చొని మాట్లాడమని చెప్పడం జరిగింది. దీనిలో కొన్ని ఫైనాన్షియల్ ఇంప్లికేషన్సు ఉన్నాయి కనుక కొంత ఆలస్యం అవుతుంది. ఫైనాన్సు డిపార్టుమెంటువారితోను, జిఎడి వారితోను మాట్లాడవలసి ఉంటుందని చెప్పడం జరిగింది. వారు ఏమీ చెప్పకుండా స్ట్రైయికులోకి పోయారు. అది విచారకరమైన విషయం. వారు ఇచ్చిన డిమాండ్సులో ప్రభుత్వం ఏవైతే అంగీకరించిదో, ఏవైతే ఎగ్జామినేషనులో ఉన్నాయో నేను మనవిచేస్తాను.

The demands are: Creation of posts of Regional Assistant Director for Nursing; Provision of cloak rooms for nurses in hospitals; operation theatre allowance.

(Some Opposition Members wanted the answer to be given in Telugu).

Sri A. Madan Mohan: Under the Business Rules, I can speak any language. How can I be compelled to speak in a particular

శ్రీ ఎమ్. ఆదెయ్య :- పాయింటు ఆవ్ ఆర్డరు.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :- మీరు కూర్చోండి.

Sri A. Madan Mohan : The demands to be examined are-Separation of nurses into 3 branches and promotion of nurses; call duty allowance in small hospitals.

re :- Strike of the Nurses in the State.

ఇంకా పరిగణించేషనులో ఉన్నాయి.

Mr. Deputy Speaker : The hon. Member desires that the demands may be put on paper and circulated.

Sri A. Madan Mohan : I have no objection.

పరిష్కారం అయిన తరువాత ఆ స్టేట్‌మెంటు కూడా ఇస్తాను.

శ్రీ ఎస్. రామప రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు తెలుగులో చెబితే మాకు అర్థం అవుతుంది.

Sri A. Madan Mohan : The demand is in English and so I am reading in English.

Seperation of nurses into 3 branches; promotion of nurses, call-duty allowance; enhancement of uniform allowance; payment of arrears of H.R.A. and supply of tiffin under subsidised rates. These are under examination. Then demands negatived are-Recruitment of male nurses; Post of Assistant Director of Nursing Education at the Directorate level.

ఇవి మేము నెగెటివ్ చేసాము. మా సబ్‌కమిటీ కాన్‌స్టిట్యూట్ అయింది కనుక అతి త్వరలో ప్రత్యేకంగా రోగులకు ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గౌరవసభ్యులందరూ ఈ విషయంలో సహకరిస్తారని ఆశిస్తున్నాను. ఆర్గనైజ్డ్ ఎసోసియేషన్ నర్సులు స్ట్రైకులో పోవడం మంచిది కాదని చెప్పారు. గౌరవసభ్యులు ఇప్పుడు ఒక విషయం చెప్పారు. ఏ ప్రమాదము లేని పేషంట్సును డిస్‌ఛార్జి చేసారేమో తెలియదు తెలుసుకుంటాను. ఎక్కడా డాక్టర్సు నిర్లక్ష్యం చేయడం లేదు. ఎక్కడైనా అటువంటి ఇండివిడ్యువల్ కేసులు ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే తగు చర్య తీసుకుంటాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసమ్‌పేట) :- ఇప్పుడు గౌరవ సభ్యులు బాధ్యతతో ఏమి చెబుతున్నారు అంటే అయ్యా నర్సులు లేరు అనే పేరుతోటి, స్ట్రైకులో ఉన్నారు అనే పేరుతోనే పేషెంట్లను పెద్ద ఎత్తున 71 మందిని తొలగిస్తున్నారు అని. మంత్రి గారు అన్నట్లుగా ఇంటెన్సివ్ కేరులో ఉన్నవారిని కాదు, పోస్టు అపరేషన్ పేషెంట్సుని 10-10

re :- Strike of the Nurses in the State

గాని లేకపోతే ఇంకా కొంత కాలం ఇన్ పేషెంట్సుగా ఉండవలసిన వారిని గాని, చూడడానికి ఎవరూ లేరుకదా అనే పేరుతో తొలగిస్తున్నారు ; అది చేయకుండా చూడండి అని అంటున్నారు. అంతేగాని ఇండివిడ్యువల్ కేసులు చెప్పండి అంటే ఒకరిద్దరా ? ఆ పరిస్థితులు రాకుండా చూడండి.

Sri A. Madan Mohan: I will look into it.

Mr. Deputy Speaker: Now for the Questions and Answers, we will have a sitting in the evening during the course of this week. The Chief Minister also has agreed. Now, we shall go to the Discussion on Budget. Sri Venkaiah Naidu to open.

ఇంటరప్షన్స్

శ్రీ కె. వెంకట రామయ్య (గుత్తి) :- అధ్యక్షులు వారికి మనవి చేసేది ఏమిటంటే, మీరు ఏ మాత్రము కోపము చేసుకో వద్దండి, బాధ పడవద్దు. మీరంటే మాకు ఎంతో గౌరవం. మీ గౌరవాన్ని మేము కాపాడాలి. మా గౌరవాన్ని మీరు కాపాడాలి. కాని సభలో ఒక మెంబరుకి ఏదైనా బాధాకరమైన మాట వచ్చినపుడు ఆ మెంబరు చెప్పుకునే దానికి కూడా మీరు సహనంగా వినవలసిందిగా కోరుతున్నాము. చెప్పుకున్న తరువాత ఆ వర్డ్సుని ఎక్స్‌పంజి చేయమంటే మీరు బాధపడ్డారు. కాని అటువంటి భాషవల్ల మనం ఏమీ సాధించలేము. గౌరవ సభ్యులు వెంకయ్య నాయుడుగారు మా రెస్క్యూకి వచ్చినారు. వారికి మా ధన్యవాదాలు. గౌరవ సభ్యులను ఎప్పుడైతే మీరు పిచ్చి పిచ్చిగా అని అన్నారో ఆ మాటలను ఎక్స్‌పంజి చేస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker : The entire proceedings may be deleted pertaining to this aspect and I request the Members not to proceed further.

Dr. R.M. Manohar : I am grateful to the Chair for withdrawing those words. But I would like to appeal to the Deputy Speaker that since number of people belonging to harijan, girijan and weaker sections would like to express their opinion, they also should be allowed and you must give them freedom to speak. In any own case, Sir, you said 'blood pressure' I am extremely sorry. You know me very intimately and I also know you very intimately.

Mr. Deputy Speaker :- That is why you are like this, Mr. Manohar.

Dr. R.M. Manohar :- I have had the opportunity of travelling all over the world. I have visited Moscow, East Germany, Poland,

Yugoslavia, Japan I have witnessed the Parliamentary Session there. Nowhere in the world except in Andhra Pradesh is such an exprrssion used I am extremely sorry You are occupying a very important place by the grace of Almighty and you come from a holy place. Since you are in the Chair you must maintain respect of the Hon. Chair. Sir, I have nothing against yon.

Mr Deputy Speaker :- I may inform the House that I have given him chance number of times. Mr. Manohar, I know you have carried what you have spoken which appeared in the Press and shown it to the Central leaders. I know all about it I have been giving due respect and prominence to all the S C Legislators

(Inturruptions)

Dr. R. M Manohar :- Sir, how can you say 'blood pressure' and all that

Mr. Deputy Speaker :- You do not hear me You are impolite. You must hear me and you must obey me.

Mr. Deputy Speaker :- All this will not go into the records, please. I request the Members to resume

Sri Poola Subbiah :- Sir, my point of order—right of the Member. I seek your protection. This forms part of the rights of the Member in view the Speaker's ruling previously.

ఇక్కడ తెలుగులో మాట్లాడాలి అనే రూలింగు ఒకటి ఉంది. అయితే మంత్రులు కొంతమంది అది రూలులో లేదు కాబట్టి నేను ఎట్లా అయినా మాట్లాడవచ్చు అంటున్నారు. కాని యెవరైతే తెలుగులో ఎక్స్‌ప్రెస్ చేయలేరో వారే ఇంగ్లీషులో మాట్లాడాలి గాని యెవరైతే తెలుగులో బాగా ఎక్స్‌ప్రెస్ చేయగలరో వారు ఇంగ్లీషులో మాట్లాడడం అది రూలింగుకి వ్యతిరేకం. నేను ఇంగ్లీషులోనే మాట్లాడతాను అంటే మీరు ఇచ్చిన రూలింగు ఏమి కావాలి? మంత్రులు అలా చెప్పడం మంచిది కాదు.

Sri M. Srinivasa Rao (Bansuvada) :- Sir, I would like to know whether a Member has any right or not to speak when a question of public importance like Strike is being discussed. Particularly to-day, since morning I have made lot of requests by raising my hands and not a single time, I was allowed. In a most undisciplined manner I cannot rise and create a scene and then take an opportunity. I request a ruling to be given. Does it mean that I should be denied an opportunity to speak to-day ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : అట్లా కాదు. ఇక్కడ అపోజిషన్ లీడర్ ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటు మాట్లాడినారు. ఆ తరువాత ప్రతిపక్షం నుంచి [illegible] రావు [illegible] మాట్లాడుతాను అంటే వారికి, శ్రీనివాసులు రెడ్డిగారు మాట్లాడుతానంటే వారికి అవకాశం యిచ్చినాము. అక్కడ కాశయ్యగారు అడిగినారు, వీరు అడిగినారు అందరికి యివ్వడానికి అవకాశం ఉంటుందా ?

You are a learned man, an advocate. why should you speak like this? No speaker would have given you such an amount of opportunity to raise number of issues like this here.

Sri M Srinivasa Rao : Sorry, Sir.

Mr. Deputy Speaker : No. no It is very unfair.

శ్రీ ఎం ఆదయ్య (పాయకరావుపేట) :- నాది వేరే విషయం ఎలక్ట్రిసిటీ ఉద్యోగస్తుల సమ్మె గురించి అడిగినప్పుడు జనార్ధనరెడ్డిగారు స్టేట్‌మెంటు సభ్యులకు ముందు సరఫరా చేసిన తర్వాత చదివినారు. ఆ విధంగా అయితే మేము ఫాలో కావడం అవకాశం ఉంటుందని అన్నాము. మదనమోహన్‌గారు స్టేట్‌మెంట్ చేసే ముందు వారు ఏ యే డిమాండ్స్ అడిగినారు, ఆ డిమాండ్స్ యెప్పుడు వారు పెట్టినారు మాకు ముందుగా తెలిస్తే మేము ఫాలో కావడానికి అవకాశం ఉంటుందనే దీనిని తమ నోటీసుకు తీసుకు రావాలనే ఉద్దేశ్యం తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. యికముందు యే మంత్రిగారయినా స్టేట్‌మెంట్ చేసే ముందు ఆ కాపీ ముందుగా సభ్యులకు సరఫరా చేసిన తర్వాతనే తమరు ఎలా చేయాలని కోరుతున్నాను.

## ANNUAL FINANCIAL STATEMENT (Budget) For 1982-83.
## (General Discussion)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- అధ్యక్షా, యీ సంవత్సరం ఆర్థికశాఖామాత్యులు రెండు పర్యాయాలు బడ్జెట్టును ప్రవేశపెట్టినారు. ఒకటి యేమో ఓట్ ఆన్ అక్కౌంట్, యింకొకటి యాక్చువల్ బడ్జెట్టు.

**Sri Prabhakara Rao garu is most learned man and experienced hand and is a senior-most Legislator.**

వీరు యీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావలసి ఉండి పాపం అదృష్టం లేక ఆగిపోయారు. అందువల్ల యీ ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్టు తర్వాత యీ బడ్జెట్టు వచ్చే లోపల కొన్ని రాడికల్ చేంజస్ ముఖ్యమైన ఎలాట్‌మెంట్సు బడ్జెట్టు ధోరణిని మార్చి

వేస్తానని చెప్పడం వారిమీద మాకు ఉండేటటువంటి నమ్మకం చేత. వారు శాసనసభా పక్షిగా నిర్వహించిన తెలివితేటల చేత మాకు పోరాటం నమ్మకం ఉండడంవల్ల పెద్ద మార్పు వస్తుందని ఆశించినాము. ఈ బడ్జెట్టును ప్రవేశపెట్టిన తర్వాత వీకర్ సెక్షన్ యొక్క హవుసింగ్ ప్రోగ్రాము, మిడ్ డే మీల్స్, స్కాలర్‌షిప్స్ మినహాయించి యీ బడ్జెటు గాని, మీరు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ గాని యేమైనా తేడా ఉందా? మీరే చెప్పాలి. దీనిని గురించి యెంత తీవ్రంగా ఆలోచించినా, రెండింటిని కంపేర్‌చేసి చూసినా పాత బడ్జెట్టు యొక్క ఎలాట్‌మెంట్ చూసినప్పుడు కూడా

I could not find even a single change, leave alone radical changes. Even ordinary changes are not there.

దీనిలో యీ స్పీచెస్ యెవరు తయారు చేసినారో కాని ఘోరాతిఘోరమైన పొరపాట్లు కూడా ఉన్నాయి. కనుక వాటిని పరిశీలించాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్టులో పేజీ నం. [illegible]లో ఒక మాట చెప్పినారు. 'ప్రజలను వేధించే యీ ధరల సమస్య మీద ఆర్థికశాఖామాత్యులుగారు యేమి చెప్పినారంటే యిప్పుడు యీ హోల్‌సేల్ ప్రైస్ యిండెక్స్ యేదైతే ఉందో అది 1981 డిశంబరుతో పోల్చి చూచినప్పుడు తగ్గుముఖం పట్టిందని మీరు కొన్ని లెక్కలు యిచ్చినారు. నేను ఈ లెక్కల యొక్క పూర్వాపరాల లోనికి పోవడం లేదు.

But, I am requesting him to refer to his own speech made during the Presentation of Vote-on-Account wherein he said :

మరి దీనిలో మిగతా దేశమంతటా లేక మన రాష్ట్రంలో కూడా టోకు ధరలు, చిల్లర ధరలు కూడా పెరిగినాయి. ఆ ధరలు పెరగడం అన్నది మన దేశంలోనే కాదు ప్రపంచమంతటా యింతే అన్న సంగతి గౌరవ సభ్యులకు తెలిసినదే. కాని పాయింట్ యేమిటంటే యీ ఆర్థికశాఖామాత్యులుగారు ఒక ప్రక్కన ఓటు ఆన్ ఎకౌంటులో మార్చిలో ధరలు పెరిగినాయని అన్నారు. మరొక ప్రక్క మార్చిలో ధరలు తగ్గినాయని యీ బడ్జెట్టులో చూపిస్తున్నారు.

The whole-sale price index according to the Minister's presentation shows decline in March also.

మరి మార్చిలో అగ్రికల్చరల్ ప్రొడ్యూసెస్ మిగిలిన వస్తువుల ధరలు తగ్గుతున్నాయంటూ మరొక ప్రక్క ప్రపంచమంతటా ధరలు పెరుగుతున్నాయి కాబట్టి యిక్కడి కూడా ధరలు పెరిగినాయని......

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :- ధరలు తగ్గేవారికి తగ్గుతున్నాయి. ఎక్కే వారికి యెక్కుతున్నాయి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- అయ్యావు గెడ్డి గారు ధరలు తగ్గేవాటికి తగ్గుతున్నాయి. యెక్కేవాటికి యెక్కుతున్నాయి.

How is he going to explain for th I am not able to understand

అంటే ఒక పొంతన లేకుండా, సంబంధం లేకుండా మీరు చెప్పింది ప్రజలు మరచిపోయి వుంటారని, జ్ఞాపకం లేదని, సామాన్య ప్రజలు యెట్లాగు ఐతే మీరు చేసిన తప్పిదాని మరచిపోయి క్షమించి వదిలివేస్తున్నారో అట్లాగే శాసన సభ్యులు పట్టించుకోరని అనుకుంటున్నారేమో తెలియకుండా వుంది. పాత పుస్తకం పారవేసినాము అనుకోమంటున్నారు. సరే ఈ విషయం చూచినప్పుడు—

the important programme of 20-point programme is to control the price and arrest the prices.

రాష్ట్రీ బడ్జెట్లో మీరు తీసుకున్న చర్య ద్వారా సామాన్య జనానికి ఉపయోగపడే యే వస్తువు అయినా ఫలానా వస్తువు ధర అమ్మవలసింది రాష్ట్రస్థాయిలో కాని కేంద్ర స్థాయిలో కాని తీసుకోవలసిన చర్యలు చాలా వున్నాయి.

It is a total failure and totally flopped at Delhi.

ఢిల్లీ సంగతి వదలి మన ఆంధ్రప్రదేశ్‌లో చూసిన మీ చేతిలో కంట్రోలు చేయవలసినవి ఏవైతే వున్నాయో కేంద్రం నిర్ణయించిన కనీస ధరకు మీరు అమ్మించడంలో ఘోరంగా ఫెయిల్యూర్ చెందారు. ఉదాహరణకు కిరసనాయిలు విషయం తీసుకుంటే

the price is fixed by the Central Government or I.O.C. wholesale dealers. It was not done at the lower levels.

లీటరు రూ. 1-95 పైసలకు అమ్మవలసింది, మీరు చెప్పిన విధంగా యింప్లిమెంటు చేయడం లేదు.

As you know, everybody knows what is the retail price of kerosene in the market.

మార్చినుండి గత నెల జూలై వరకు కిరసనాయిల్ అపూర్వ తీవ్రకొరతగా వుంది.

Prices have gone up like anything

దీనిని తగ్గించడానికి చర్య తీసుకున్నారా అంటే యేమీ లేదు. ప్రజా పంపిణీ విధానం చక్కగా, కట్టుదిట్టంగా నడుస్తోందని అన్నారు. అసలు పేదవుల పంపిణీ విధానమే సరిగా పరిష్కారం చేసుకోలేని మీరు ప్రజా పంపిణీ విధానం కట్టుదిట్టంగా చేస్తారన్నది యెట్లా నమ్మాలి? కిరసనాయిలు కాని సిమెంటు కాని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండవలసిన నిత్యావసర వస్తువులు సప్లయి చేయడంలో మీరు ఘోర వైఫల్యం చెందినారు. ఈ రాష్ట్రంలో సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు ఉందా అనే అనుమానం కల్గే విధంగా మీరు ప్రవర్తించినారు. అన్నపూర్ణా కేంటీన్ పెట్టినారన్నారు ఈ అన్నపూర్ణా కేంటీన్‌లో మానవమాత్రులు తినేదానికి వీలుగా పదార్థాలు ఉన్నాయా? అవి సరిగా ఫంక్షన్ చేస్తున్నాయా? అని అడుగుతున్నాను. అమరావతి కౌంటర్స్‌లో మీకు కావలసిన వస్తువులు ఉన్నాయి. అందులో నుంచి తెచ్చుకోండి అన్నారు. అక్కడ యెవరికయినా దొరుకుతాయా? సామాన్య జనానికి యివి యెక్కడ ఉన్నాయో [illegible]న పరిస్థితి లేదు. అక్కడ నుంచి గ్రామీణ ప్రాంతానికి తీసుకొని పోయి ఆ ప్రజలకు కావలసిన వస్తువులన్నీ యిస్తామని అన్నారు

Are the Amaravathi Counters functioning? What happened to them? No body knows.

ఇది యింటరనేషనల్ విధానం వల్లనో, జనతా పార్టీ ప్రభుత్వం యొక్క ఘోర వైఫల్యం వల్లనో ధరలు పెరిగినాయని కాకమ్మ కథలు చెప్పి యెవరిని సంతృప్తి పరుస్తున్నారో తెలియకుండా ఉంది. "ఈ ముఖ్యమంత్రిగారు" పదవీ బాధ్యతను చేపట్టిన తర్వాత యీ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వ్యయంతో 100కి 80 పర్సెంటు నాన్‌ప్రొడక్టివ్‌కు ఖర్చు పెట్టబడుతోందని చాలని 80 పర్సెంటు కోసం [illegible] వ్యయం తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నానని ముఖ్యమంత్రిగారు ప్రజలకు స్పష్టంగా వాగ్దానం చేసినారు. కాని యీ బడ్జెట్టు ప్రసంగం పరిశీలించి చూస్తే యే మూల [illegible] వెతికి చూసినా యీ వ్యయాన్ని తగ్గించడంకోసం చర్య యేమిటో ఒక్కటి చెప్పండి? ముఖ్యమంత్రిగారు ఆ విధమైన చర్య తీసుకున్నారా? [illegible] బాధ్యత [illegible] మీ [illegible] పదవి [illegible] అని [illegible] అడిగితే [illegible] అన్నా [illegible] చెప్పే బాధ్యత మీకు లేదా? [illegible] అడుగుతున్నాము. [illegible] ఆ తర్వాత [illegible] ముఖ్యమంత్రిగారు [illegible] ప్రమాణాలు [illegible] తీసుకొని వచ్చినాము. ఈ ముఖ్యమంత్రిగారు [illegible] చేపట్టిన తర్వాత [illegible] విప్లవాత్మకమైన [illegible] తీసుకొని [illegible]

చేసిన వాగ్దానాలు, ప్రమాణాలు యివన్నీ పెట్టలు కట్టి తీసుకొని వచ్చినవి యివన్నీ వదవాలంటే ఎమ్. టి రామచంద్రన్‌గారి మీద అవిశ్వాస తీర్మానం మీద 5 రోజులు మాట్లాడినట్లు ఆ టైము యిస్తే నాకు అభ్యంతరం లేదు. కాని మీరు అంత టైము యివ్వడం కష్టం అనుకుంటాను. సరియైన వాగ్దానాలుచేసి మీరు మీ బడ్జెట్టులో రిలీఫ్ యిస్తే న్ యివ్వడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి యొక్క దిశ మార్చడానికి దానిని త్వరితగతిని చేయడానికి వుపయోగపడే సాధనం ఏమిటంటే మిరిచ్చేటువంటి బడ్జెట్టు ఎలాట్‌మెంట్స్, అవి లేనప్పుడు యేదో మార్పులు చేస్తున్నామంటే యింతకన్నా ఘోరం, మోసం మరొకటి వుండదని మనవి చేస్తున్నాను.

10-30 a.m. ఖర్చులు తగ్గిస్తామని ఇదొక ప్రత్యేక భాగంగా చూస్తామని అన్నారు. కాని మంత్రుల టి ఎ, డి. ఎ లు

One thing I am challenging of Finance Minister. If at all he is sincere, let him present to the House during this Budget session the T. As and D. As. drawn by varioos Ministers in the Cabint.

అవి పూర్వపు కాలము నుండి వచ్చిన వాటిల్లో చాలా తేడా ఎక్కువగా వుండక పోతే మీరు ఏమి చెప్పినా ఒప్పుకునేదానికి నేను సిద్ధంగా వున్నాను. ఫోను బిల్సు టి. ఎ. బిల్సే కాదు, మిగతా యితరత్రా ఆర్థిక పరమైన ప్రజలకు సంబంధములేని ఖర్చులతో ఢిల్లీ చుట్టూ తిరగడం కోసం, స్వంత పనులకోసం, మంత్రుల ఖర్చులు ఏవైతే వున్నాయో ఆ ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నవి. ఎవరూ కూడా కాదనలేరు. దీనివల్ల వచ్చే ప్రయోజనం, ప్రొడక్టివిటీ ఏమిటి? ప్రజానీకానికి వచ్చే లాభం ఏమిటో నాకు అర్థము కావడం లేదు. మంత్రిగారు పిటిని నోట్ చేసుకొని, సభకు తెలియజేస్తారని, తప్పించుకునే మనస్తత్వం ప్రభాకరరావు గారికి లేదనే విషయం నాకు తెలుసు. లేకపోతే నేనేమీ చెప్పలేనని చెప్పవచ్చునేమోగాని, వారు చెప్పకుండా తప్పించుకుంటారనే అనుమానం నాకు లేదు

**Let him furnish to this House about th decline. In xpenditure.**

దీనిమీద పొదుపు చేస్తున్నామనే ఒక నమ్మకాన్ని ఈ సభకు తెలియజేయమని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగా రాగానే ఆయన చెప్పిన ముఖ్యమయిన విషయాలలో ఒక విషయం ఏమిటంటే నేను అవినీతిని తొలగించి, శుద్ధమైన, విశుద్ధమయిన పరిపాలనా బద్ధమైన పరిపాలనను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఇస్తామని అన్నారు. ఈ రికార్డు అంజయ్యగారు వేశారు. చెన్నారెడ్డిగారు వేశారు. ఈ రికార్డు రేపు రాబోయే ముఖ్యమంత్రిగారు కూడా మామూలుగా వేస్తారు కూడా. నా పాయింటు ఏమిటంటే మీ ప్రభుత్వము తీసుకున్న ఏ చర్య అయినా ఆదిశలో పయనిండిందా? కార్పొరె

షన్స్ తగ్గిస్తాము. ఆ సీలింగ్ తొలగిస్తాము. రైతులకు మేలు చేస్తామని ఈ మూడు నా ముఖ్యమైన కార్యక్రమాలని ముఖ్యమంత్రి గారు అంటే, అన్ని పేపర్లు బ్యానర్ హెడింగ్స్‌తోటి ముఖ్యమంత్రి గారి యొక్క ఉపన్యాసాలు ఇవ్వడం అయితే ఈ రోజు జరిగిన పరిస్థితి ఏమిటి ?

Is he able to reduce the Ministry ?

అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ యొక్క సూచనల ప్రకారం మంత్రివర్గాన్ని నిర్మించారా ? కార్పొరేషన్స్ చైర్మన్స్‌ను తగ్గించారా ? ప్రజలకు వాగ్దానము చేశామే, ఇక్కడ శాసన సభ వుండే, రేపు శాసన సభకు వెళ్లితే ఎందుకు ఈ అనవసరమైన ఖర్చు అని అడుగుతారేమోనని కనీసం మర్యాదకూడా లేకుండా

Was he able to reduce even a single Corporation Chairman ? The simple answer is 'No'.

అన్నిటికన్నా విచిత్రమైన విషయమేమంటే యింకా మంత్రి వర్గాన్ని విస్తరింప జేయాలనే ఊహాగానాలు వున్నాయి. అదిలేదని సురేంద్రరావు గారు అంటున్నారు. ఆమాట చెబితే మిగతావాళ్లు డిసప్పాయింటు అవుతారు. దయచేసి చెప్పకండి. మంత్రి వర్గాన్ని మీరు యింకా తగ్గించవలసింది పోయి, ఇంకా పెంచుతామని మాటలు చెప్పడంవల్ల

If the House can enquire into, there are number of people who have not left their residences. The other day I went to air-port. While going I saw a former Minister's house.

యింకొక విచిత్రాతి విచిత్రమైన విషయం ఏమిటంటే ఆయన పేరు వ్రాసి ఫలానా శాఖామంత్రి అని బోర్డు పెట్టారు ఎపుడో జరిగిన విషయం కాదు. అయన పేరు కూడా చెబుతాను. ఆయన పేరు దాచుకోవడం లేదు. పేరు 'రాజనరసింహ' పర్యాటక శాఖ మంత్రి అని పేరు ఇంకా బోర్డు మీద వుంది. బోర్డు పెట్టుకోవడం ఆయనకు సంతృప్తి కలిగితే నాకు బాధలేదు అనుకోండి. ఆయనకు నమ్మకం ఏమిటి ? అంటే మరల నాకు అవకాశం వస్తుంది. యింకా అనేక మంత్రుల పేర్లున్నాయి. నేను వాళ్ల పేర్లు చెప్పి వాళ్ళను బాధపెట్టదలచుకోలేదు. ఇంకా ఇండ్లు వదలకుండా అవకాశం వస్తుందని, పడిగాపులు పడుతూ, కాచుకొని కూర్చున్నారు ఇదేనా మీరు చేసే పొదుపు? కార్పొరేషన్ల సంఖ్య తగ్గించలేక, ప్రక్కనచేరిన ప్రతి ఒక్కరికీ కారు, ఫోను, ప్యూన్, ఇవి తప్ప యింకొకటి లేదు. ముఖ్యమంత్రి గారి చుట్టూ తిరగడం, నెత్తిమీద ప్రతి ఒక్కరూ లైటు పెట్టమనడం. ఒక విషయం మనవి చేస్తున్నాను. మా ఎం. ఎల్. ఎ.

ఎం.ఎల్.ఏ. క్వార్టర్సులో నేనుఅయిన కొత్తలో క్వార్టర్సులోకి ప్రభుత్వ వాహనం కనబడితే, ఇది ప్రభుత్వ కారు. ఎవరయినా ముఖ్యమైన వ్యక్తులు వచ్చివుంటారని అనుకునే వాళ్లము.

But to-day the position is in M. L. A. s Quarters, everywhere in the main street and everywhere, you find Government cars not only of Ministers...

మంత్రులు వుండడమే కాదు, కార్పొరేషన్ చైర్మన్స్, యింకా కొంతమంది శాసనసభ్యులు నేషనల్ ఫ్లాగ్స్ పెట్టుకొని, మిత్రులు చెప్పినట్లు రెస్టారెంట్స్ దగ్గరకూడా ప్రభుత్వ వాహనాలు పార్క్ చేసిన సంగతి స్వయంగా చూచాను. ఇది మన హుందా తనానికి, గౌరవానికి, ప్రభుత్వ మంచితనానికి నిదర్శనమా ?

How can anybody go with that flag ?

దానికి రెస్పెక్టబిలిటీ ఏమిటి ? దానికున్న ప్రత్యేకత ఏమిటి ? చాలా క్యాజు వల్‌గా తీసుకోవడం జరిగింది.

If a proper enquiry is conducted against those, I can prove that even some of the legislators are using these cars. Even some of the former ministers have not left their houses

ఏమిటీ తరహా ? మొన్న దీన్ని సి.ఎం. గారి దృష్టికి తెచ్చాను. 'ఏమి చేయ మంటారు, చెప్పినా తీసేస్తారని నమ్మకము లేదు, అని అన్నారు. సి.ఎం గారు ఇప్పుడు లేరు, తరువాత ఈ విషయం ప్రస్తావిస్తాను. ఆర్థికశాఖామాత్యా, మీ సి.ఎం. గారు సి.ఎం. అయిన వెంటనే నెలలోపల ఆస్తులవివరాలు ప్రకటించాలని అన్నారు. వచ్చాయా? ఒక మంత్రిగారి పేరు అడుగుతాను. వారి ఆస్తి వివరాలు చెప్పడానికి సిద్ధంగా వున్నారా ? మీకు అలవిగాని విషయాల్లోకి, మీ మాట విననివారి విషయాల్లోకి పోయి ఎందుకు వాగ్దానాలు చేసి, భంగపోయి, ప్రభుత్వమును గంగపాలుచేసి, ప్రజల దృష్టిలో ఎందుకు చులకన అవుతారు ? భువనం వెంకట్రాంగారు మంచి పార్లమెంటేరియన్. చక్కగా హుందాగా సభలో మాట్లాడే అలవాటుంది కాబట్టి వారు అన్న మాటలు వాళ్లటువంటి సాంప్రదాయాల ప్రకారం నిలబెట్టుకొంటారని ఆశించిన వారికి చాలా తీవ్ర మైన ఆశాభంగము కలిగిందిగాని మరేమీ ఫలితము కనిపించలేదు. తరువాత ఈ మంత్రి ఎలక్షన్లో అవినీతి నిర్మూలన కార్యక్రమాన్ని చేబడతాను, అవినీతిలేని ప్రభుత్వాన్ని ఇస్తానని, అవినీతిలేని పద్ధతిన చూస్తానని అన్నారు. ఇది కూడా ఆయన చేయలేక పోయారు. ఎవరయితే మీ పార్టీలోనే ఒక గౌరవ సీనియర్ శాసన సభ్యులు, మీ ప్రభు త్వములోనే కరప్షన్ వుందని ఒక పెద్ద మహజరునామాను తీసుకొని వెళ్ళి ఇందిరా

గాంధీకి పంపారో, అలాంటి ఆరోపణ చేసిన, ఆరోపణ చేయబడిన సభ్యులు ఇద్దరూ ఒకే పార్టీలో వుండి [illegible] మరొకరి [illegible]

If the allegations are proved to be false you punish the people who made allegations.

దాని విషయం అడిగితే అంజయ్యగారిని అడిగినా, వెంకట్రాంగారిని అడిగినా సమాధానము లేదు. గౌరవ మిత్రులు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు రెవెన్యూ మంత్రి గారిపైన తీవ్రమైన ఆరోపణలు చేశారు.

I am not going into the merits of the allegations. At the same time I plead with the hon. Finance Minister. He agrees with me that a senior member of his party has made allegations and the Home Minister presented a Memorandum to the Prime Minister of the Country It is the minimum responsibility of any elected Government which believes in some norms and some standards to order an enquiry and if he is not proved to be guilty he can always come out with the same colour. That you have not done.

అదేమిటె, చేసేవారు చెస్తూనే వుంటారు, ప్రతిపక్షాలు ఏదో ఒకటి చేస్తూనే వుంటారు అనే ధోరణి వున్నట్లు మీరిచ్చే సమాధానాలవల్ల తెలుస్తున్నది. ఇదేనా ప్రజా స్వామ్యంపట్ల వున్న గౌరవము .

Not only about that.

ముఖ్యమంత్రిగారు అవినీతిని తొలగిస్తారని అనుకొన్నాము. కాని ఆయన వెనుక బలీయమైన శక్తులున్నాయని తెలిసింది.

But the way in which he shielded and saved. Mr. Baga Reddy and that cement scandal

ఇది చూచిన తరువాత ముఖ్యమంత్రిగారు అవినీతిని తొలగిస్తారని,వారికి చిత్తశుద్ధి వుందని నాకేమాత్రం నమ్మకము లేదు. రాష్ట్ర ప్రజలకు కూడా లేదు. ప్రజలలో ఈ ప్రభుత్వముపై నమ్మకము పోయింది. మినిష్టరు గోవర్ధనరెడ్డిగారి మీద తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు, అవి అసత్య ఆరోపణలు అయివుండవచ్చు సత్యమైన ఆరోపణలుండవచ్చు. రిగ్గులు వారి సోదరులకు యిచ్చారని అన్నప్పుడు, ఎలాటుమెంటు అన్యాయంగా జరిగిందని అన్నపుడు కనీసం ఆవిషయంపైన, ఆయన్ను తొలగించి, ఎంక్వయిరీ చేయాలిగాని, ఆరుచుకునే వాళ్లు అరుచుకోండి. చేసుకొనే వాళ్లు చేసుకోండని కౌంటర్ ఆరోపణ చేయడం ఇదేనా న్యాయం ? ఇది మన స్టాండర్డా ? . ఇది మన

సాంప్రదాయమా ? మంత్రి వర్గములో వుండే ఒక మంత్రి డిప్యూటీ కమీషనరు ఆఫ్ పోలీసు యొక్క చొక్కా పట్టుకొని కొట్టబోయారు. బెదిరించారు. కాని ఆ మంత్రిపైన ఏమి చర్య తీసుకోలేదు. అదే మంత్రి మొన్న గ్లాస్ ఫ్యాక్టరిలో ఎన్నికలు జరిగితే అందు కొరకు తెల్లవారు జామున 5 గంటలకు ప్రభుత్వ వాహనము తీసుకొని వెళ్ళి, ఎన్నికల్లో మంత్రి సోదరులు పరాజయం చెందితే, కతువు మంది గెలిచినవారు సంతోషపడు తున్నప్పుడు, వారిపై పోలీసు వారు అక్కడున్న కార్మికులను చితకబాదడం, వారిపై తిరగబడడం జరిగితే, దెబ్బలు తిన్నవారిలో ఒక మంత్రి కూడా వున్నారు ... గౌరవమంటారా ? గౌరవం కాదు. ఇది గమనార్హమైన విషయం.

But today what has happened to that Sub-Inspector who is responsible for lothi charge ? He was shifted. Orders were issued immediately transferring B. Bhadrayya Chetty from Sanathnagar to Shampet.

అనే విలేజికి ఆ ఇన్‌స్పెక్టరును ట్రాన్స్‌ఫర్ చేసి ఆ ప్లేస్‌లోయింకెవరినో వేశారు. అసలు అక్కడ లాఠీ చార్జీ చేసే పరిస్థితులు ఉన్నాయా ? విచారణ జుడీషియల్ ఎంక్వయిరీ ద్వారా జరిపించండి అలా కాకుండా కేవలం గెలిచిన వారిని కొట్టడం కోసము ఆ లాఠీ చార్జీ చేసారని తెలుస్తుంది. నిజంగా అందులో దెబ్బలు తిన్నారో లేదా కూడా రుజువు అవుతుంది. అట్లా ఎందుకు విచారణ చేయించరు. తరువాత ఈ మంత్రివర్గంలో వారి మీద ఇంతకుముందు ఆరోపణలు వచ్చాయి, దానిపైన సమాధానం చెప్పవలసిన బాధ్యత ఎవరికి ఉంది

They felt The must see that they are all disapproved because you are holding office.

ఇక భూ ఆక్రమణలమీద సంబంధం అనేక మంత్రులపైన ఆరోపణలు వస్తే ఆ ఆరోపణలను ఉష్ కాకి అని కొట్టివేయడం భావ్యమా. మన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అంజయ్యగారు ఇబ్రహీం ఖాన్ అనే భూ ఆక్రమణ దారునిపై చర్య తీసుకోబోతే హషిమ్ అనే మాజీ మంత్రిగారు నాకు అడ్డం వచ్చారంటే అటువంటి వారిపైన విచారణ లేదా ? మీ పార్టీలో ఎటువంటి వారు ఉన్నారో మీకు స్పష్టం కాలేదా?

Either you have to believe Mr. Anjaiah or you have to believe Mr. Hashim, both of them unfortunately belong to your party.

ఈయనను బిలీవ్ చేస్తే ఆయనకు తప్పు. ఆయనను బిలీవ్ చేస్తే యీయనకు తప్పు. కాని దురదృష్టవశాత్తు అటువంటి వారు మీ పార్టీలో ఉన్నారు. పోలీసు అధి కారులు. ప్రభుత్వం యంత్రాంగంలోని సీనియర్ అధికారులు, మంత్రులు కలిసి కుమ్మక్కయి ఈ ఆక్రమణలు చేసారని చెప్పడానికి ఒక వ్యక్తికి స్టేటుమెంటు చేయ డానికి ఎంత ధైర్యం కావాలి ? అది ఏమంటే మేము ఆర్డినెన్సు ఇచ్చాము అని ఆర్థిక

మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పవచ్చును. మీ ఆర్డినెన్సులంటే ఎవరికి భయంలేదు. ఈ ఇబ్రహీంఖాన్ అనే ఆయన ఒక కాన్ఫిడెన్సు అనే పేపరు పెట్టారు. మీరు ఆయన మీద చర్యలు తీసుకున్న తరువాత ఆ కాన్ఫిడెన్సు అనే కొత్త పేపరు పెట్టారు.

After wiping out 'EVIDENCE' he started a new paper 'CONFIDENCE'.

గవర్నమెంటుకు కాన్ఫిడెన్సు ఎట్లాగు వచ్చిందో. పడిబజార్లో హైదరాబాదు నగర రోడ్డుమీద ఆక్రమించిన స్థలంలో భవనాలు లేచిపోతుంటే యీ భవనంగారు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. భూ ఆక్రమణదారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఒక హెచ్చరిక పేపర్లో పడింది. తరువాత మేము ఆ విషయం యిక్కడ అడుగుతామని బాధ ఉండదా అని ప్రశ్నిస్తున్నాను. మంత్రివర్గంలో పని చేసే విద్యాశాఖా మంత్రిగారు నాకు యీ జాబ్ సాటిస్‌ఫాక్షన్ లేదు. అందువల్ల యీ విద్యాశాఖా నుంచి ట్రాన్స్‌ఫర్ చేయండి అన్నారు.

I am just acting as the Minister for transfers అన్నారు. వారు నాకు మంత్రివర్గంలో యీ శాఖ వద్దు ట్రాన్స్‌ఫర్ చేయండి అని అంటే మిగతా మంత్రులు అడగరా? విద్యాశాఖ మంత్రిగారికి ఉన్న యిబ్బందులే మిగతా మంత్రులకు ఉండవచ్చును. ఇపుడు అధ్యక్షులవారి అనుమతితో ఆంధ్రప్రభ పేపరు తేది 18 జూన్, 1982 తేదీ నాడు ప్రచురితమైన దానిని చదువుతున్నాను. 'విద్యాశాఖ వ్యవస్థలో కొన్ని తీవ్రమైన మార్పులు తీసుకురావాలని తాను యీ శాఖ బాధ్యత స్వీకరించానని కాని అలాంటి మార్పులు తేవడానికి వ్యతిరేకంగా నిరంతరం వత్తిడులు వస్తున్నాయని మార్గం నేను అనుకున్నంత సుముఖంగా లేదని, డొనేషన్స్ వసూలు ఆపు చేయడం కోసము ప్రయివేటు యాజమాన్య సంస్థలో స్వప్రయోజన శక్తులు పెద్ద అవరోధాలుగా తయారయినాయని, మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. కాపిటేషన్స్ వసూలు చేసే సంస్థలపైన ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది అని విద్యాశాఖామంత్రిగారు అన్న విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే ఆయనకు మంత్రివర్గంలో ఉండడం లేకపోతే రాజీనామా యివ్వవచ్చును కదా శాఖ మార్చమని అడగడం ఎందుకని ఆయన సమాధానం చెప్పారు.

(Sri V. Sobhanadreeswara Rao in the chair)

: అందువల్ల ఈ ఆవకతవకలు చేసేవారు మీ పార్టీలోనే వున్నారు. వారే మంత్రులను ఏమీ పని చేయకుండా చేస్తున్నారు. అలా వారు పని చేయనీయడంలేదని చెప్పినపుడు అందువల్ల పని చేయలేక పోతున్నానని మంత్రిగారు చెప్పినపుడు ముఖ్యమంత్రిగారు

ఆయనను పార్టుచేసి వుంచవలసింది. అలాకాకుండా మంత్రిగారు అన్నమాటలకు ముఖ్య మంత్రిగారు ఏమన్నారంటే విద్యాశాఖామంత్రి 'లూజ్' ఉన్నారు. మామూలుగా యిద్దరికీ లూజ్ వున్నట్లు వుంది. లేకపోతే మంత్రివర్గంలో మంత్రిని పట్టుకొని ఈ మాట అనడం మంచిదా ? ఆ మంత్రిని ప్రొటెక్ట్ చేయడం ముఖ్యమంత్రిగారి బాధ్యత కాదా ? కేబినెట్‌లో బాధ్యతగల మంత్రులు పూందాగా ప్రవర్తించవలసిన అవసరం లేదా ? మరొక మంత్రి ముఖ్యమంత్రిని తోలు తీస్తానని అన్నపుడు ఈ సభలో మంత్రి గారిని అడిగితే నేను ప్రాంప్ట్‌గా తోలు తీస్తానని అనలేదు మెంకేగో తీస్తాను అన్నాను అన్నారు.

That means the Chief Minister has no respect among their own partymen, among their own Ministers and legislatois.

అనే విషయం స్పష్టం కావడం లేదా ? తరువాత ప్రభాకరరావుగారు వీకర్ సెక్షన్సు గురించి మాట్లాడుతున్నారు 1982 మేలో పార్లమెంటుకు సమర్పించిన రిపోర్టులో షెడ్యూల్ ట్రయిబ్స్, షెడ్యూల్డ్ కాస్టు వుమెన్ గురించి చెప్పుకుంటే మొదట అగ్రస్థానం సౌత్ ఇండియాలో ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. అంటే ఆంధ్రప్రదేశ్‌లో 19, కర్నాటకలో 8, కేరళలో 8 తమిళనాడులో 6.

The number of S. T, women molested in Andhra Pradesh - 7

మిగతా రాష్ట్రాల వారితో చూస్తే మీ పరిపాలనలోనే జూలై 3 న యూనియన్ హోమ్ మినిష్టరు యిచ్చిన ప్రకారం బలహీన వర్గాలు అయిన ఎస్. సి. ఎస్. టి. పైన ఎలాంటి దౌర్జన్య చర్యలు జరిగేయో తమద్వారా ఆర్థికమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇకపోతే ఢిల్లీకి ఎవరినీ వెళ్లవద్దని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు.

But in spite of repeated warnings many Ministers are going Delhi.

ఢిల్లీకి వెళ్ళినవారితో ఏ. పి. గస్టు హవుస్ ఖాళీ లేకపోవడం అశోకా హోటళ్ళు లాంటి హోటళ్ళలో కూడా మన వాళ్ళతో పూర్తి అయిపోతే తరువాత మన ముఖ్య మంత్రిగారు సర్క్యులర్ యిస్యూచేసి ఢిల్లీలో హోటళ్ళలో దిగవద్దని అన్నారు. ఎందు కంటే యీ వ్యవహారం అంతే అందరికీ తెలిసిపోతుందని వారి భయం. తరువాత మన మంత్రులకు ఉన్న పార్లమెంటరీ సెక్రటరీ పోస్టులు అనవసరం, వేస్ట్ అని యిక్కడ అందరికీ తెలుసు. ఆ పార్లమెంటరీ సెక్రటరీల ముఖారవిందాలైనా యిక్కడ ఎపుడూ కనపడ్డంలేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని అడిగితే వారు ఉండవలసి ఉంది కాబట్టి పెట్టాము అంటున్నారు. ఇదేనా ప్రభుత్వంలో పొదుపు చేసే విధానం. ఈ పార్ల

మెంటీ సెక్రటరీ పోస్టులు waste. You try to utilise them for some other purpose.

ఇక మూడు డెవలప్‌మెంటు బోర్డులకున్న చైర్మన్లకు కూడా అనవసరమే. ఎం.పి.కంటే వారికి ఏమీ డబ్బు యివ్వలేదు. వారికి నిధులు లేవు. విధులు లేవు. వారికి కారు, ఫోన్, పాస్, కాపు తప్పితే వేరే పనులు లేవు విధులు లేవు. దీని పొదుపు అంటారా? మంత్రులే కాపిటేషన్ ఫీజు రద్దుకు వ్యతిరేకం అని కేశవరావుగారు స్టేటుమెంటు చేసినా మంత్రులే ఒకసారి అవకాశం యివ్వు గణనాథా, కాలేజి పెట్టుకుంటాము గణనాథా, కలెక్షన్సు చేసుకుంటాము గణనాథా అని అంటున్నారు.

Number of Ministers in our Cabinet, directly or indirectly are associated with the donation colleges, right from Vakadu to Srikakulam.

అట్లా కాదు యీ డొనేషన్స్ వసూలు చేయడంలేదు, కాలేజీలు సక్రమంగా ఎక్కౌంట్లు చూపుతున్నాయి, గవర్నమెంటువారు లెక్కలు తణిఖీ చేస్తున్నారు. ప్రభుత్వం పెట్టిన నారమ్స్ ప్రకారంగా అవి నడుస్తున్నాయని గుండెమీద చేయివేసుకొని ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పగలరా? కాలేజీలవారు వసూలు చేసే కలెక్షన్స్ సరిగా చూపుతున్నారా? అట్లా జరగకుండా కలెక్షన్స్ ఎలక్షన్సు కోసమని ఉపయోగిస్తారని అందరికీ తెలుసు. అందువల్ల యీ ప్రభుత్వాన్ని ఏ కోణంలో చూసినా కుంభకోణమే. మంచి ఏమైనా చేసారేమో చూద్దామన్నా ఎక్కడా కనపడడంలేదు, ఏ విషయం అయినా ప్రభుత్వాన్ని అడిగినప్పుడు తీవ్రమైన ఆరోపణలు చేసినపుడు దానిమీద విచారణ జరిపిస్తాము అంటున్నారు. విచారణ జరిపించడానికి మీకన్నా మాకు అత్రుతగా ఉంది అంటున్నారు. కాని ఏ విషయం పైన అయినా విచారణ జరుగుతున్నదా? ఆ విచారణ జరిపిన అంశాలు శాసన సభలో చెప్పవలసిన బాధ్యత, ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను.

Why should we sanction money to you for this irresponsible behaviour.

అంబేద్కర్ జయంతినాడు లాఠీచార్జీ జరిగితే 1982 జాన్యువరి 26వ తేదీన హరిజనులు దామోదరం సంజీవయ్యగారి విగ్రహం దగ్గరనుంచి వస్తున్నపుడు లాఠీచార్జీ జరిగితే దానిమీద విచారణ జరుపుతామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రవేరులో ఫైరింగ్ జరిగితే విచారణ చేస్తామన్నారు. ఏతేశ్వరంలో కుంభకోణం జరిగితే ఎ.సి.బి. ఎంక్వయిరీ వేసామన్నారు. నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్‌లో మొత్తం డబ్బు దోచుకుంటే

అది విచారణలో ఉంది అన్నారు. సోమశిల ప్రాజెక్టు క్రాక్ ఇస్తే దానిమీద, శ్రీశైలంలో బ్రీచ్ మీద, తెలుగుదేశం మహాసభలో దుర్వినియోగం జరిగినప్పుడు వాటిమీద విచారణ చేస్తామన్నారు. అదె కూడా లేదు. డ్రిల్ బిట్స్ స్కాండిల్‌లో 1-45 లక్షల రూపాయలు పని పబ్లిక్ టెండర్స్ లేకుండా స్మాల్ ఇండస్ట్రీస్ అగ్జిలరీ యిండస్ట్రీస్ లేకపోయినా వారికి అప్పజెప్పారు. పాము తినే స్వాములకు పచ్చగడ్డి దొరికినట్లు తినడం లెక్క అన్నట్లు సింగరేణిలో తినేశారు దానిమీద కూడా విచారణ జరిపిస్తామన్నారు మేము గట్టిగా ముఖ్యమంత్రిగారిని అడిగితే వెంకయ్యనాయుడు దుడుకు, తొందర మనిషి, నేను అటువంటివాడిని కాదు నిదానంగా నిండుకుండలాగా పనిచేస్తూ ఉంటాను అంటారు ముఖ్య మంత్రిగారు. అది నిజమే. ఎందుకంటే పాముకు అలవాటు ఏమిటంటే కోడిగ్రుడ్డు అం అది బయటకు వినపడకుండా మింగకుండా ఒక్కసారే తినివేస్తుంది. ఆ విధంగానే యీ ప్రభుత్వం నడుస్తున్నది. జరుగుతున్న సంఘటనలుగురించి ఏమీ విచారం లేకుండా యిక్కడ మంత్రులు కనపడుతున్నారు.

They said they inform the House, about the cement scandal But they have not informed.

తరువాత నాగేశ్వరరావు విషయంలో కౌంటర్ వేయడం ఎందుకు ఫైల్ అయినా రని అంటే అది ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. క్వొశ్చన్ పేపర్స్ ఎందుకు వెల్లడి అవుతున్నాయో విచారణ చేస్తామన్నారు. అల్లాగే టెక్స్ట్ బుక్కులలో ఎందుకు తప్పులు వస్తున్నాయో విచారణ చేయిస్తామన్నారు. ఏమీ కూడా విచారణ జరపలేదు. ఏమీ పట్టించుకోవడం లేదు.

పవిత్రన్‌కు, ప్రభాకరరెడ్డిగారికి వివాదం జరిగితే, ఎంక్వయిరీకి వేశాము అన్నారు ముఖ్యమంత్రిగారు, ఇది కంటిన్యుయస్ గవర్నమెంటు, ఆ ఎంక్వయిరీ ఫైండింగ్స్ హౌస్‌కు ప్రెజెంట్ చెయ్యవలసి వుంది. ఆ విధంగా చేశారా? కనీసమైన ప్రసక్తి కూడా దాని గురించి వారు చెయ్యలేదు, సరే, యీ విచారణ కమిటీలను, సంచ ర్యాలను, సంఘటనలను పట్టించుకోవడానికయినా ఒక విచారణ కమిటీని వేస్తారేమో నంటే-దాని సంగతి కూడా పట్టించుకునే నాథుడే మనకు కనబడటం లేదు. కనీసం శాసనసభ జరగనప్పుడు, ప్రభుత్వ వ్యవస్థను సక్రమంగా నడిపించడం కొరకు, అధి కార్లలో కదలిక తేవడం కొరకు మన పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం, పార్ల మెంటులో పెట్టుకున్నట్లుగా పెట్టిన కన్సల్టేటివ్ కమిటీస్ ఏవైతే వున్నాయో-ఆ కన్ సల్టేటివ్ కమిటీస్ కనీసం ఒక్కసారయినా, మీరు ఆర్థికమంత్రిగా అయిన తరువాత, ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక్కసారయినా కలవలేదనే విషయం మీకు తెలుసా? అని నేను అడుగుతున్నాను. కన్సల్టేటివ్ కమిటీస్‌ను కనీసం ఫంక్షన్ చెయ్యాలనే విషయం మీ దృష్టిలోనైనా వున్నదా? అని నేను అడుగుతున్నాను, పార్ల

మెంటరీ ఇన్‌స్టిట్యూషన్స్ యెడల మీరు చూపిస్తున్న గౌరవం ఎటువంటిదో దీనినిబట్టి అర్థమవుతున్నదని నేను మనవిజేస్తున్నాను. ఇదేనా మీకు కన్సల్‌టేటివ్ కమిటీస్ వ్యవస్థపై వున్న నమ్మకం? అని నేనడుగుతున్నాను. పార్లమెంటులో కన్సల్‌టేటివ్ కమిటీస్ పనిచేస్తున్న తీరు-మంత్రులను, అధికారులను వారు పిలిపించి వివరాలు తెప్పించు కునే తీరు మీరు పరిశీలించడం లేదా? ఎందుకని-యిటువంటిపద్ధతి, శాసనసభలో వుండేది. దాని గొంతు కోస్తున్నారు? చెన్నారెడ్డిగారి హయాంనుండి ఆ పద్ధతి మూల పడింది, దానిని గురించి ఎందుకని పట్టించుకోరు? అని అడిగితే-గవర్నమెంటు నడుస్తున్నదట- నడుస్తున్న యీ గవర్నమెంటును చూడండి-అయ్యా, చెన్నారెడ్డి గవర్నమెంటు టేకింగ్ గవర్నమెంట్, అంజయ్య గవర్నమెంట్ టాకింగ్ గవర్నమెంట్, ఇది వాకింగ్ గవర్నమెంట్ అన్నాడు మొన్ననొకాయన. ఇది వాకింగ్ గవర్నమెంట్? ఎప్పుడు నడుస్తుంది? నిద్రలో, ఇది నిద్రలో నడిచే గవర్నమెంటు, నిద్రలో నడిచినప్పుడు ఏమి జరుగుతుందో మనకు తెలుసు గదా, మనిషి పోతాడు, వస్తాడు, రాముడు అద్దంకి పోనూపోయ్యాడు, రానూ వొచ్చాడు-అని మనకోసామెత వుంది. గురువుగారూ, గురువుగారి భార్య రాత్రిపూట మాట్లాడుకుంటూ - ఉదయాన్నే రాముణ్ణి అద్దంకి పంపించాలను కున్నారు, ఏదో పని మీద, రాముడికి మధ్యలో మెలకువ వొచ్చి అది విన్నాడు, ఆహా బలే ఛాన్సు దొరికిందనుకుని వెంటనే ఆ రాత్రికి రాత్రి అద్దంకి వెళ్ళొచ్చి పడుకున్నాడు, ఉదయాన్నే గురువుగారి భార్య రాముణ్ణి లేపి - ఒరే గురువుగారు నిన్ను రాత్రి అద్దంకి పొమ్మన్నారు. త్వరగా లే, అంటే - బలే దానివేనమ్మా, ఇంక అద్దంకి పోవడం ఎందుకు అన్నాట్ట ఏమయ్యా - అని అడిగితే - నేను రాత్రే పోయొచ్చా గదా - అన్నాట్ట ఎందుకు పోయావు, నాయనా - అని అడిగితే, గురువుగారూ, మీరూ రాత్రి మాట్లాడు కోవడం విన్నాను - అద్దంకి పోయిరావాలి గదా, పోయి వొచ్చాను - అన్నాట్ట. అంటే, ఎందుకు పోవాలో విషయం తెలియకుండా పోయివచ్చిన శిష్యుడిలాగా యీ ప్రభుత్వం కూడా నడుస్తున్నది. నిదానంగా ముఖ్యమంత్రి గారి అడుగుల్లాగా నడుస్తున్నది. అందులో అనుమానమేమి లేదు.

ఇంక, నాగార్జున ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ గురించి బడ్జెట్‌లో ప్రస్తావించారా? దాని గురించి తీసుకున్న చర్యల గురించి మాట్లాడారా? స్టీల్ ప్లాంట్ ప్రోగ్రెస్ గురించి మీరు చర్చించారా? దాని ప్రోగ్రెస్ సందర్భంలో వస్తున్న అవరోధాల గురించి ఏమైనా యిందులో చెప్పారా? డిస్‌ప్లేస్డ్ పర్సన్స్, తెలుగు మాట్లాడే వారికి, స్థానికులకు ఉద్యోగాలు కల్పించడంలో మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? మీ ప్రభుత్వం అవలంబించేవైఖరి ఏమిటి? వంశధార ప్రాజెక్టు విషయంలో? పోలవరం ప్రాజెక్టు విషయంలో సెంట్రల్ వాటర్‌అండ్ పవర్ కమిషన్ క్లియరెన్స్ యివ్వకుండానే మీ ముఖ్యమంత్రి పోయి శంకుస్థాపన చేస్తే - ఏమయ్యా, మీకు కనీసం పౌరుషం రావాలని కూడా అని పించలేదా? ఆ పెద్ద మనిషి, పాపం పోతూ పోతూ శంకుస్థాపన చేసిపోయాడు, కనీసం

అదన్నా గౌరవిద్దాం, దానికి క్లియరెన్స్ తీసుకువిద్దాం అనే విషయంలో యింటరెస్టు తీసుకోవలసిన బాధ్యత మీ పై లేదా ? అని నేను అడుగుతున్నాను. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ లైనింగ్ చేసే అవసరాన్ని గురించి శాసన సభ్యులందరూ కూడా మొత్తు కుంటే కూడా, నీళ్ళు ఆఖరిబ్లాకు వరకూ పోకుండా 11వ బ్లాకువద్దనే ఆగిపోతుంటే, రైతాంగం బాధపడుతుంటే, టెయిలెండ్ ఫార్మర్స్ ఇబ్బందులు మీ దృష్టికి వస్తే, ఆ రైతాంగానికి మీరు తగిన చర్యలు తీసుకున్నారా ? దానికి సంబంధించి ఏమి ఎలాట్‌మెంట్ చేశారని నేను అడుగుతున్నాను.

అదేవిధంగా, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. మైనర్ ఇరిగేషన్ మినిస్టర్ చంద్రబాబునాయుడు గారు. ఆయనను మైనారిటీ తీం మేకర్ అయ్యారనుకుంటాను, ఆయనను మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌గా వుంచారు, ఆంధ్రప్రదేశ్‌లో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు మీరు చేసిన కేటాయింపు ఎంత 7 కోట్ల 30 లక్షలు. దీనిలో జీతభత్యాలకు పోయేది 4 కోట్లు. మిగిలిన మూడున్నర కోట్లతో మీరు ఆంధ్రప్రదేశ్‌లో మైనర్ ఇరిగేషన్ శాఖను సమర్థవంతంగా నిర్వహించ గలమనుకుంటున్నారంటే దానికేమి చెప్పమంటారు ? వెనుకబడిన ప్రాంతాలలో, ప్రాజెక్టుకు అవకాశం లేని ప్రాంతాలలో – లేదా, నాగార్జునసాగరో, వంశధారో, పోలవరమో, జూరాల వంటి ప్రాజెక్టు లేని ప్రాంతాలలో రైతాంగానికి, వెనుకబడిన వర్గాలకు ఏకైక ఆధారం, ఏకైక ఆశాజ్యోతి అయిన యీ మైనర్ ఇరిగేషన్ పట్ల ఎందుకని మీ ప్రభుత్వం యింత చిన్నచూపు చూస్తున్నది ? రైతాంగంపట్ల వెనుకబడిన ప్రాంతాలపట్ల వెనుకబడిన వర్గాల పట్ల మీకున్న అభిమానానికి యిదొక తార్కాణమని నేను చెబుతున్నాను, దాస్ గారు మైనర్ ఇరిగేషన్ శాఖామంత్రిగావుండగా - 58 కోట్ల రూ॥లు వరల్డ్‌బ్యాంకు ఎయిడ్ తేవడం కొరకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. వరల్డ్ బ్యాంక్ వారు - మాకు అనుగుణంగా స్కీమ్సు ఫార్ములేట్ చేసి యివ్వండయ్యా అంటే – ఆ కనీస కార్యక్రమాన్ని మీ ప్రభుత్వం యింతవరకూ చెయ్య లేదు, వరల్డ్‌బ్యాంక్ నుంచి 58 కోట్ల రూ॥ల వరకు పొందడంలో మీరు ఘోరంగా విఫల మయ్యారు. ఆ లోన్ వస్తే వెనుకబడిన ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ అనేకం చేపట్టడానికి అవకాశం వుండేదిగదా. వెనుకబడిన ప్రాంతాలకు యివి చాలా ముఖ్యమైన, ఆధారం ఈ స్కీమ్సు గురించి కనీసం ఆలోచించే పరిస్థితి కూడా మీలో లేదు.

ఆ తరువాత-ఎన్.ఆర్.ఇ.పిసి గురించి, దీని క్రింద మీరు తెచ్చిన గ్రాంటు ఎంత? మిగతా రాష్ట్రాలకు, మనకు వచ్చిన గ్రాంటు ఎంతో ఒకసారి చూడండి. ఆ మధ్య నేనొకసారి చూశాను. 'మీరు గత సంవత్సరం పెట్టిన ఖర్చు వివరాలు యింత వరకూ పంపించలేదు, కాబట్టి, మీకు మేము ఎన్.ఆర్.ఇ.పి. ఫండ్సు కొత్తగా రిలీజ్ చెయ్యడం లేదు. అని-కేంద్రప్రభుత్వం మన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామాత్యులకు

ఒక ఉత్తరం వ్రాసింది. అంటే-వాళ్ళు మనల్ని అడగాలా? అందులో మన బాధ్యత లేదా? మన ఇంటరెస్టు లేదా? ఢిల్లీకి వెళ్ళి, లాబీ చేసి, ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, ఎన్.ఆర్.ఇ.పి ఫండ్సు శాంక్షన్ చేయించుకోవలసిన అవసరం లేదా? మీరు చక్కగా నిద్రపోతున్నారు. ఇదేనా మీ నడక?

౩౦, డ్రింకింగ్ వాటర్ విషయం. రాష్ట్రంలో యీ నెల రోజులలో వర్షాలు పడ్డాయి; అంతకు ముందు వరకూ ప్రతి ప్రాంతంలో, ప్రతి నియోజక వర్గంలో డ్రింకింగ్ వాటర్ ఒక జటిలమైన సమస్య అయి ఇబ్బందిపడుతూవుంటే, మంచి నీళ్ళు దొరకక ప్రజలు ఇబ్బంది పడుతూ వుంటే-కేంద్రప్రభుత్వంలో వున్న మంత్రులు రంగుల టి.వి. కావాలా: లేక సినిమాల్లో ముద్దులు పెట్టాలా, కౌగిలింతలు పెట్టాలా-అని వాళ్ళ గొడవలో వాళ్లుంటే - వీరేమో నాకు మంత్రి వర్గంలో స్థానం వుందా; నీకు మంత్రివర్గంలో స్థానం వుందా? అని, రేపు రాబోయే దానిలో నేనువుంటానా, వుండనా? రేపు వుంటానా, వూడతానా? ఇదే వరస. ప్రొద్దున్న లేచిన దగ్గర నుంచి మన మంత్రులు ఫైల్సు చూడడం లేదు. ప్రతి ఒక్కరూ చెయ్యి చూసుకుంటున్నారు. వుంటానా? వూడతానా? అసలాయన పైకి చూస్తున్నాడు, నేను వుంటానా, వూడతానా? అని అయన ఆశరీరవాణి ఎప్పుడు ఏం పలుకుతుందోనని, పాపం ఆయన బాధ ఆయనది. ఇంక ఇటువంటప్పుడు మంత్రులు ఫైల్సు చూసే పరిస్థితి ఏవిధంగా వుందో నాకు అర్థం కావడం లేదు.

ఇంక డ్రింకింగ్ వాటర్ విషయంలో ఇప్పుడు కొంచెం ఎలాట్‌మెంటు ప్రభాకర రావుగారు చేశారు. ఈ ప్రయారిటి గమనించినందుకు నేను ప్రభాకరరావుగారిని అభినందిస్తున్నాను. డ్రింకింగ్ వాటర్‌కి, వీకర్ సెక్షన్స్ హౌసింగుకు సంబంధించి ప్రయారిటీస్ గమనించినందుకు వారిని అభినందిస్తున్నాను. ఐతే, దీని వెనుక వున్న వుద్దేశం కూడా నాకు తెలుసు. మార్చిలో ఎలక్షన్సు జరగనున్నవి. ఆ ఎలక్షన్సులో ప్రజల దగ్గరకు పోయినప్పుడు- అయ్యా రాత్రిపూట చంద్రుడు, పగటిపూట సూర్యుడు వుండే దానికి వీలుగా వుండే ఇళ్లు వెయ్యి రూపాయలతో కట్టించాము. అని కనీసం చెప్పుకోడానికి ఏదో ఒకటి వుండాలి కాబట్టి, వీటికి ఈ కేటాయింపు చేశారు. కాని, మీ వుద్దేశం ఏదైనప్పటికి, కేటాయింపు చేశారు. ఐతే వెయ్యి రూపాయలతో సక్రమ ఇల్లు వస్తుందనే నమ్మకం మీకు వుందా, ఆర్థిక శాఖామాత్యా అని నేను వారిని అడుగు తున్నాను. వారు కూడా తుఫానులో పని చేశారు గదా. వారు కూడా ఆ కార్యక్రమాలలో పాల్గొన్నారు గదా. మీకు తెలుసు, ఈ స్కీమ్సు ఇప్పటివరకూ అనేక నియోజక వర్గాలలో పూర్తి కాలేదు. ఈ స్కీమ్సు యింకా ప్రారంభ కూడా కాలేదు, ఈ స్కీమ్సుపై మీరు చేసిన ఎక్స్‌పెండిచర్ ఏమిటో చెప్పమని నేను అడుగుతున్నాను. హడ్కో నుంచి రుణం తీసుకోవడం విషయంలోగాని, ఇతర ఫైనాన్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి

రుణం తీసుకోవడం విషయంలోగాని మీరు అనుసరించిన వైఖరి ఏమిటి? అని నేను అడుగుతున్నాను. మీరు శాసన సభ్యులను పూర్తిగా నెగ్లెక్ట్ చేశారు. మొన్న పంపించారు, శాసనసభ్యులను సంప్రదించమని, రెడీ అయిన స్కీమ్సు శాసనసభ్యులతో సంప్రదించడం కొరకు వెనక్కు వచ్చాయి. చాలా జిల్లాలలో ఈ హౌసింగు ప్రోగ్రాం వెనకబడి పోయింది.

ఇంక పవర్ రైతాంగానికి పవర్ సప్లయి చెయ్యడం, మీరు కూడా దానిలో సభ్యులు నేను కూడా సభ్యుడిని. ఈ పవర్ కమిటీ గురించి గొడవచేసి, ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి, నేను అనేకసార్లు ముఖ్యమంత్రిగారికి గుర్తు చేసిన తరువాత ఆ మధ్య ఒకసారి పిలిచారు. శాసన సభ సమావేశం కానుంది ఏదైనా చెప్పవలసి వస్తుందని 'ఒక కమిటీని వేసి నిర్ణయిస్తాను' అని చెప్పిన తరువాత, ఇంక ఆ కమిటీ సంగతి అంతేనా? అంతటితో దాని విషయం ఆఖరేనా? ఆ విషయంలో మీకు సీరియస్‌నెస్ వుందా? అంతటితో అది క్లోజేనా? ఎందుకని పిలవరు అని నేను అడుగుతున్నాను.

ఇంక, ఎస్.ఆర్.ఇ.పి. కన్సల్టేటివ్ కమిటీ సమావేశం ఎనిమిదిసార్లు పోస్టుపోన్ చేసి, మొన్న ఒకసారి పిలిచారు. ఈ పరిస్థితిలో యీ ప్రభుత్వం సక్రమంగా నడుస్తున్నదని మనం ఎట్లా అనుకోవాలి? ఇంక, '74 నుంచి 82 వరకు 464 స్లమ్స్ తొలగించారట, అంటే-మెరుగుపరచారట. ఇంకా 923 స్లమ్స్ వున్నాయని మన ఆర్థిక శాఖామాత్యులు ఒప్పుకున్నారు. 923 స్లమ్స్ వున్న మన ఆంధ్రప్రదేశ్‌లో దీనికి వారు కేటాయించిన మొత్తం ఎంత? 4.72 కోట్లు, అంటే కోటి 42 లక్షలు ఎక్స్‌ట్రా ఇచ్చాము-అంటున్నారు. కోటి 42 లక్షలు దేనికి పనికి వస్తుంది? అని నేను అడుగుతున్నాను. మీ ముఖ్యమంత్రిగారు నాగార్జునసాగర్‌ను నందన సుందరవనం చెయ్యడానికి నాగార్జునసాగర్‌తో ఆయనకున్న ప్రత్యేకమైన అనుబంధం కోసం 5 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. నాగార్జునసాగర్ సుందర నందనవనం చెయ్యడానికి 5 కోట్లు. ఆంధ్రప్రదేశ్‌లో పీడిత ప్రజానీకం - హరిజన, గిరిజన, కార్మిక, కర్షక పీడిత, బలహీన వర్గాలు నివశించే స్లమ్స్‌లో వారి పరిస్థితి మెరుగుపరచడం కొరకు మీరు కేటాయించిన, ఎక్స్‌ట్రా యిచ్చిన ఎమౌంట్ 1.42 కోట్లు. నందన వనాలపై ఒక దృష్టి మురికికూపాలపై మరొక దృష్టా? అని నేను అడుగుతున్నాను. ఇకపోతే, 140 స్లమ్స్‌లో రెండు లక్షల ప్రజానీకాన్ని యీ సంవత్సరం మెరుగుపర్చటానికి ప్రయత్నిస్తున్నారట ఇది వారి టార్గెట్. వారి లెక్క ప్రకారం ఇంకా 11 లక్షల 50 వేలమంది ఆ ప్రకారం వున్నారు, మా లెక్క ప్రకారం 20 లక్షలు దాటవచ్చు. దీనిలో రెండు లక్షలు యీ సంవత్సరం బాగుచేస్తారట ఇదట వీరి ప్లాన్, డ్రింకింగ్ వాటర్, హౌసింగ్, స్లమ్స్ క్లియరెన్స్ - యిదే విధంగా సబ్సిడీతో, సామాన్య ప్రజలకు కావలసిన నిత్య జీవితావసర వస్తువుల పంపిణీకి టాప్ ప్రయారిటీ యివ్వవలసింది పోయి, మిగతా కార్య

క్రమాలకు ప్రయారిటీ యిచ్చి, ప్లాన్ ఔట్‌లె 40 కోట్లు ఇంక్రీజ్ చేశామని ఆర్థికమంత్రి గారు ఘనంగా చెబుతున్నారు కాని, డిఫిసిట్ 36.32 కోట్లు, అంటే వీరు ఇంక్రీజ్ చేసింది ఏమీ లేదన్నమాట. కేవలం డెఫిసిట్ చూపించి, ఇంక్రీజ్ అంటున్నారు, రేపు మళ్ళీ దీనిని డైరెక్టుగానో, ఇన్‌డైరెక్టుగానో ప్రజలపై పన్నులు వేసి, గోతులు త్రవ్వి లాక్కోవడం కొరకు చేస్తున్న ప్రయత్నం తప్ప యిది ఇంక్రీజ్ కాదని నేను మనవి జేస్తున్నాను.

చివరిగా, ఒక విషయం చెబుతాను. లా అండ్ ఆర్డర్ పరిస్థితి మెరుగుపరుస్తా మంటున్నారు. తాము కూడా యీ విషయంలో చాలా సీరియస్‌గాను, సిన్సియర్‌గా వున్నామంటున్నారు ముఖ్యమంత్రిగారు, అయితే, యీ పరిస్థితి ఏ విధంగా వుందో ఒక సారి చూడండి గత సంవత్సరం రేప్స్ - లెక్కలోకి వచ్చినవి - 168 అయితే, యీ అయిదు నెలల్లో 124 జరిగినవి. ఇది గవర్నమెంటు ఇచ్చిన లెక్కే. కిడ్నాపింగ్ కేసెస్, గత సంవత్సరం 280 అయితే, యీ అయిదు నెలల్లో 150. నేరం పెరిగిందా, తరుగుతున్నదా? కల్‌ప్రిట్స్‌ను పట్టుకున్నామని మినిష్టర్‌గారు టి.వి.లో చెబుతుంటే మరొక ప్రక్క దొంగతనాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి సభలో దొంగల పేర్లు కూడా చెప్పలేక పోయాడు. కమీషనర్ ముఖ్యమంత్రిని కూడా ఖాతరు చెయ్యకుండా పత్రికా విలేఖరుల సమావేశం పిలిచి పరిటాల రవిని అరెస్టు చేసింది చెబుతున్నాడు సభపట్ల ప్రభుత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల యీ ప్రభుత్వానికి, అధికారులకు వున్న గౌరవమేంటో గమనించవలసి నేను మనవిజేస్తున్నాను.

దొంగతనాల రికవరీస్ చాల పూర్‌గా వుంది. 17848 జరిగితే ఇప్పుడు లెక్క 8063 చూపించారు 4 దొంగతనాల్లో పోలీసులు ఇన్‌వాల్వ్ అయినారు 2 మర్డర్స్‌లో, ఒక రైటింగ్ కేసులో, 3 రేప్‌లలో పోలీసులు ఇన్‌వాల్వ్ అయినారు. పోలీసులు బాధ్యతారహితముగా ఇంతగా దిగజారి ప్రవర్తిస్తున్నారు? మంచినీటి విషయం ఎన్.ఆర్.ఇ.పి. పరిపాలన కార్యక్రమంతా నిర్వహించడములో అన్ని విషయాలలోను ఘోరముగా విఫలం అయింది. ముఖ్యమంత్రి తోలు ఒలిచాను అని ఆయన క్రింద పని చేస్తున్న మంత్రులే అనడం, ఒక మంత్రి అంటే ఇంకొక మంత్రికి గౌరవం లేదు, అసలు ప్రభుత్వము అనేది వుందా అనేటంతగా వుంటున్నది ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకొన్నారు. విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్‌లో, కార్మిక సంఘాల ఎన్నికలలో వారి పార్టీ ఏమైపోయింది? ఓడిపోయారు. రాయలసీమ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాలలో మంత్రులు సపోర్టు చేసిన అభ్యర్థులే ఓడిపోయారు. ప్రజలకు వారిపైన విశ్వాసము పోయింది. ముఖ్యమంత్రిగారు తన సహచర మంత్రులను కలిపి వుంచగలరనే విశ్వాసము లేదు. ఇక ఎంతమాత్రము ఆలస్యము చేయక ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని శాసనసభను రద్దు చేయించి ఎన్నికలకు సిద్ధము కావాలని మనవి 11.00 a.m.

చేస్తున్నాను. ప్రజల తీర్పుకు సిద్ధము కండి. తరువాత ముఖ్యమంత్రి ఎవరో ఆలో చించుకొందాము. శాసనసభను రద్దు చేయడానికి అధికారపక్షము సిద్ధము కాకపోతే ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి ఎన్నికలు పెట్టి ప్రజలలో విశ్వాసము కల్గించాలని రాష్ట్ర పతికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రపతి అటువంటి విజ్ఞప్తిని మన్నిస్తారనే నమ్మకము నాకు లేదు.

I am speaking on behalf of the people that they have lost the confidence in the Government. The only solution is you should hold fresh elections.

తరువాత కొత్త ముఖ్యమంత్రి వస్తే బాగుంటుంది. తప్ప ప్రజల విశ్వాసమ పొందని, ప్రజలచేత ఎన్నుకోబడని ఈ ముఖ్యమంత్రిగారు, వారి మంత్రివర్గం ఇక అధికారములో కొనసాగే అవకాశం లేదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. శ్రీనివాసరావు : అధ్యక్షా, బడ్జెటులో చెప్పిన ప్రయారిటీస్ పేద ప్రజానీకము అభివృద్ధికి ఖచ్చితముగా ఉపయోగపడే విధంగా వుంది. స్టేటు లెవెల్‌లో కూడా ఒక అగ్రికల్చరల్ ప్రైస్ కమీషన్‌ని ఏర్పాటుచేసి సెంట్రల్ అగ్రికల్చరల్ ప్రైస్ కమీషన్ తీసుకొనని ఉత్పత్తులకు సరియైన ధరలను యిచ్చే ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో మేలు చేకూర్చినట్లు అవుతుంది. పారిశ్రామికవేత్త ఉత్పత్తి చేసిన ఎన్నో వస్తువుల మీద కేంద్రప్రభుత్వంతో మాట్లాడి అదుపు పెడితే ఇక్కడి ప్రజలకు ఎంతో ఉపయోగము వుంటుంది.

ఎరువుల ధరలను తగ్గించే చర్యలు తీసుకొని రైతులకు ఉపయోగపడేవిధంగా చేయవలసిన అవసరం వుంటుంది. మినిమమ్ వేజెస్ ఏర్పాటు చేశారు. కాని వ్యవసాయ శాఖలో అవి అమలు అవడం లేదు. అవి సక్రమముగా అమలుచేసే ప్రయత్నం చేస్తే కూలివారికి ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. మనకు నిధులు కావాలని అడుగు తున్నాము. వనరులను పెంచుకొనే విధానముగురించి, వాటిని సద్వినియోగము చేసే దాన్నిగురించి పరిశీలించడానికి కొన్ని సూచనలు చేస్తాను. దుబారా ఖర్చు అయ్యేవాటిని పరిశీలించి దుబారాను తగ్గించటానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. అర్బన్ ఏరియాస్ లోను, రూరల్ ఏరియాస్‌లోను జరిగే లాండ్ రిజిస్ట్రేషన్స్‌లో అండర్‌వాల్యుయేషన్ బాగా జరుగుతున్నది. 10 సంవత్సరాల క్రితము నిర్ణయించిన రేట్లను మార్చి మార్కెట్ వాల్యూప్రకారం రిజిస్ట్రేషన్స్ జరిపిస్తే మనకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశ వుంటుంది. పేపరు మిల్స్‌కి వెదురును చాల తక్కువ ధరకు యిస్తున్నారు. దా రేటును పెంచాలి. కమర్షియల్‌టాక్స్, మార్కెటులో జీరో బిజినెసు ఎక్కువగా జరుగు తున్నది. వేరుసెనగ గాని, ధాన్యముగాని మార్కెటుతోకి రాకుండానే బయట అమ్మ

కమిర్షియల్ టాక్స్ కట్టకుండా ఎగవేస్తున్నారు. సేల్సుటాక్సు అసెస్‌మెంట్, వ్యవసాయదాయలు ఉత్పత్తిచేసిన వాటిని వ్యాపారస్థులు వ్రాయించుకొని వాటిని తీసుకొని వారు పరిశ్రమలను పెడుతున్నారు. ఈ శాఖను కట్టుదిట్టము చేస్తే మనకు యింకా రాబడి పెరిగే అవకాశం వుంటుంది. మోటర్ వెహికల్స్ టాక్స్ అప్పరేట్లా సెసుకు పెంచాలి. ట్రాన్స్‌పోర్టు వందలాది మినీ బసులు లైసెన్సులు లేకుండా ఆర్. టి. సి. రూట్స్‌పైన తిరుగుతున్నాయి. ఏ బసు స్టాండ్ దగ్గర చూసినా కన్పిస్తాయి. ట్రాన్స్‌పోర్టు, పోలీసు డిపార్టుమెంట్సుకి కమిషన్స్ యిచ్చి బ్రతుకుతెరువుకు ఉపయోగపడే విధంగా చేసుకొంటున్నారు. వాటిని రెగ్యులరైజ్ చేసి ప్రజలకు ఉపయోగపడేవిధంగా చూడాలి. లారీలలో జనాన్ని తీసుకుపోవడము నేరమని కాకుండా బ్యాన్ చేయవలసిన అవసరం వుంటుంది. ఎక్కువ శిక్ష విధించి రాబడి వచ్చే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వుండగా ఎడ్యుకేషన్ సెస్ విధించి దానిని పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగించాలనే సూచనను ఆర్థికమంత్రిగారు అంగీకరించినా అది ఇంతవరకు అమలులోపెట్టలేదు. దానిని పరిశీలిస్తే కొంత ఉపయోగపడుతుంది. 8 వ ఫైనాన్స్ కమీషన్‌ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మన రాష్ట్రానికి రావలసిన న్యాయమైన వాటా మనకు వచ్చేవిధంగా ప్రభుత్వం కృషిచేసి మన బడ్జెటును పెంచుకొనవలసిన అవసరం వుంది. హౌసింగ్ స్కీముకు 10 కోట్లు ఖర్చుపెట్టారు. ప్రతి బ్లాక్‌లోను 600 యిళ్ల కట్టడానికి నిర్ణయించిన స్కీమును మరొక 10 కోట్లు కేటాయిస్తే రెట్టింపు మందికి యిళ్ళవసతి కల్గించడానికి వీలువుంటుందని మనవిచేస్తున్నాను.

హాస్టల్స్‌లో సీట్లు పెంచడానికి, కొత్త హాస్టల్స్ తెరవటానికి ప్రతి సంవత్సరం కేటాయింపు పెంచడం జరుగుతున్నది కాని ఈ సంవత్సరం జరగలేదు. అదనంగా రెండు మూడు కోట్లు పెంచితే హరిజనులకు, ఇతర వెనుకబడిన వారికి సీట్లు దొరకలేదనే అప్రతిష్ఠ ప్రభుత్వానికి వుండదు. కనుక హాస్టల్స్ తెరవడానికి రెండు మూడు కోట్లు అదనంగా పెంచాలని కోరుతున్నాను. బడ్జెటులో సైక్లోన్ ఫండ్ ప్రొవైడ్ చేయలేదు. సప్లిమెంటరి బడ్జెటులోనైనా ప్రొవైడ్ చేయాలని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెటును సమర్థవంతంగా ఇంప్లిమెంట్ చేయటానికి ఏడ్మినిస్ట్రేటివ్ చర్యలు తీసుకోవాలి. బడ్జెటు ఆమోదించిన వెంటనే ఫండ్స్ రిలీజ్ అయ్యేట్లు ఉండాలి. రిలీజ్ అయిన వెంటనే డిపార్టుమెంట్సుకు అది ఖర్చు చేసే అధికారం ఉండాలి. తిరిగి ఫైనాన్స్ డిపార్టుమెంటు ఎప్రూవ్ చేసిన పిదప ఖర్చు పెట్టే పద్ధతి వుండరాదు. ఒకసారి బడ్జెటు ఎలొకేట్ అయిన తరువాత డిపార్టుమెంటుకు అది ఖర్చు పెట్టుకొనే అధికారం వుండాలి. కేవలం ఫండ్స్ డైవర్టు చేయవలసివస్తేనే ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెళ్ళాలి కాని ఇచ్చిన నిథులను ఖర్చు పెట్టుకోవాలంటే తిరిగి ఫైనాన్స్ డిపార్టుమెంటుకు వెళ్ళాలనే విధానాన్ని తొలగించాలి. ఇండివిడ్యుయల్ రిస్పాన్స్ బిలిటీ ఫర్ ఈచ్ ఆఫీసర్, ఫర్ ఈచ్ స్కీమ్ పెట్టి స్కీమ్స్ త్వరగా అమలు జరిగేట్లు చూడాలి. డిసెంట్రలైజేషన్ ఆఫ్

ఫైనాన్షియల్ పవర్స్ జరగాలి. ఇండ్ల విషయంలో కాని ఇతర సంక్షేమ పథకాల విషయంలో కాని కలెక్టరు అధీనంలో ఫండ్స్ వుంచి ఆయన ఖర్చు పెట్టడానికి అవకాశం వుండాలి కాని ప్రతి ఫండ్ ఫైనాన్స్ డిపార్టుమెంటు రిలీజ్ చేయాలంటే ఆలస్యం అవుతుంది కనుక ఫైనాన్షియల్ పవర్స్ కలెక్టరుకు ఇవ్వాలి కొన్ని దుబారా ఖర్చులున్నాయి. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, ఎసెన్షియల్ కమ్మొడిటీస్ కార్పొరేషన్ అని రెండూ వుండటం అనవసరం. వీటికి ఒక్క కార్పొరేషన్ చాలు. అలాగే ఇంకా చాలా కార్పొరేషన్స్ వున్నాయి. కార్పొరేషన్స్ సంఖ్య తగ్గిస్తే లక్షల రూపాయలు మిగులుతాయి. ఫైనాన్షియల్ డిసిప్లేన్ వుంటేఆదర్శవంతమయిన ప్రభుత్వమనే పేరు వస్తుంది కనుక అటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకట్రామయ్య :- అధ్యక్షా, ఎన్నో సంవత్సరాల నుండి బడ్జెటు ప్రసంగాలు విన్నాము, చూశాము కాని ఈ సంవత్సరం ఆర్థికమంత్రిగారైన శ్రీ కోన ప్రభాకరరావుగారి బడ్జెటు ప్రసంగంలో మెచ్చుకోదగిన విషయాలు వున్నాయి. బీద ప్రజలను ఆదుకొనే, వారి భవిష్యత్తును బాగుపరచే ఎన్నో సమస్యలను వారు తీసుకు వచ్చారు. దీనిని ఎయిట్ పాయింట్స్ ప్రోగ్రాం ఆఫ్ శ్రీ కోన ప్రభాకరరావు అని అనిపిచ్చు, ఆయన బడ్జెటు ప్రసంగంలో ఎయిట్ పాయింట్స్ ప్రోగ్రాం ఇచ్చారు అది మెచ్చుకోవలసిన విషయం, కనుక కొందరు ఆవేశంతో, విమర్శలతో, నిందలతో ఉపన్యాసాలు చేస్తే ప్రయోజనం లేదు. బడ్జెటు సమావేశాన్ని విమర్శల సమావేశంగా చేస్తె ప్రయోజనం లేదు, ప్రజల క్షేమం కోసం వారిని ఆదుకోవడం కోసం, వారి భవిష్యత్తును బాగు చేయడం కోసం అన్ని రంగాలకు సంబంధించి ఎయిట్ పాయింట్స్ ప్రోగ్రామును ప్రవేశపెట్టటం హర్షించవలసిన విషయం, కాని ఎలోకేషన్ చాలా తక్కువగా వుందని చెప్పకతప్పదు, ప్రభుత్వం పునః పరిశీలించి పెంచితే బాగుంటుంది. వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాముకు 20 కోట్ల రూపాయలు ఇచ్చారు, అది చాలదు వీకర్ సెక్షన్స్, హరిజన, గిరిజనులు, మైనారిటీ వర్గం వారు 80 పర్సెంటు మంది వున్నారు. వారికి 20 కోట్లు చాలదు కనుక దానిని పెంచాలని కోరుతున్నాను. హౌసింగ్ ప్రోగ్రామ్ ఇదివరకు కన్ఫ్యూజన్‌గా వుండేది. 400 రూపాయల ఇల్లు, రెండువేల రూపాయల ఇల్లు నాలుగు వేల రూపాయలు ఇల్లు అని వుండేవి. 400 రూపాయలతో కట్టిన గుడిసె కొట్టుకుపోయేది. టెంపొరరిగా వేస్తే ప్రయోజనం వుండదు. ఒకసారి ఇల్లు కట్టామంటే అది శాశ్వతంగా వుండాలి కనుక పర్మెనెంట్ హౌసింగ్ స్కీమును వేయాలి. జాయింట్ వాల్స్‌లో ఎకనమిక్‌గా కట్టవచ్చు, 4 వేల రూపాయలతో ఇల్లు కట్టవచ్చు. అటువంటి స్కీము తీసుకుంటే సమంజసంగా వుంటుంది. తహసిల్దార్లు, బి.డి.ఓ.లు 450 రూపాయలు కట్టాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. అది కడితేనే ఇల్లు కట్టిస్తాం అని వారు అంటున్నారు.

అది పపంజ ప్రమోటువంటిది కాదు 250 రూపాయలు శ్రమదానం అన్నారు. కాబట్టి దానితో [illegible] ఇండ్లు ప్రతి గ్రామములో 20, లేక 50 కట్టించడానికి పర్మనెంటు స్కీము క్రింద ఉపయోగించి అవి శాశ్వతంగా వుంటాయి. గాలికి అగ్నికి ఆహూతి అయ్యే యిండ్లను కట్టిస్తే లాభం లేదు. అర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన 8 పాయింట్లలో హౌసింగు ప్రోగ్రాం తీసుకున్నారు. అందుకని శాశ్వతంగా వుండేట్లు కట్టిస్తే బాగుంటుంది పల్లెల్లో గాని పట్టణాల్లో గాని పేదవాడు అంటే చాలు, కులమత విచక్షణ లేని పద్ధతిని మనం అనుసరిస్తున్నాం గాబట్టి-వాడికి పర్మనెంటు హౌస్ కట్టిస్తే బాగుంటుంది రూరల్ వాటరు సప్లయి అంటున్నాము. నేను రాయలసీమ నుండి వస్తున్నాను. మాకు కన్నీళ్ల తప్ప నీరు దొరకదు. ఎప్పుడు కూడ కరువుకాటకాలతో బాధపడుతున్నాము. ఇక్కడ బడ్జెటులో 11 కోట్లు పెట్టారు. ముఖ్యంగా రాయలసీమ లోని అనంతపురం జిల్లాలో చాలా బాధలకు గురి అవుతున్నాము. నీటి లెవల్సు లోప లికి పోయి 300 గజాలవరకు బోరు వేసినా నీరు రావడం లేదు. వర్షాలు సకాలములో లేవు. ఫారెస్టు డెవలప్‌మెంటు లేదు కాబట్టి మాకు పర్మనెంటు స్కీము చేస్తే బాగుం టుంది. అనంతపురం జిల్లాలో కొన్ని తాలూకాలు గుత్తి, తాడిపత్రి, రాయదుర్గం. కళ్యాణదుర్గం లాంటివి వున్నవి. దుర్గాలు అంటే కొండలు. అక్కడ వున్నటువంటి ప్రజలకు మనం ఏమి చేయగలుగుతున్నాము ? ఎప్పుడైనా కరువు వస్తే 20 కోట్లు పంచి పెడుతున్నాము. ఆ డబ్బు ఎవరికి పోతున్నది ? కాంట్రాక్టర్లకు యింజనీర్లకు పోతున్నది. దప్పిక అయినప్పుడే బావి త్రవ్వడం అని గాకుండా ఆ 20 కోట్లు కరువు రాకముందే యిచ్చి ప్లాను వేసి చేయడం లేదు. రాయలసీమలో మీరు ఏమి చేస్తున్నారు. వర్షాలు ఒకప్పుడు వస్తాయి. ఆ నీటిని ఆపుదల చేస్తున్నామా, కంజర్వ్ చేస్తున్నామా ? నీరు అంతా ఏటిలోకి కొట్టుకు పోతున్నది. మాకు తుంగభద్ర హై లెవలు కెనాల్ ఒకటే వుంది. దానివల్ల నీరు అందడం లేదు పంటలు పండడం లేదు, చాలా బాధపడు తున్నాము. కాబట్టి పర్మనెంటు సొల్యూషను ఏదైనా చేస్తే బాగుంటుంది. 5 సమావేశాల్లో చెప్పాము. 5 సంవత్సరాలు గడిచిపోయినవి. పర్మనెంటు సొల్యూషను రాలేదు. కరువు వచ్చినప్పుడు 20 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఏమీ మిగలడం లేదు. పర్మనెంటు జలాశయాలు, రిజర్వాయర్సు, లిఫ్ట్ యిరిగేషన్స్ యిటువంటివి ఏవైనా కష్టపడి కడితే బాగుంటుంది. లేకపోతే కరువును అధిగమించ లేము. ఎప్పటికి నీటి కరువే, జీవితమే కరువుగా తయారు అయింది. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చాలా దారుణమైనటువంటి పరిస్థితులు వున్నాయి. స్పెషలు స్కీమ్సు ఏవైనా తీసుకోవాలి. కమిటెడ్ యింజనీర్సు కావాలి. ఈనాడు వున్న యింజనీర్లపైన ఏదైనా లోపం చూపిస్తే వారు లెజిస్లేటర్సునే ఆట పట్టించే పరిస్థితులు వచ్చాయి. అలా గాకుండా కమిటెడ్ యింజనీర్సు కావాలి. ఒక విషయం చెబుతాను. రాక రాక మాకు ఒక ప్రోజక్టు వచ్చింది పెన్నా అహోబిలం ప్రోజెక్టు వచ్చింది. పునాదులు వేశారు. దాని కన్‌స్ట్రక్షన్ జరుగుతున్నది. ఆ ప్రాజక్టు వస్తే అనంతపురం మునిసిపాలిటీకి కొన్ని గ్రామాలకు నీటి

వసతి కల్పించే విధానం వస్తున్న పరిస్థితులలో ఆ ప్రాజెక్టులో మూడు లెవల్సుకు ఫాల్స్ రికార్డు పుట్టించి రోజుకు నాలుగైదు లారీల సిమెంటు బయటకు పోవడం జరుగుతున్నది. గ్రామాల్లో చెప్పుతున్నారు. ఎవరు ఆపాలి? చివరకు ఏమి అవుతుంది అంటే కనస్ట్రక్షను అయిపోతుంది. లోపం ఏదైనా జరిగితే ఆ యింజనీర్లు మారిపోతారు. తరువాత ఎంక్వయిరీ కమీషన్ అంటారు. మాకు అటువంటిది అక్కరలేదు. ఇప్పుడు ఒక వుదాహరణ వుంది. హెచ్ ఎల్ సి కాలవకు గుంతకల్లు దగ్గర డీప్‌రాక్ కట్ చేసేప్పుడు లోపం చేసినందువల్ల పది ఏండ్ల తరువాత. ఈనాడు నీరు రావడంలేదు. మా చెరువుల్లోకి నీరు రావడం లేదు. పంటలు పాడైపోతున్నవి. పది ఏండ్ల తరువాత మేము ఎంక్వయిరీ చేయిస్తామంటున్నారు. అటువంటి ఎంక్వయిరి అవసరం లేదు. ఇప్పుడు అక్కడ వర్కు జరుగుతున్నది. ఆ పెన్నా అహోబిలం ప్రాజక్టులో చాలా లోపాలు జరుగుతున్నాయి. ఇంజనీర్లు చాలా నాటకాలు ఆడుతున్నారు. పేర్లు చెప్పవలసిన అవసరం లేదు. ఆ ప్రాజక్టు చాలా ముఖ్యమైనటువంటి ప్రాజక్టు, పేదవారిని ఆదుకునే ప్రాజక్టు. దేముడి పేరుతో కడుతున్న ప్రాజెక్టులో రోజుకు 4 లారీల సిమెంటు బయటకు పోతుందంటే ఆ కనస్ట్రక్షను ఏవిధంగా వుంటుంది? రేపు దెబ్బతింటే ఏమి లాభం? లెవల్సు సృష్టించి ఎక్కువ బిల్లులు చేస్తున్నారు. ప్రత్యక్షంగా చెప్పగలను. వెంటనే స్టెప్స్ తీసుకోకపోతే ఆ ప్రాజక్టు సర్వనాశనం అయిపోతుంది. కొంతమంది గుత్తపెట్టుబడి దారులు 8 ఏండ్లుగా కూర్చుని యిది మా స్వంత విషయం. మా స్వంత యిల్లు అనే అభిప్రాయముతో ఈవిధంగా ప్రాజెక్టును కడుతున్నారు. ఇప్పుడు చర్య తీసుకోకుండా రేపు ఎంక్వయిరీ వేస్తామంటే ఒప్పుకునే విషయం కాదు. కాబట్టి ఆ ప్రాజక్టు విషయములో రేపే యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి ఒక సిమెంటు బస్తాకూడా బయటకు పోకుండా చూడాలి. ఎన్నివేల బస్తాల సిమెంటు అయితే ఇస్తున్నారో అవి అన్ని అక్కడ వుపయోగించాలి. లెవల్సు సరిగా వుండాలి. ఇప్పుడే వారి మీద చర్య తీసుకోవాలి. ప్రాజెక్టు తయారు అయిపోయిన తరువాత వారి మీద చర్య తీసుకుంటే లాభంలేదు. మేము 6 సంవత్సరాలనుండి చెబుతున్నాము. హెచ్. ఎల్. సి క్రింద మూడు చెరువులు గుత్తి చెరువు, ఎర్రతిమ్మరాయి చెరువు, పాడిపత్రి చెరువు వున్నవి, వాటిని లోకలైజ్ చేయండి అని. నీరు సప్లయి చేయండి అని మల్టీ పర్పస్‌కు పనికి వస్తుందని. మనుష్యులు త్రాగడానికి, పశువులు త్రాగడానికి పనికి వస్తుంది మేము నీరు లేక పశువులతో సమానంగా వున్నాము. ప్రతి ముఖ్యమంత్రిగారితో ఆర్డరు వేసుకుంటేనే ఎస్. ఇ. నీరు యిస్తాడు. లేకపోతే లేదు. ముఖ్యమంత్రిగారు వుత్తర్వులు వేసినప్పుడు నీరు వస్తుంది, ఆర్డరు వేయకపోతే నీరు రాదు అనే సమస్య హాస్యాస్పదంగా వుంది. 6 సంవత్సరాలలో 6 సార్లు ముఖ్యమంత్రిగారితో ఆర్డరు వేసుకుంటేనే మా చెరువుల్లోకి నీరు వచ్చింది. ఇటువంటి భిక్షాం దేహి అనే పరిస్థితిలో మేము వుండవలసిన అవసరం మాకు పట్టలేదు. ఈ మూడు చెరువులలోను లోకలైజ్ చేయాలి. చీఫ్ సెక్రటరీగారు చూశారు. ఎంతో మంది చూస్తున్నారు. అందరు అభిమానం చూపి

స్తున్నారు కార్యం చేసేసరికి ఎక్కడ అడ్డం పడుతున్నారు అసలు ఎంత ఘనుడు అంటే ఈ పెన్నా అహోబిలం ప్రాజక్టులో కూడ అతని హస్తం వుంది. కాబట్టి పరిస్థితులు మారకపోతే పేద ప్రజలకు అన్యాయం చేసినవారం అవుతాము. మేము చూస్తూ ప్రేక్షకుల్లాగా వుండదలచుకోలేదు. దీని విషయములో చర్య తీసుకోకపోతే చాలా బాధపడవలసి వస్తుంది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. అసలు చెడ్డపేరు ఎవరినుండి వస్తుంది? మంత్రుల నుండి రావడం లేదు. ఎం. ఎల్. ఏ. ల నుండి రావడం లేదు. ఒకప్పుడు ఆఫీసర్ల అజాగ్రత్త వల్ల వస్తుంది.

20 పాయింటు ప్రోగ్రాం, మిడ్డే మీల్స్, స్కాలర్‌షిప్స్, ఎన్విరాన్‌మెంటల్ యింప్రూవ్‌మెంటు ఆఫ్ స్లమ్స్, హాస్టింగ్ ప్రోగ్రాం, మెడికల్ ఎగ్జామినేషను ఆఫ్ స్టూడెంట్సు, యివి అన్ని నిజంగా బ్రహ్మాండమైనటువంటి విషయాలు ఆర్థిక మంత్రి గారు ఏ ఆర్థిక మంత్రిగారు చేయని పనులు చేస్తానని సభలో పెట్టి డబ్బు కేటాయించి నప్పుడు మనం ఒక్కసారి అయినా మెచ్చుకోకూడదా? ప్రతిపక్షాలు ఆవేశముతో విమర్శించడమే గాని ఒక్కసారి అయినా మెచ్చుకోకూడదా? నోరు విప్పినప్పటినుండి ప్రభుత్వం మీద అభాండాలు వేయడమేనా? తేలుకు పెత్తనం యిస్తే తెల్లవార్లు కుట్టి నట్లుగా ఒక్కసారి అయినా మెచ్చుకోండి. చేసిన పనులు మంచివే మా ముఖ్యమంత్రి గారి గురించి ఒక విషయం చెప్పదలచుకున్నాను ల్యాండు గ్రాబింగ్ సమస్య వచ్చి నప్పుడు ఎన్నో సంవత్సరాల నుండి జరుగుతున్నటువంటి విషయాన్ని బయటకు తీసి దానిపైన చర్య తీసుకుంటానని ఆర్డినెన్సు ధీమాగా ధైర్యముతో హౌస్ ముందు పెడితే దానిని కూడా విమర్శిస్తే ఎట్లా? మంచి పనిని మెచ్చుకోండి. పొరపాటు చేస్తే విమర్శిం చండి. పొరపాట్లు అనేవి మానవులే చేస్తారు ఈ ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ఎన్ని వున్నవో లెక్క పెడితే తెలుస్తుంది ఏమీ పని చేయలేదా? ప్రభుత్వం పని చేయలేదు అంటున్నారు. అంటే మీ అభిప్రాయములో ఎప్పుడు కూడ హత్యలు జరిగి, ఖూనీలు జరిగి మానభంగాలు జరిగి ప్రతి రోజు అల్లరి జరుగుతూ వుంటే అదేనా ప్రభుత్వం? అది లేనప్పుడు కాదా? భారత దేశములో అన్ని రాష్ట్రా లతో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నటువంటి కార్యక్రమాలు, ఆర్థికాభివృద్ధిని పోల్చిస్తే మనం అగ్రస్థానములో వున్నాము. మెచ్చుకోదగ్గ విషయం. లోపాలు వున్నవి, లేవని చెప్పను. సరిదిద్దుకోవడం జరుగుతున్నది వెస్ట్ బెంగాల్‌లో ఏమి అవుతున్నది ప్రతి స్టేటులో కూడ వ్యవహారాలన్ని చిచ్చు మంటల్లో కాలిపోతున్నవి, కేరళలో ఏమి జరుగు తున్నది? కాబట్టి మంచి జరిగినప్పుడు మెచ్చుకోండి, చేయూతనివ్వండి, మనస్సులో అభిమానం కలిగించి ఉత్సాహం కలిగించాలి. ప్రతి నిమిషం విమర్శిస్తే లాభం లేదని మిత్రులకు చెబుతున్నాను. పోతే ముఖ్యమంత్రిగారు ఒక మంచి డిసిషను తీసుకున్నారు, 20 ఏండ్లుగా వుంటున్న గుంతకల్లును పరిపాలనా సౌలభ్యం కొరకు తాలూకా చేస్తే

బాగుంటుందని ఉత్తర్వులు వేశారు, వారికి ధన్యవాదాలు ఇక్కడ ఒక విషయం వుంది, గుంటకల్లు లక్ష జనాభా కలిగినటువంటిది. ఇంతవరకు ఎలాంటి స్టేటస్ లేదు.

11.30 a.m.

శ్రీ కె. వెంకటరామయ్య : తరువాయి అది 5 ట్రైయిన్స్ జంక్షను. అక్కడ పాపులేషను బాగా ఉంది కనుక గుంతకల్ జిల్లాను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అనంతపురం జిల్లానుంచి 5 తాలూకాలను, కర్నూలు జిల్లానుంచి 3 తాలూకాలను తీసుకొని ఈ గుంతకల్ జిల్లాను ఏర్పాటుచేస్తే బాగుంటుందని చెప్పాము. ఇప్పుడు కొత్తగా చేసిన గుంతకల్ తాలూకా, గుత్తి తాలూకా, రాయదుర్గ్ తాలూకా, ఉరవకొండ తాలూకాలను, కర్నూలు జిల్లానుంచి ఆదోని తాలూకా, ఆలూరు తాలూకా, ప్రత్తికొండ తాలూకాలను-మొత్తం ఈ 8 తాలూకాలను కలిపి ఒక జిల్లా చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చాము ఆ విధంగా అడ్మినిస్ట్రేటివ్ సౌకర్యం కోసం గుంతకల్ జిల్లాను తొందరగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. పంచాయతీ రాజ్ విషయంలో ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. ఎన్నికలు జరిగాయి, సమితి ప్రెసిడెంట్సు వచ్చారు, పంచాయతీ రాజ్‌లో కార్యక్రమాలు జరుగుతున్నాయి. దానిలో ఎన్నో భేదాభిప్రాయాలు మనం ఇక్కడ వింటున్నాము. చట్టం పాస్ చేసిన తరువాత డెవలప్‌మెంటు బోర్డ్సులో శాసనసభ్యులను ఇన్‌వాల్వు చేస్తే ప్రజలకు ఆ ఆర్థిక కార్యక్రమాలు అమలు జరపడానికి వీలుగా ఉంటుంది. వారు క్రియేట్ చేసినటువంటి బాడీని ఇంతవరకు అమలులో పెట్టలేదు. ఇప్పుడు పంచాయతీ రాజ్ మినిస్టరుగారు వికాస గోష్టి అన్నారు. వికాసగోష్టి కావాలని అంటె పెట్టండి. ఉన్నటువంటి డెవలప్‌మెంటు బోర్డ్సులో ఆకార్యక్రమాలు సక్రమంగా నిర్వర్తించడంలో, ఆ ప్రయోజనాలు ప్రజలకు సక్రమంగా అందడం కోసం వాటిలో శాసన సభ్యులను ఇన్‌వాల్వు చేయాలని మనవిచేస్తున్నాను.

ట్రాన్స్‌పోర్టు విషయంలో ఒక-విషయం మనవి చేయదలచుకున్నాను. మన ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనుకు కోట్లకొలది రూపాయలు నష్టం వస్తున్నది. ఎందుకు వస్తున్నదంటే మనం నేషనలైజ్ చేసిన రూట్సులో ప్రయివేటు వెహికిల్సు, సెట్ విన్ వెహికిల్సు అన్నీ తిరుగుతున్నాయి. అందుచేత ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారు ఒక స్కీమును తయారుచేస్తే సంవత్సరానికి 400 కోట్లు వస్తాయి. ప్రతిపక్ష సభ్యులు, మా పక్ష సభ్యులు అందరూ మెచ్చుకుంటారు. నేషనలైజ్డు రూట్సులో షార్టు రూట్సును కొంత మైలేజి ఫిక్సు చేసి ప్రయివేటు ఆపరేటర్సుకు అక్షనుద్వారా ఇస్తె మనకు బాగా ఆదాయం వస్తుంది. అప్పుడు ఓవర్ లోడు చేయకుండా ప్రోపర్‌గా టైములో బస్‌లను నడపడానికి, ప్రజలకు సక్రమమైన ఫెసిలిటీసు ఇచ్చేదానికి వీలుగా ఉంటుంది. కనుక ఆ విధంగా స్మాల్ రూట్సును ఆక్షను చేస్తే బాగుంటుంది. ఎటువంటి ఇబ్బంది లేకుండా సంవత్సరానికి 100 కోట్లు లాభం వస్తుంది. కనుక ప్రభుత్వం దీనిని

యోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఆ డిమాండు వచ్చినప్పుడు మరల ఈ విషయం తెలియజేస్తాను అనుకోండి. ఆ విధంగా ట్రాన్స్‌పోర్టును డీసెంట్రలైజు చేసి షార్టు రూట్సును ఆక్షను చేసి ప్రయివేటు ఆపరేటర్సుకు ఇస్తే బాగుంటుంది లేకపోతే ఈనాడు వారు దొంగచాటుగా బస్‌లను నడుపుతూ డబ్బు చేసుకొంటున్నారు కనుక అది చేయాలని మనవి చేస్తున్నాను

ఇదివరకు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద చాలా కార్యక్రమాలు చేశారు ఇప్పుడు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం లేదు. ఇప్పుడు ఎన్.ఆర్.ఇ.పి ప్రోగ్రాం అని పెట్టారు. అది నామమాత్రంగానే ఉంది కనుక మళ్ళీ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామును రివైవ్ చేయాలని కోరుతున్నాను. దానిని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తే చాలా కార్యక్రమాలు చేయవచ్చు మనకున్నటువంటి ఆర్థిక వనరులు చాలా తక్కువ కనుక ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రివైవ్ చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం యోచన చేయాలని మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషను విషయంలో ఒక మాట మనవి చేయదలచుకున్నాను. ఈనాడు కాలేజీలలో కాని పోస్టు గ్రాడ్యుయేషను కోర్సులలో కాని చదువు నేర్పి వారిని క్లర్కులుగా తయారు చేస్తున్నాము దానితో నిరుద్యోగ సమస్య ప్రబలిపోతున్నది. అందుచేత మొట్టమొదట నుంచి కాలేజి దశ వరకు వృత్తి విద్యలను ప్రవేశ పెట్టాలని మనవి చేస్తున్నాను. ఈ విషయం యోచన చేస్తే బాగుంటుంది. మరిన్ని కాలేజీలను ఇస్తామని అనుకున్నాము కాని ఇంతవరకు ఇవ్వలేదు ప్రతి క్రొత్త కాలేజీకి 2 లక్షల రూపాయలు ఇస్తే పర్మిషను ఇస్తామని అంటున్నారు. ఆ విధంగా అయితే ఎవరూ కాలేజీలు ఓపెన్ చేయలేరు. విద్యార్థుల అడ్మిషనుకు ఇబ్బందిగా ఉంది కనుక ఒక రేషనల్ ప్రిన్సిపుల్ పెట్టి వెనుకబడిన జిల్లాలలో దానికి ఎగ్జెంప్షను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయకపోతే వెనుకబడిన జిల్లాలలో కాలేజీలు లేక విద్యార్థులకు అడ్మిషన్సు దొరకవు కనుక ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.

గ్రామాలలో స్కూల్సు అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి. కనుక స్కూలు బిల్డింగ్సు యాక్టివిటీ బాగా జరుగవలసిన అవసరం ఉంది. దానికి ఫండు కావాలి కనుక కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థిక సహాయం అడిగి తెచ్చుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :- అధ్యక్షా మహాశయా, ఇప్పుడు ఫైనాన్సు మినిష్టరుగారు సభలో లేరు. వారు ఉంటే బాగుండేది. నేను ఈ సందర్భంలో ప్రభుత్వా

నికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మాకు ప్రతినెల శ్రీమతి ఇందిరాగాంధిగారి 20 పాయింట్సు ఫారమ్యులా పాంప్లెట్సు పంచుతున్నారు. ఈ బడ్జెటు కూడా అటు వంటి కరపత్రంలాగ ఉంది. ఆర్థికమంత్రిగారి బడ్జెటు ఒక ప్రచార సాధనంలాగ ఉంది. పార్లమెంటులో లాండు ఆగ్మెంటు ప్రవేశపెట్టినప్పుడు మన రాష్ట్రానికి 600 కోట్లు చూపించారు. ఓట్ ఆన్ అక్కౌంటులో ఇక్కడ 610 కోట్లు చూపించారు. ఈనాడు బడ్జెటులో 640 కోట్లు చూపించారు. దీనిని ఎట్లాగ పూడ్చుతామని ఏమీ చెప్పరు. చీఫ్ మినిస్టరుగారు ఒక విషయం చెప్పారు. నేను 100 కోట్లు మిగుల్చుతానని అన్నారు. ఎక్కడ ఏ విధంగా మిగుల్చుతారో చెప్పలేదు. ఇప్పుడు అసెంబ్లీలో స్టాఫ్ ఎవరూ పని చేయడం లేదు. సిబ్బంది స్ట్రయికు చేస్తున్నారు. నర్సులు స్ట్రయికు చేస్తున్నారు, ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంప్లాయీస్ స్ట్రయికు చేస్తున్నారు. బడ్జెటు కోసి 100 కోట్లు మిగుల్చుతారట. ఏమీ తెలియని మనుష్యులు పెట్టిన బడ్జెటు లాగ ఉంది ఇది. ఈ విధంగా ఏ దేశంలోనూ లేదు.

53% of the budget is the administrative charges.

మరి ముఖ్యమంత్రిగారు ఈ వేళ ఈ బడ్జెట్ ప్రెజెంటు చేశారు. మన రాష్ట్ర ప్రణాళికలో చాల విషయాలు అగమ్యగోచరముగా ఉన్నాయి. ఇప్పుడే చాలమంది కాంగ్రెసు మిత్రులు చెప్పారు. ఇరిగేషను విషయంలో కొన్ని ఒప్పందాలు చేసుకున్నాము అని. దీంట్లో లెఫ్ట్ కెనాల్ రిగ్యులేటర్ ఇంపార్టెంటు తెలంగాణాకి. దాని కోసం ఇరిగేషన్ బడ్జెట్ అంతా వెదికితే 3 1/2 కోట్లే. అది కూడా ప్రొవైడు చేయలేదు. నేను మనవిచేసేది ఏమిటంటే చీఫ్ మినిష్టరుగారు ఇటువంటి ఊకదంపుడు ఉపన్యాసాలు చేసి ప్రతిష్ట తెచ్చుకుందాము అంటే సాధ్యము కాదు. 53 పర్సెంటు ఓవర్‌హెడ్ చార్జెసు ఉన్నాయి. ఈ ఎడ్మినిష్ట్రేటివ్ చార్జెసుతో ఈ వేళ వంద కోట్ల రూపాయలు సేవ్ చేస్తామని అన్నారు. అది కాని పని. ప్రక్క రాష్ట్రం చూడండి. గుండూరావుగారు చూడండి. ఆయన విషయం ఎన్నో బేదాభిప్రాయాలు ఉన్నాయి. అయినా ఆయన ఒక మాట చెప్పారు. కార్పొరేషన్లు తగ్గిస్తామన్నారు. ఒకేరోజున 22 కార్పొరేషనులు తీసివేశారు. మరి మనం ఏమి చేస్తున్నాము. సివిల్ సప్లయిస్ కార్పొరేషను వుండగానే మరొక ఎసన్షియల్ కమొడిటీస్ కార్పొరేషను అని పెట్టారు. ఈ మంత్రివర్గం రోజుకి ఒక కార్పొరేషను పెట్టిస్తున్నది. మరి చీఫ్ మినిష్టరుగారు 100 కోట్లు ఎలా సేవ్ చేస్తారు. దానికి ఈ బడ్జెట్‌లో ఏదైనా రూపము ఇచ్చారా? ఆర్థిక మంత్రిగారు చాల అనుభవముగల సీనియర్ శాసన సభ్యులు. బాగా చదువుకున్న ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లు కూడా ఈ బడ్జెట్ చేసేదాంట్లో చాల పొరబాటు వుంది. దీనిలో ఒకదానికి ఒకటి కాంట్రడిక్టరీగా వుంది. బడ్జెట్ ప్రసంగంతో రెండవ పేజీలో హోల్‌సేలు ప్రయిసెసులో డిక్లెయిను ఉందని చెప్పారు. కాని మరి 7 వ పేజీలో డియర్‌నెస్ ఎలవెన్సు మొత్తం డి. ఎ. 37 కోట్లు అయితే ఇప్పుడు 50 కోట్లకు

పెంచాము అన్నారు. మరి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గితే డి. ఎ. ఎందుకు పెంచారు. ఈ రెండు విషయాలు ఎట్లా సమన్వయం అవుతాయి. అందుచేతనే ఇది ప్రచారం కొరకు ప్రచార సాధనంగానే ప్రభాకరరావుగారు పెట్టిన బడ్జెటు అని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. మీరు దీనిమీద ఆలోచించండి. ఇట్లనే ముఖ్యంగా మన రాష్ట్రంలో బాగా ఖర్చు అయ్యేది రెండు మూడు డిపార్టుమెంట్సులో. మన బడ్జెట్‌లో చాల భాగము మేజర్ ఇర్రిగేషన్ డిపార్టుమెంటుకి అవుతుంది. దాదాపు 250 నుంచి 300 కోట్లవరకు కేటాయింపులు పెట్టాము. అయితే మీకు తెలుసు, రోజూ మన ఎసెంబ్లీలో వస్తున్నది. పత్రికలలో చూస్తున్నాము మనం కూడా ఉత్తరాలు వ్రాస్తున్నాము. ఈ కేటాయించిన బడ్జెట్ కోటానకోట్లు, లక్షలాది డబ్బుతో పెట్టుకున్న పనులకు టెండర్సు లేక పనులు ఆగిపోతున్నాయి. నిన్న ఎసెంబ్లీలోకూడా వచ్చింది. సి. ఎం. గారు ఒప్పుకున్నారు. అంతేకాదు మీరు ఇంకా 30 పర్సంటు ఎక్సెసు కూడా ఇస్తున్నారు. మరి బడ్జెట్‌లో 250 కోట్లు 300 కోట్లు పెట్టుకుని మరి 30 పర్సంటు ఎక్సెసు ఇచ్చి ఈ కుంభకోణాలను ఈ కరప్షను ఈ లీకేజిని ఎంకరేజి చేస్తే అసలు మనకు ఏక్చువల్‌గా పని జరిగేది 30, 40 పర్సంటు మాత్రమే. ప్రక్క రాష్ట్రాలతో కంపేరు చేసినట్లయితే ఆంధ్రదేశంలో ఇర్రిగేటెడ్ ఏరియా తక్కువ. ఇక్కడ 30.8 పర్సంటు ఉంటే టామిల్‌నాడులో 45 పర్సంటు ఉన్నది. వాళ్లు మనకన్న ఇర్రిగేషను మీద తక్కువ ఖర్చు పెడతారు. అంటే మన దగ్గర సిన్సియరిటీ లేదు. కరప్షన్ బాగా వుంది. లీకేజి బాగా ఉంది. మొన్న రాజ్యసభలో చర్చ జరిగినప్పుడు పొలిటికల్ కరప్షన్ గూర్చి విచారించడానికి ఒక పర్మినెంట్ బాడీ వేసి రాజకీయ నాయకులు కరప్షన్‌లో ఇన్‌వాల్వు అయితే వారిని శిక్షించడానికి ఒక పెర్మనెంట్ బాడి అవసరమని రాజ్యసభలో పెద్దలు ప్లీడ్ చేసినప్పుడు అప్పుడు హోంమినిష్టరుగా వున్న జైలు సింగు గారు అటువంటిది అవసరం లేదు అన్నారు. ఎందుకంటే ఇట్లా టెండరులేకుండా ఉండడం, 3 పర్సంట్ ఎక్సెసు ఇవ్వడం ఇట్లా చేయడం కోసం. ఎక్కడ చూసినా కుంభకోణం. లాండు గ్రాబింగు ఇటువంటివి అన్ని ప్రొటెక్టు చేయాలంటే మనకు జైలు సింగుగారే కావాలి. పెద్దలు సుందరయ్యగారు చెప్పారు. మాస్కోలో ఏదో డైమండ్సు కుంభకోణంలో 30 సంవత్సరాలు జైలు శిక్ష పడిందని.

A former Minister sentenced for 30 years in Soviet Republic of Georg (Georgeo) మనం సెల్ఫు ఇంపోజుడు లా, సెల్ఫు ఇంపోజుడు రెస్ట్రిక్షన్సు తయారు చేసుకోవాలి. లేకపోతే ప్రజలు ఈ దేశంలో ఉండగలరా అని అనుమానం వస్తున్నది. అట్లనే డిప్యూటీ ఫిషరీస్ మినిష్టర్ ఎక్సిక్యూట్ చేశారు.

The Deputy Minister Mr. Walmiretov was executed. ఇటువంటివి మన దేశంలో జరిగిందా ? ఒక్కటి జరిగిందా ? ఎవరికైనా భయం ఉందా ?

ప్రతీది టేక్ ఇట్ ఫర్ గ్రాంటెడే. ఎసెంబ్లీని ఎసెంబ్లి తీరుగానే చూడడంలేదు. ఒక సీరియస్‌నెస్ లేదు. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు వెంకయ్యనాయుడుగారు చెప్పారు. ఏ కమిటీ ఫంక్షన్ చేయడంలేదు. తీర్మానాలకు విలువ లేకుండా పోతున్నది. 10 సంవత్సరాల రిపోర్టు కూడా కమిటీ రిపోర్ట్సు అమలు చేయని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యానికి ఈ లంచగొండితనం ముప్పుగా ఉందని మనవి చేస్తున్నాను.

అదే పద్ధతిగా యీ ఎక్స్‌పెన్‌డిచర్ సైడు మనము యెట్లా ఖర్చు చేస్తున్నామో చూసినాము. మనము 80 కార్పొరేషన్స్ క్రియేట్ చేసినాము. వాటికి ఒక్కొక్క ఆఫీసుకు కిరాయి రూ. 10,000, రూ. 20,000 లు ఇన్‌కమ్ సైడు నుంచి చూస్తే మనకు వచ్చేది కమర్షియల్ టేక్సెస్ అండ్ ఎక్సైజ్ నుంచియే. ఒకసారి మన పెద్దలు మాణిక్యరావుగారితో మాట్లాడినాను. వీరు కమర్షియల్ శాఖామంత్రిగా ఉన్నారు. సగానికి సగం లీకేజీలో పోతోంది. మనకు దాదాపు రూ. 400 కోట్లు కమర్షియల్ టేక్సెస్ నుంచి వస్తున్నది. అంటే రూ. 800 లు రావలసిన చోట రూ. 400 లు మాత్రమే వస్తున్నది. ప్రజలు నుంచి రావడం లేదా అంటే వస్తున్నది కమ్మర్షియల్ అండ్ సేల్స్ టేక్స్‌లో 800 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. కాని ప్రభుత్వానికి వచ్చేది రూ. 400 కోట్లు మాత్రమే అది పెద్దలు చాలామంది రెటైర్డ్ ఆఫీసర్స్‌కు కాని పోర్టు ఫోలియో లేని మంత్రులు కాని ఒప్పుకుంటున్నారన్నది తనకు తెలిసినదే ఆ డబ్బు ప్రజల నుంచి పోతున్నది. కాని ప్రభుత్వానికి మాత్రం రావడం లేదు ఆ లీకేజ్‌ను మనము పకడబందీ చేయాలి. ఆ విధంగా కావాలంటే ఆనస్టీ కావాలి కాని అది మన దేశంలో యెక్కడా దొరకడం లేదు. మరియు బాగా యిన్‌కమ్ వచ్చేది ఎక్సైజ్ డిపార్టుమెంటు నుంచి రూ. 225 కోట్లు. అది యెక్కడ నుంచి వస్తున్నదో ఎట్‌లీస్ట్ నోట్ చేసుకొనే మంత్రిగారు అయినా దానిని చూడాలి. ఈ రూ. 225 కోట్లలో నుంచి రూ. 195 కోట్లు సారా ద్వారా వస్తోంది. అంటే యీ పల్లె ప్రాంత ప్రజలు సారా త్రాగి రూ 195 కోట్లు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. వరి పల్లె ప్రాంతాలలో తాడి చెట్ల నుంచి తీసిన కల్లు ద్వారా రూ. 20 కోట్లు మొత్తం పల్లె ప్రాంత ప్రజలు సారా త్రాగిన ద్వారా చెల్లించిన మొత్తం రూ. 215 కోట్లు మంత్రులు, ఆఫీసర్లు దుర్వినియోగం చేస్తున్నారు. అయితే మంత్రులు పెద్ద పెద్ద అఫీసర్లు త్రాగే బ్రాంది, విస్కీ దీనిమీద ఆదాయం రూ. 10 కోట్లు ఈ విధంగా వచ్చే ఆదాయం మీద సిటీస్‌లో మనము మొత్తం రూ. 221 కోట్లు ఖర్చు చేస్తున్నాము కాని ప్రభాకరరావుగారు, ఫైనాన్స్‌మినిస్టరు గారు ఎలక్షనీర్ అని రూ. 20 కోట్లు గుడిసెలు కొరకు అని వ్రాసినారు. ఆ గుడిసెలు నిర్మించడంలో యెంత పెరప్షన్ అంటే సగానికి సగం డబ్బు తినేస్తున్నారు. ఆ గోదావరి జిల్లాల్లో తరి పొలాల్లో 30 యించెలు మన్ను నింపాలంటే అవి 10 యించెలు కూడా నింప కుండా డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు ఎక్సైజ్ వల్ల రూ. 210 కోట్లు పల్లె ప్రజల నుంచి వస్తోంది. అది అయినా పల్లె ప్రజలకు మంచి సరుకు యిస్తున్నారా అంటే ఆ సారాలో కూడా కల్తీ ఉంది.

ఆ పల్లె ప్రజలు కష్టం చేసి పని చేస్తారు కాని రిలాక్సేషన్ కొరకు సారా త్రాగితే మీరు ఇచ్చే పల్లె సారా ఎల్ల ప్రభుత్వానికి ...0 ... పేద ప్రజలు ... తున్నారు. అటువంటి సారా వారికి పోసి ప్రభుత్వం రూ. 2..0 కోట్లు వసూలుచేస్తున్నది, వారి నుంచి వసూలు చేసేది వారికేమైనా యిస్తున్నారా అంటే కోన ప్రభాకరరావుగారు ప్రచారానికి అని వారికి రూ 20 కోట్లు పెట్టినాము అయిపోయింది అంటారు. వారి నుంచి వచ్చే రూ. 220 కోట్లు అయినా వారికి ఖర్చుపెట్టండి. వారికి యే రూపంగా యిస్తారు, మన దగ్గర 2,260 గ్రామాలు ఉన్నాయి వారికి మంచినీళ్ళు అయినా యిస్తున్నారా? అంటే అది కూడా ఇవ్వరు. గోవర్ధనరెడ్డిగారు చెప్పినట్లుగా 18,000 గ్రామాలకు మంచి నీళ్ళు లేవు దీనిని గురించి యేమి ఆలోచించినారు? నేను పంచాయితీ సమితులు మీటింగ్‌కు పోతే అక్కడ వారు బావులు త్రవ్వడానికి డబ్బు లేదంటున్నారు. పూడిక తీసుకోవడానికి కూడా డబ్బు లేదు. 26,000 గ్రామాలలో 18000 గ్రామాలు ప్రాబ్లమ్ గ్రామాలని మీరే ఒప్పుకొని వాటికి యీ ప్లాన్‌లో యేమైనా ప్రొవైడ్ చేసినారా అంటే యేమీ లేదు. సిటీస్‌లో చూడండి. ఒక ఢిల్లీలోనే ఆటల పేరు మీద రూ. 1,000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇక్కడ యీ అసెంబ్లీ 14 స్టోరీడ్ బిల్డింగ్స్ వస్తున్నాయి. పట్టణాలలో దుర్వినియోగం జరుగుతోంది. హాస్పిటల్స్‌లో బెడ్స్ లేవు. టి బి. హాస్పిటల్‌లో బెడ్స్ లేవు చాలా బాధపడుతున్నారు. ఎవరయినా ఎం. ఎల్. ఏ ల దగ్గరకు వచ్చి చెప్పుకుంటే వాటి గురించి మేము మినిస్టర్స్‌కు ఉత్తరాలు వ్రాస్తే అడ్మిషన్స్ దొరకడం లేదు. ఈ విధంగా పరిస్థితులు యెంత అధ్వాన్నంగా ఉండాలో అంత అధ్వాన్నంగా ఉన్నాయి. కనుక నేను చెప్పేదేమిటంటే పల్లె ప్రాంతం నుంచి వచ్చే డబ్బు యీ రూ. 640 కోట్లు ఖర్చు చేయాలంటే యింతమంది మంత్రులు ఉన్నారు వీరికి రూ. 100 కోట్లు యింతమంది ఐ ఏ.ఎస్. ఆఫీసర్స్ ఉన్నారు వీరికి రూ. 120 కోట్లు, యింతమంది ఐ.పి.ఎస్. తహశీల్దార్లు, తదితరులు ఉన్నారు వీరికి రూ. 50 కోట్లు యింకా వేరే ఆఫీసర్స్, గుమాస్తాలు ఉన్నారు వీరికి యిన్ని కోట్లు అని పంచి వేసుకొందాము. బడ్జెటు అయిపోతోంది కదా? ఈ రోడ్లు వేయడం, యిళ్ళు కడతామని యీ రాద్ధాంతం అంతా యెందుకు? ఇది చాలా మంచి పద్ధతి ఇది కోన ప్రభాకరరావుగారికి అర్థం కాలేదేమో ఇది అర్థం అయితే పెట్టేవారే. ఫార్మర్స్ పరిస్థితి గురించి యేమి ఆలోచిస్తున్నారు? పిఠాపురం ఫ్యాక్టరీలో ఫార్మర్స్‌కు 90 వేల రూపాయలు యివ్వవలసి ఉంటే యివ్వలేదు అందువల్ల రైతు యే విధంగా బ్రతకాలో అర్థం కాకుండా ఉంది. మీరు చేసే వాగ్దానాలు చాలా నష్టదాయకమైనవి. మనము మన దేశంలో ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే కష్టం. మన ప్రక్క రాష్ట్రాలు కర్ణాటక, మహారాష్ట్ర, మద్రాసుతో పోల్చుకుంటే మనము యెక్కడ నిలబడి ఉన్నాము? ఇక్కడ యిండస్ట్రీస్ బాగా పెంచినామని వ్రాసినాము. ఇండస్ట్రియల్ యిన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలప్‌మెంట్‌లో ఇండియాలో మనది 13వది, కర్ణాటక 11వది, తమిళనాడు 8వది, కేరళ 6వది. కాని కోన ప్రభా

కవరావుగారి స్టేట్‌మెంటులో ప్రచారం చేసుకొనే ఉంపత్తిలో బాగా డెవలప్ అయినా మన్నారు. కల్టివేటెడ్ యేరియా ఆంధ్రప్రదేశ్ 40 పర్సెంట్. కేరళ 42 పర్సెంటు అట్లాగే అన్నిటికంటె ముఖ్యమైనది మీకు మాకు యింట్రస్ట్ అయిన విషయం పర్ హెక్టార్ వేల్యూ అఫ్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ దీనితో యీ దేశం అభివృద్ధి అవుతోందా? లేదా? ఆంధ్రప్రదేశ్ పర్ హెక్టార్ వేల్యూ ఆఫ్ అగ్రికల్చర్ రూ. 1892 అయితే కేరళ రూ. 3,483 లు.

మనము యిరిగేషన్ మీద యింత ఖర్చుపెట్టినాము, అగ్రికల్చర్ మీద యింత ఖర్చు పెట్టినాము అని అంటే ఆ ఖర్చు పెట్టేది యిరిగేషన్ ప్రాజక్టు మీదనే. కనుక యిక దున్నుకునేది యెక్కడ? యిరిగేట్ అయ్యేది యెక్కడ? డెవలప్‌మెంట్ అంతా యిక్కడ యింజనీర్లు బిల్డింగ్స్ కట్టడమే. తమిళనాడులో వాటర్ సోర్సెస్ చాలా తక్కువ. అయినా అక్కడ పర్ హెక్టార్ వేల్యూ అఫ్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ రూ. 2,520 లు.

రు. 3 వేలు కేరళ, మనకు వెయ్యి రూపాయలుంది. ఎక్కడ మీ అభివృద్ధి అవుతున్నదో అర్థము కావడం లేదు. అట్లానే ఫుడ్‌గ్రెయిన్ ప్రొడక్షన్ ఎంత పర్సంటేజి ఉందో చూడండి? 1961 నుండి ఇప్పటివరకు మనది 2.2 పర్సెంటు, కర్నాటక మన కన్నా అక్కడ నీరు తక్కువ, అక్కడ వనరులు తక్కువ, అక్కడ వాళ్ళది ప్రొడక్షన్ 1960 నుంచి 3 పర్సెంటు వుంది. ఇవన్ని చూడకుండా మెజర్‌మెంట్స్ లేకుండా మేము బాగా అభివృద్ధి చేస్తున్నామంటే అది సత్యదూరం అని చెబుతున్నాను. లార్జ్ స్కేల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ చూచినట్లయితే దానివల్ల మన స్టేట్ ఆదాయం 88 రు.లు పర్ కాపిటా. కర్నాటక రు. 116 తమిళనాడు 178 రు.లు వుంది. పరిశ్రమలు, అగ్రికల్చర్ ఎక్కడ చూచినా మనం సాటిలేము. లీకేజిలో, కరప్షనలో మనము బాగా అభివృద్ధి చెందాము. పర్‌కాపిటా ఆదాయం బాగా పడిపోయింది. పర్‌కాపిటా స్టేట్ బడ్జెటరీ ఎక్స్‌పెండిచర్ పర్‌కాపిటా ఒక్కొక్కరికి ఖర్చు ఎంత అంటే 81-82లో ఎ.పి. రు. 308, కర్నాటక, రు. 377, కేరళ 356, తమిళనాడులో యింకా ఎక్కువగానే వుంది. మీరు దేనిలో సరిపోతున్నారో తెలపండి? ప్రక్క రాష్ట్రాలకు పోల్చితే చదువులో అసలే లేదు. దీన్ని సీరియస్‌గా ఆలోచన చేసి, బడ్జెటును తయారు చేయండి. ఇపుడున్న తప్పులకనుగుణంగా బడ్జెటును ఎమెండ్ చేయండి. ప్రచారం కోసము ఈ బడ్జెటును తయారు చేశారే గాని, ఇందులో మెటీరియల్ తప్ప ఏమీలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- మూడవ బడ్జెటు స్పీచ్ వినే యోగము మాకుందా? వారు బడ్జెటును కరెక్ట్ చేయమని అంటున్నారు. మూడవసారి ఎపుడా అవకాశ మొస్తుంది?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :- మూడవసారి బడ్జెటును ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తున్నారా .

(రిప్లయి లేదు)

శ్రీ జయరాములు (వనపర్తి) - 1982-83 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటుపైన కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పదలచుకొన్నాను. ఇంతవరకు గ్రామాల్లో త్రాగునీటికి చాలా కష్టపడ్డాము, బాధపడ్డాము కాని నీరు దొరకలేదు. ఇపుడు ఈ బడ్జెటులో ఎక్కువ డబ్బు మంచినీటికి గాను పెట్టినందుకు అభి నందిస్తున్నాను. ఇండ్లకొరకు డబ్బు ఎక్కువ కేటాయించారని ఇందులో పేర్కొన్నారు. చాలా సంతోషము కాని ప్రభుత్వము ఇచ్చే ప్లాన్సు, పథకాలు వీటికి ఏవయితే డబ్బు కేటాయిస్తున్నామో అది ఎవరికొరకు కేటాయిస్తున్నారు ? గ్రామాలలో వుండే పజాని కాకొరకు కేటాయిస్తున్నారా ? లేక మధ్యదళారీలకు కేటాయిస్తున్నారా ? అనేది నాకు సందేహంగా వుంది. ప్రభుత్వము ఇచ్చే ప్లానులు చూస్తూవుంటే మధ్య దళారీలకే డబ్బు చేరుతున్నది గాని, గ్రామ ప్రజలకు చేరడం లేదు మంచి అంటూ రాష్ట్రములో సాగుతున్నదా అనేది ఆలోచించినపుడు నా కవనంలో ఒకమాట చెప్పాను.

దుండగీంద్రులు రాజ్యములో దండిగా వ్యాపించినారు
దుండగీంద్రులు రాజ్యములో దండిగా వ్యాపించినారు
దండించే నాథుడేడి ధరణిలో శిఖండులంతా

అందరూ శిఖండులుగానే వుండిపోయారు.

మంచి అంటూ మేలు అంటూ మనుగడ సాగించలేము
వంచింతురు ఆదారిన వెళ్ళకు సుతరామూ గూడ

ఆదారిన వెళ్ళితే తప్పకుండా వంచిస్తారు అనే పదములో యింకో మాట చెబుతాను.

ధబ్బులు గడించె ధ్యారి, దగా చేసితే డబ్బును

ప్రతిపక్షము వాళ్ల కూడా, మా పక్షము వాళ్ల కూడా డబ్బులు ఎట్లా గడించాలి అనేమాట చెబుతున్నారు. ప్రజల కొరకు కాదు క్షేమము యోచించేది నా స్వంతము కొరకు ప్రతిపక్షాలవారు మా పార్టీ వాళ్ళతో కలసి పనులు చేయించుకోవడం, మరల వాళ్ళు మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు, ఇది న్యాయమా ? అందుచేత

నిజము చెప్పవద్దు నీవు, హితమును చూడవద్దు నీవు,
నిజము పలికినావో నీవు నిలువున కూలిపోతావు,

నిజము పలికినావో నీవు నిలువున కూలిపోతావు.
దబ్బులు గడియించు దారి దగా చేసితే అబ్బును.
పబ్బంబును గడుపుకొని ప్రగతి కెక్కరా తమ్ముడ అని చెప్పినాను
పెద్ద పనులు చేసెడి వాడిని శెభాష్ అని కీర్తించుము
పద్దెనుకో నా పదిలో అద్దరాక్క దుర్లమూట

అనే ఒక మాట చెప్పారు. ప్రభుత్వము మంచి పనులు చేయతలపెట్టింది. అనే ఒక మాట చెప్పారు. ప్రభుత్వము మంచి పనులు చేయతలపెట్టింది. మంచి కార్యాలు చేస్తుంది. ఎన్నో ప్లాన్లు, పథకాలు చేస్తున్నది. కాని అవి పల్లె ప్రజానీకము కొరకు చేరడానికి ఎన్నో ఆటంకాలు వస్తున్నవి. దానిని గురించి ప్రభాకరరావుగారు చెప్పారు. దారిద్ర్య నిర్మూలన మా లక్ష్యము. దాన్ని పడగొట్టడానికి ప్రయత్నము చేస్తాము, కృషి చేస్తాము అని వారు బడ్జెటు ప్రసంగముతో సెలవిచ్చారు. దారిద్ర్యము పోగొట్టడానికి ఎక్కడా మార్గము చెప్పలేదు. ఒక మనిషికి తన కుటుంబాన్ని బ్రతికించేందుకు ఒకటే ఆదాయము వచ్చేటందుకు ఒకే పని వుండాలి. కాని ఒక మనిషికి అనేక ఆదాయాలు వచ్చే పనులున్నాయి. దానినుండి దారిద్ర్యము పోదు. జయపాల్ రెడ్డి గారికి భూమి వుంది కుటుంబానికి అపోజిషన్ వారికి గాని, మా వాళ్ళకు గాని అనేక మిల్లులు, బస్సురూటు వ్యవసాయం, కాంట్రాక్ట్లు వున్నాయి. కాబట్టి ఈ విధంగా ఎక్కువ విధాల ఆదాయము ఒక మనిషికి వస్తే ఆ ఒక మనిషి మాత్రమే బ్రతుకుతాడు కాబట్టి ఆ ఒక మనిషికి ఒకటే పని వుండాలి. ఆ ఆదాయము నుండి ఆ కుటుంబము సక్రమంగా బ్రతకాలి అటువంటి పథకము ఏదయినా పెట్టుకొని, అప్పుడు దారిద్ర్యాన్ని పోగొట్టడానికి ప్రయత్నము చేస్తామని అంటే న్యాయంగా వుంటుంది. అది ఇంప్లిమెంట్ అవుతుంది కూడా. అటువంటి పథకాన్ని ప్రభుత్వము యోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఇపుడు దేశములో అన్నిచోట్ల అవినీతి అని అంటున్నారు. అవినీతి పెచ్చు పెరిగిందని అన్నారు. అవినీతి పుట్టుటకు ఎవరు కారకులు? అవినీతిని అభివృద్ధి పరచేది ఎవరు? సాధారణంగా హరిజనులకు పట్టాలిస్తే, ఎపుడో యిచ్చిన పట్టాభూములను రద్దు చేయమని ఇదే అపోజిషన్ వాళ్లు మంత్రి దగ్గరకు వెళ్ళి గట్టిగా ప్రయత్నము చేసి, మంత్రి మీద వత్తిడి తీసుకొని వచ్చి, ఆ పట్టాలను కాన్సిల్ చేయించి ఆ కాన్సిల్ చేయబడిన భూమిని పెద్ద భూస్వాములకు పట్టాలిచ్చేదానికి ప్రయత్నము చేశారు. ఇందులో అధికార పక్షము వారిది తప్పా? మంత్రి గారిది తప్పా? లేక వత్తిడి తీసుకొని వచ్చి, కాన్సిల్ చేయించిన ప్రతిపక్షాలది తప్పా? చివరకు మా పక్షము వారు అవినీతిని ప్రోత్సహిస్తారని ప్రతిపక్షము వారంటారు. మీరెందుకు ఇట్లా అవినీతిని ప్రోత్సహిస్తారు? నేను తార్కాణ గా ఋజువు చేస్తాను. ఈ విధంగా హరిజనులకిచ్చిన పట్టా భూములను కాన్సెల్ చేయించి, పెద్ద భూస్వాములకు యిచ్చినట్లు నా దగ్గర నిదర్శన వుంది.

శ్రీ జయరాములు : కం.

ఈ అవినీతిని పోషిస్తున్నది. సంరక్షిస్తున్నది. మీరు, మేము కలిసి చేస్తున్నది. చెబుతున్నాను దానిని మీరు ఒకసారి ఆలోచించండి అవినీతి నిర్మూలన చేస్తా ప్రభుత్వం వారు చెబుతున్నారు అది యీ పరిస్థితులలో ఎట్లాగ నిర్మూలన అవుతుంది ? ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు పట్టుబట్టి పట్టాలు కాన్సిలు చేయిస్తూ పోతూ వుంటే భూములు లేని హరిజనులకు పొట్టపోషించుకోడానికి భూములు యిచ్చి పట్టలు ఇచ్చి నపుడు వాటిని కాన్సిల్ చేయడం న్యాయమా ? మంచి లక్షణమా అని అడుగుతున్నాను. అవినీతి ఎట్లాగు పెరిగిందో మనవిచేస్తున్నాను. దానికి మన రాష్ట్రంలో, మన పాలనలో ఏ శాఖలో అభివృద్ధి చెందలేదో చెప్పగలరా అని అడుగుతున్నారు. మా అవినీతి వట వృక్షం ఎట్లాగు పెరిగిందంటే అది అష్ట ఆక్తరికటంబులకు వ్యాపించి మరి మింటికి పెరిగిపోయింది. ప్రజాస్వామ్యంలో యీ అవినీతిని నిర్మూలించాలంటే ఎవరికి దండ బలంవుందో, ఎవరికి గుండెబలం వుందో చెప్పగలరా ? న్యాయాన్ని దూరప తెంపి అన్యాయ అభివృద్ధి మహావృక్షంలా శాఖోపశాఖలుగా నిలబెట్టాము ప్రతిపక్షాలు, మేము అందరం కలిసి. బడాబడా రాబందుల గుంపులకు ఆశ్రయం యిచ్చి కాపాడుతున్నాము. దాని శాఖల వైశాల్యం, దాని రెమ్మలు అష్టదిశలు వ్యాపించి ఉన్నాయి. అవి నిలువులో బయటంచులకెదిగి అంబరాన్ని చుంబించుచున్న దానిమూలాలు అతలో, తలతల రసాతల వసాతల, పాతాళానికి చొచ్చుకుపోయి దట్టంగా అలుముకుని ఉన్నాయి. ఇట్టి అవినీతి వటవృక్షం పోషకులం మా అధికార పక్షమే కాదు. ప్రతి పక్షాలు కూడా ఈ అవినీతికి నీరు పెట్టి సాకుతున్నది. ఇంత అష్టదిశలు వ్యాపించి వున్న ఆకాశం వరకు ఎరిగిన అవినీతి వటవృక్షాన్ని నిర్మూలిస్తామని నాయకులు చెబుతాన్నారు. కాని దండ బజాయించే గుడెబలం కలదా వారికి ? లేదు. ఆ అవినీతి తటాన్ని నరికి వేయడానికి ఈ నాయకులు పరశురాములు కారు. వారు పరశురామ అవతారం ఎత్తలేరు. పెను మోసాలు, కుట్రలు, అన్యాయాలు, కుతంత్రాలూ హత్యలు దోపిడీలా ? ఓ సంక్షేమ రాష్ట్రమా ఓ ఆంధ రాష్ట్రమా బహుపరాక్, బహుపరాక్ అని చెబుతున్నాను. ఈ అవినీతిని అధికార పక్షములో ఉన్న మంత్రులే చేస్తున్నారనే ఆరోపణ సరైనది కాదు. దానికి ప్రతిపక్షమువారు కూడాబాధ్యులే అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- నేనే కాదు మా వీధి వీధంతా కూడా అదే పరిస్థితిలో ఉన్నారని చెబుతున్నట్లు ఉపన్యాసము చేస్తే ఎట్లాగు ? అటువంటి ఉపన్యాసము విని ఏమీ చెప్పకుండా కూర్చోవడం మాకు బాధగా ఉంది. అవినీతి చేసేవారిని శిక్షించవల సిందే. అధికార పక్షము వారు అయినా, ప్రతిపక్షము వారయినా కాని శిక్షించవలసిందే.

శ్రీ జయరాములు :- నా తాలూకాలో జరిగిన అన్యాయం గురించి తెలుపుతున్నాను. ప్రతిపక్షమువారు గట్టిగా మంత్రి నెత్తిమీద తిష్టవేసుకొని కూర్చొని హరిజనులకిచ్చిన పట్టాలు కాన్సిల్ చేయించారు. అందువల్ల బాధగా చెబుతున్నాను. శ్రీశైలం ప్రాజెక్టు కట్టడానికి ఎన్ని సంవత్సరాలు పడుతున్నది. దాని ఎస్టిమేటు 86 కోట్లుగా ఆరంభించి నది యిపుడు 800 కోట్లు ఎస్టిమేటుకు వచ్చింది. ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నా అది కంప్లీట్ కావేదు. అందువల్లనే ప్రజలలో ఆందోళనగా ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం తొందరగా కావాలంటే యీ యింజనీర్లద్వారా కాదనే విశ్వాసం నాకు ఉంది. అందువల్ల ఆర్థికమంత్రిగారిని కోరుతున్నది ఏమిటంటే యీ ఇంజనీర్లు ద్వారా కాకుండా బోర్డు ద్వారా చేయిస్తే ఆ ప్రాజెక్టు కంప్లీట్ అవుతుందని మనవిచేస్తున్నాను. తరువాత మహబూబ్ నగర్ జిల్లాలోని జలాల ప్రాజెక్టు కూడా ఆరంభింపబడలేదు. అట్లాగే నల్లగొండ జిల్లాలో ఏ మాత్రం నీటి వసతి లేదు. వీటి కోసము జూలాల ప్రాజెక్టును ప్రారంభించా లని అనుకున్నా దానికి డబ్బు యివ్వలేదు. దీనికి 7 కోట్ల రూపాయలు ఎస్టిమేటు వేసారు కాని ఆలస్యమైతే 70 కోట్లు పెరుగుతుందని భయంగా ఉంది. అందువల్ల జూరాలా ప్రాజెక్టు మేము చూస్తామా, మా మనవలో మునిమనవలో చూస్తారా అనే అనుమానం ఉంది. కాబట్టి జూరాలా ప్రాజెక్టుకు సత్వరం పూర్తి కావడానికి డబ్బు కేటాయించవల సిందిగా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను. తరువాత మహబూబ్ నగర్ జిల్లాలో భీమా డైవర్షన్ స్కీము ఉంది. దాని విషయం యీ బడ్జటులో ఏమీ ప్రస్తావన చేయలేదు. భీమా డైవర్షన్ స్కీమును కర్నాటక ప్రభుత్వంతో సంప్రదించి పూర్తి చేస్తామన్నారు. ఆ స్కీము పూర్తి అయితే మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు నీటి సౌకర్యం కలుగు తుంది కాబట్టి దానిని కంప్లీట్ చేయాలని తరువాత శ్రీశైలం నీరు నల్లగొండ మహబూబ్ నగర్ జిల్లాలకు అందజేస్తామన్నారు. దానికొరకు కాలువలు త్రవ్వకాలు కంప్లీట్ చేయా లని కోరుతున్నాను. ఇక విద్యుచ్ఛక్తి విస్తరణ విషయంలో ఒక ఎం. ఎల్. ఏ కు 2 గ్రామాలు యిస్తామన్నారు. 1978-79 లో, యిచ్చారు కాని 1981-82 లో వరకూ యివ్వలేదు. అట్లా యివ్వని సంవత్సరాలు 1982-83 సంవత్సరంలో ఎం.ఎల్.ఏ లకు యిస్తారా అని అడుగుతున్నాను.

Chairman :- I think the Hon. Member might have received a letter from the Electricity Minister requesting the Member to suggest five or six villages or hamlets.

శ్రీ జయరాములు :- లెటరులో 4, 5 చూపించారు కాని తీసుకునేవి రెండే గ్రామాలు అన్నారు 4, 5 గ్రామాలు సజెస్టు చేస్తే అందులో రెండు గ్రామాలు విద్యు చ్ఛక్తి విస్తరణకు తీసుకుంటామన్నారు. అందువల్ల 1981-82, 1982-83 లలో కంప్లీట్ కాని గ్రామాలు చెకప్ చేసి లిష్టు మాకు యిస్తారా ? ఇకపోతే లంబాడీతండాలు ఉన్నాయి. అవి తెలంగాణా జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి. నా మహబూబ్ నగర్

జిల్లాలో 800 దాకా లంబాడీ తండాలు ఉన్నాయి ఎప్పుడయితే విద్యుచ్ఛక్తి గ్రామాలకు యిస్తామని మంజూరు చేసారో ఆ గ్రామాలలో లంబాడీ తండాలు నివశించే ప్రాంతాలను సెలెక్టు చేయలేదు. వారు శివారు గ్రామాలలో ఉంటారు కాబట్టి వారికి విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేయవలసిన అవసరం ఉంది. ఒక ఊరిలో 4, 5 లంబాడీ తండాల గ్రూపులు ఉన్నాయి వారు కూడా మనుషులే. వారూ మనలాగే కష్టము చేస్తున్నారు. వారి వ్యవసాయ భూములకు, ఇళ్లకు కరెంటు అందజేయడానికి డబ్బు మంజూరు చేయవలసిందిగా ఆర్థిక శాఖామంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో యాదవులు చాలామంది వున్నారు. వారి జనాభా దాదాపు 60 లక్షల దాకా వుంది. వారు గొర్రెలను మేపుకుంటూ, రాత్రింబవళ్లు కష్టపడుతూ జీవిస్తున్నారు. కాని, వారికి ఏ మాత్రం సౌకర్యం లేదు, వారు ఎంతో హీనంగా బ్రతుకుతున్నారు. గొర్రెలు మేపుకొనడానికి వారికి యీనాడు భూమి లేదు. వారి వృత్తిపోయే ప్రమాదం యీనాడు ఏర్పడింది, కాబట్టి, యాదవులు జీవనాధారం కోల్పోకుండా తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవలసిన అవసరముంది. వారిని చాలా ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం కూడా జరుగుతున్నది. వారి నుంచి ఉన్ని కిలో రు. 1.50 కి కొంటున్నారు; బొంబాయిలో దానిని 25 రు.లకు అమ్ముకుంటున్నారు. ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకొని, వారికి తగు ట్రెయినింగ్ యిచ్చి, ప్రతి తాలూకాలో ఉన్ని మిల్లులను ఏర్పాటు చేసి, వారికి ఆర్థిక సహాయం కలగజేస్తే, మధ్యదళారీలు తినేబదులు గొల్ల వారు బ్రతికడానికి; వారు వారి వృత్తి కోల్పోకుండా వుండడానికి వీలవుతుంది: ఆర్థిక మంత్రిగారు నా యీ సూచనను గురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

ఇంక, ప్రభుత్వం అనేక పథకాలు వేస్తున్నది, బాగానే వుంది కాని, యీ పథకాలు సక్రమంగా ఎందుకు అమలుకావడం లేదు? ఈ విషయమై ప్రభుత్వం ఒకసారి ఆలోచిస్తే బాగుంటుంది. ప్రభుత్వం యిచ్చే సబ్సిడీలు ప్రజలకు అందడం లేదు. మధ్యదళారీలకు, ప్రభుత్వోద్యోగులకు, పైరవీకార్లకు చెల్లించుకోవడంతో ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ అయిపోతున్నది వ్యవసాయ బావులకు సంబంధించి ప్రభుత్వం యిచ్చే 12 వేలు యిందుకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రజలలో — యీ సబ్సిడీ మాకు చేతికి అందేది కాదు, మాకు వుపయోగపడేది కాదు అనే అభిప్రాయం ఏర్పడింది. ఈ విషయంపై సమగ్రంగా ఆలోచించి, ప్రజలకు యీ పథకాలు, సబ్సిడీలు చేరేందుకు ప్రభుత్వం ఏదయినా ఒక పద్ధతి ఆలోచించవలసి వుంది. హౌసింగ్ స్కీముగురించి గాని, వ్యవసాయ బావుల గురించిగాని, ఆయిల్ ఇంజన్ల విషయంలో గాని, యిదే యిబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇంక, ఆయిల్ ఇంజన్లు బజారులో రు. 4,500 లకు దొరుకుతుంటే, ఎక్స్, ఎం. బిన్ నుంచి రు. 5,600 లకు దొరుకుతున్నవి. నేను యీ విషయమై ఒక ప్రశ్న వేశాను. దానికి, సహకార శాఖా

మాత్రులు స్పీకర్‌గారి చాంబర్‌లో దీనిపై మాట్లాడదామన్నారు. వారు, ఇంతవరకు మాట్లాడలేదు లేదు క్వాంటిటీ, ప్రభుత్వం వేసేపథకాలు, సక్రమంగా, ప్రజలకు చేరేందుకు ఏదయినా పద్ధతి ఆలోచించమని నేను కోరుతున్నాను. అట్లా చేస్తేనే యీ ప్రభుత్వానికి కొంతైనా మంచి పేరు వస్తుంది.

ప్రభుత్వం ఎన్ని పథకాలు వేసినా, వాటిని సక్రమంగా ప్రజలకు అందజేయాలనే భావన ప్రభుత్వ యంత్రాంగంలో లేదు. ప్రజా నాయకులలో లేదు. ఈ విధంగా నేను చెబుతున్నందుకు నన్ను మన్నించాలి. నేనీ విషయాన్ని ఎంతో ఆవేదనతో చెబుతున్నాను. కళ్లారా చూస్తున్నాను కాబట్టి చెబుతున్నాను. మేము బాధపడుతున్నాంకాని, ప్రజలకు ఏమీ సమాధానం చెప్పలేక పోతున్నాం. మధ్య దళారీలకు తప్ప, అధికారులకు తప్ప, ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మొత్తాలు చేరడం లేదు. వారికి చేరే పద్ధతి, విధానం ఏదయినా గట్టిగా ఆలోచించమని ఆవేదనతో చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పోతిశ చిన్న :— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను బలపరుస్తూ, యీ సందర్భంలో కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకురావలయునను కుంటున్నాను. ఈ బడ్జెట్ ప్రజల అవసరాలకు అనుగుణంగా లేదని, సరియైనమార్గంలో లేదని, ప్రజల విశ్వాసం ప్రభుత్వం కోల్పోయిందని ప్రతిపక్షంలోవున్న పెద్దలు చెబుతున్నారు. ఐతే, ప్రజల విశ్వాసం మేం కోల్పోతున్నామో, లేక ప్రజల విశ్వాసం పొందుతున్నామో, ఆ విషయం అందరికి తెలుసు, నేను ఒక విషయం వారిని అడుగు తున్నాను. మనం ఎన్నికోబడి యిక్కడికి వచ్చి నాలుగున్నర ఏళ్లు అయింది. ఈ నాలుగున్నర ఏళ్ళలో మీరు మీ మీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రభుత్వంతో ఏ పనులూ చేయించుకోలేదా ? అని నేను వారిని అడుగుతున్నాను. ఎక్కడ ఏ పనులు కొనసాగాలన్నా, ప్రభుత్వం అడ్డుపడుతున్నదా ? మీరు ప్రజలకు చేసే సేవకు సంబంధించి ప్రభుత్వం ఎక్కడయినా కించపరచిందా ? ఇది ఆలోచించమని అడుగుతున్నాను అలాగే, ప్రతిపక్ష సభ్యుల నియోజకవర్గాలలో కంటే - అధికార పార్టీకి చెందిన సభ్యుల నియోజకవర్గాలలోనే చాలా తక్కువగా పనులు జరుగుతున్నాయనేది గమనిస్తే తెలుస్తుంది. ఈ విషయం చూసి, మీరు మాటాడటం మంచిది అన్యాయం జరుగుతున్నది మాకు మీకు కాదు అని నేను మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తరువాత దేశ పరిస్థితులేమిటో మీకు తెలుసు, స్వాతంత్ర్యం రాకముందు, బ్రిటిష్‌వారు ఇక్కడవున్న ప్రజలకు ఏమిచేశారు? 33 కోట్ల ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఆనకట్టలు మొదలయినవి ఏమైనా చేశారా ? యీ దేశాన్ని కొల్లగొట్టారు తప్ప యిక్కడి ప్రజలకు కావలసినవేమి చెయ్యలేదని మీకు మనవిజేస్తున్నాను ఆనాడు 1947 ఆగష్టు 14 అర్ధరాత్రి ఎర్రకోటపై జవహర్లాల్ నెహ్రూగారు త్రివర్ణపతాకం ఎగురవేసిన తరువాత చేసిన స్టేట్‌మెంట్ - పుస్తకాలుగా తరువాత అమ్మారు, దేశ సమస్యలను పరిష్కరిండానికి

కంకణం కట్టుకున్న విషయం మీకు తెలుసు. ఈ దేశంలో ఆదుకున్నసే వారు స్వతంత్ర దానికి వీల్లేదు ఆ దేశ ప్రజ సమస్యలు పరిష్కరించి తీరుతామని వారు ఆ వాదు. కంకణం కట్టుకున్న విషయం మీకు తెలుసు

బ్రిటిష్ ప్రభుత్వ కాలములో ఇండియా మొత్తము మీద 5 కోట్ల టన్నుల పంట పండిస్తే ఈనాడు వున్న సౌకర్యాలు ఏమిటో అందరకు తెలుసు. గ్రామాలలో ఎవరి యింట్లో అయినా పెండ్లి వస్తే సామానుకోసము రెండు ఎడ్ల బండి కట్టుకొని బస్తీలకు రావలసివచ్చేది. ఆ పరిస్థితిలో బ్రిటీష్ ప్రభుత్వం వదిలిపెట్టి వెళ్ళిపోయిన ఈ దేశములో ప్రణాళికా బద్ధముగా దేశాన్ని అభివృద్ధి చేయాలని 25,000 కోట్ల రూపాయలు నెహ్రూ గారు అప్పు తీసుకువచ్చారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో 5,500 కోట్లు ఖర్చుపెట్టి దేశములోని ప్రజలకు సరిపోయే ధాన్యాన్ని పండించడానికి 300 ప్రాజక్టుల నిర్మాణ మును చేపట్టారు 60 వంతులు ఈ ప్రాజక్టులపైన ఖర్చు పెట్టారు. మిగతా డబ్బు పరిశ్రమలు, ఇతర కార్యక్రమాలపైన ఖర్చు పెట్టారు. కాని ఆ ప్రాజక్టులను ఏటిలో కొట్టుకుపోయే విధంగా కట్టారు. అంటే అది ఇంజనీర్ల తప్పో, ఇతర అధికారుల తప్పో, కంట్రాక్టర్ల తప్పో ఆలోచించవలసిన బాధ్యత పాలించే పాలకపక్షముమీదనే కాదు ప్రతిపక్షముపైన కూడా బాధ్యత వుందని మనవి చేస్తున్నాను. 6 సంవత్సరాలు అయ్యేటప్పటికి నిరుద్యోగ సమస్య పెరిగిందని గమనించి రెండవ ప్రణాళికా కాలములో 60 శాతము డబ్బును పరిశ్రమలమీద పెట్టారు. ఈ దేశములో నిమిషానికి 37 మంది పుడుతున్నారు. సంవత్సరానికి కోటి 30 లక్షలు పెరుగుతూవుంటే నెహ్రూగారి ప్రభుత్వము అమెరికావంటి దేశాలతో సంప్రతించి జనాభా పెరుగుదలను అరికట్టడానికి కృషి చేస్తే ఇప్పటికి 70 కోట్లకు వచ్చాము. భారతదేశము కన్నతల్లిలా వీరందరికి కావలసిన సౌకర్యాలను కల్పించవలసిన భాధ్యత వుంది. 5 కోట్ల టన్నుల నుంచి 12 కోట్ల టన్నులకు పంటలను పెంచుకొన్నాము. గ్రామాలలోనా, పట్టణాలలోనా అని కాకుండా భారతదేశము మొత్తముమీద ప్రజలకు కావలసిన సౌకర్యాలను కలుగచేశారు. అది అభివృద్ధి కాదంటారా ? ఆత్మసాక్షిగా అది అభివృద్ధి కాదని చెప్పగలరా ప్రతి పక్షమువారు? 17 సంవత్సరాలు నెహ్రూగారు పాలించారు. తరువాత ఇందిరాగాంధి పాలిస్తున్నారు. వీరు నడుపుతున్న ఈ నౌకను ఒడ్డుకు చేర్చటానికి బదులు చిల్లులు ఎట్లా పొడవాలా అనేది చూస్తున్నారు. ప్రజలకు క్షేమము చేయాలని కాని, ఈ దేశాన్ని రక్షించాలని కాని ప్రతిపక్షమువారికి ఏమైనా వుందా అని అడుగుతున్నాను. అటువంటి అభిప్రాయం వుంటే మన రాష్ట్రములో జరుగుతున్న దొంగతనాలు కాని, ఖూనీలు కాని విచారించడానికి అన్ని పార్టీలతో కూడినకమిటీని వేయండి ఏ పార్టీ తప్పు చేసినా వారిని ఖండించే పరిస్థితి మనకు అందరకు వుండాలి. రోడ్డుపైన బహిరంగముగా ఖూనీ జరిగితే యిద్దరూ కలిసి రాజీ పడ్డము చూస్తూ వుంటాము. మనము కూడా కొంచెము ఆత్మపరిశీలన చేసుకొని మంచినిమంచిగాను చెడును చెడుగాను చెప్పడానికి ప్రయత్నం

చేస్తే బాగుంటుంది. దొంగతనము జరుగుతున్నది అంటె ప్రతిపక్షమువారికి పట్టుకొన వలసిన బాధ్యత లేదా? ఈ రాష్ట్రము వారిది కాదా? బ్లాక్‌మార్కెటు చేస్తూంటే పెద్దవారు అని కాకుండా ఎవరైనా సరే బయటపెట్టవలసిన అవసరం అందరిపైన వుంది. కాంగ్రెస్ పార్టీకి చెందినవారైతే ప్రతిపక్షాలవారు పెట్టుకొని చెప్పవచ్చు. అలా ఏమైనా ఒక్క కేసు అయినా అప్పగించారా? ప్రతిపక్షమువారు అట్లాగే వుండి ఆరోపణలు చేస్తూ వుంటారా? ప్రభుత్వమే అన్నీ చేయాలా? ప్రజాస్వామ్యములో అందరికి అధికారం వుంది అంటున్నారు కదా. అటువంటి కేసులను వారు కూడ పట్టుకొని పోలీసుకు అప్పగిస్తే తప్పులు చేసేవారు కొంచెము భయముతో వుండే దానికి అవకాశం వుంటుంది. అన్ని పార్టీలలోను మేధావులు వున్నారు. విజ్ఞానవంతులు వున్నారు. రాష్ట్రాన్ని ఎట్లా తలక్రిందులు చేయాలని ఆలోచించే మేధావులు వున్నారు. అందరూ కూర్చొని జరుగుతున్న పొరపాట్లను గురించి ఆలోచించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనడానికి ఆలోచన చేయాలి. ఆరోపణలు చేస్తే పేపర్సులో వస్తాయి తప్ప వేరే ఉపయోగము ఏమీ వుండదు. తప్పులను తప్పులుగా ప్రతిపార్టీవారు అంగీకరించే పక్షములో న్యాయము జరుగుతుందని మనవిచేస్తున్నాను.

అవి మీ దగ్గర లేదు. మా దగ్గర లేదనుకుంటున్నాను. భారతదేశములో 47 నుండి ఈనాటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా మీరు ఆలోచన చేస్తే తెలుస్తుంది ఆలాగే ఆంధ్రప్రదేశ్ గురించి కూడ. నిన్న సచివాలయములో స్ట్రయిక్ అన్నారు. అందరి దృష్టిలో రామన్ చాలా మంచివాడు అంటారు. నేను వర్కుషాప్ ప్రెసిడెంటుగా వున్నప్పుడు వారు పి డబ్ల్యు డి సెక్రటరీగా వున్నప్పుడు రెండు కేసులు తీసుకువెడితే ఫోన్ మీద మాట్లాడి సర్దుబాటు చేశారు. అందువల్ల మంచి వాడు కాదనం లేదు. జనరల్‌గా వారు మంచివారు అని అందరు చెబుతారు. ఒక సెక్షన్‌లో తగాదా వచ్చినప్పుడు దానికి సంబంధించి యూనియన్ చూచుకోవాలి. యూనియన్ అంటే రెండు పద్ధతులు వున్నాయి. మీకు తెలుసు, మాకు తెలుసు. యూనియన్ లంచ్ అవర్‌లో రిప్రజెంట్స్ చేయడానికి వెళ్లినప్పుడు యూనియన్ సెక్రటరీ ప్రెసిడెంటు వెడుతారు. ఎవరికైతే అన్యాయం జరిగిందో వారిని సంతృప్తి పరచడానికి వారిని కూడా యూనియన్‌వారు తీసుకుని వెడుతారు. సమస్య పరిష్కారం చేసుకుంటారు. ఏదైనా సమస్య వుంటే ఆ సెక్షన్‌లో జరగాలి స్ట్రయిక్. నేను సాయంత్రం అక్కడకు వెళ్ళాను, దెబ్బలు తిన్నవారిని చూశాను అక్కడికి వెళ్ళినవారము వారిని ఓదార్చాము. అయినా అక్కడికి వెళ్ళిన పెద్దమనుష్యులు ఏ పార్టీ అయినప్పటికీ నిప్పుమీద కిరసనాయలు పోసినట్లుగా లేపడం ప్రారంభించారు తప్ప వారిని సముదాయించి యిది మన ప్రభుత్వం అని చెప్పలేదు. ఇటువంటి అల్లరి చరిత్రలో లేదు. సెక్రటేరియట్ పెట్టినప్పటి నుండి చరిత్రలో ఏనాడు ఈవిధంగా జరుగలేదు. ఆది ఆంధ్రలకే అప్రతిష్ఠ. ఒక సెక్షనుతో ఎప్పుడైతే అన్యాయం జరుగుతుందో అందరం కలసి సర్దుబాటు

చేయాలి. ఈ విషయం తెలియక ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి ఎంతోమంది చార్జీ క్రింద డబ్బు ఖర్చు పెట్టుకొని వచ్చి తమ పనులు చూచుకుందా మనుకుంటే సెక్రటేరి యట్ స్తంభించిపోయింది. ఒక సెషనులో ఎప్పుడైతే ఈలాంటిది ఏర్పడుతుందో యూనియన్ తరఫున ఆర్థిక సహాయం చేయవచ్చు. దానికి బలం చేకూర్చవచ్చు, కాని అందరిని బంధు చేయమనడం చాలా అన్యాయం, హాస్యాస్పదం. ప్రతిపక్షాలవారు కూర్చుని ఈ ప్రభుత్వం మనది అని వారికి నచ్చచెప్పాలి కాని యింత హీనంగా చేసుకోవడం అందరికి అప్రతిష్ఠ అని మనవిచేస్తున్నాను. పోతే మనకు కో ఆపరేటివ్ మిల్లులు వున్నవి. 80, 100 వరకు వున్నాయి. సెంట్రల్ గవర్నమెంటు నుండి తెచ్చిన డబ్బుతో దాదాపు పది ఏండ్ల క్రిందట ఈ రాష్ట్రములో కట్టారు. ఆ మిల్లుల్లో కొన్ని నడవకుండా వున్నవి విజయభాస్కర రెడ్డిగారు ఛైర్మన్‌గా వున్నప్పుడు పెట్టి నటువంటివి. రైస్ మిల్లులు పని చేయడంలేదు. ఆ మిల్లులను సరైన పద్ధతిలో నడప డానికి తగిన పెట్టుబడి పెట్టడానికి ఈ బడ్జెటులో డబ్బు కేటాయించినట్లుగా లేదు. పాడైన మిల్లులను రిపేరు చేస్తే బాగుంటుంది. ఆ విధంగా రిపేరుచేసి ఆంధ్రప్రదేశ్ లోని సన్నకారు రైతులనుండి వచ్చే పంటను తీసుకొని జమచేసి సరైన విలువ వచ్చి నప్పుడు వారికి ధర యివ్వడానికి అవకాశం వుంది. అట్లా చేయకపోవడం వల్ల సన్నకారు రైతులు పండించిన పంటకు నష్టం వస్తున్నది. ధనవంతులైన మిల్లు యజ మానులు తక్కువ ధరకు వారినుండి తీసుకొని స్టాకు చేసుకొని ఎక్కువ ధరకు అమ్ము కొని లాభాలు ఆర్జించడంవల్ల సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

ప్రైవేటు మిల్లులవారు జాతీయం చేసిన బ్యాంకుల నుండి డబ్బును అప్పు రూప ములో తీసుకొని సన్నకారు రైతుల నుండి ధాన్యమును కొని నిలువ చేసుకొని రేటు వచ్చేవరకు ఆపుజేసుకొని విపరీతమైన లాభాలు ఆర్జిస్తున్నారు. రైతుల నుండి తక్కువ ధరలకు కొంటున్నారు. జాతీయం చేసిన బ్యాంకుల నుండి డబ్బును అప్పు రూపములో తెచ్చి యీ కోఆపరేటివ్ మిల్లుల్లో పెట్టి సన్నకారు రైతులనుండి ధాన్యం కొని సరైన రేటు వచ్చినప్పుడు వారికి డబ్బు చెల్లిస్తే బాగుంటుంది. పదిబస్తాలు పండించే రైతులకు 15 బస్తాలు పండించాలనే వుత్సాహం వస్తుంది. వారు బాగా కృషి చేస్తారు. ప్రభుత్వం దాని కొరకు ప్రయత్నం చేయాలని చెబుతున్నాను. ఇది న్యాయమైనటువంటి కోరిక. 50 కోట్లు ఖర్చుపెట్టి మిల్లులను కట్టారు, వాటిని ఆపీసర్లు నిరుపయోగం చేస్తున్నారు. డెవలప్ మెంటు కమిటీలో నేను అడిగితే ఆపీసర్లకు చీమ కుట్టినట్లయినా లేదు. 50 కోట్లు పోయినా ఫరే, మిల్లులు నాశనం అయిపోయినా సరే అనే పద్ధతిలో వారు వున్నారు. దీనిని పరిశీలించి యిప్పటికైనా డబ్బు యిప్పించే ఆ రైస్ మిల్లులు నడిచేట్లు చేసి సన్న కారు రైతులను రక్షించ వలసిందిగా కోరుతున్నాను పోతే మిల్లుల్లో పని చేస్తే

సామాన్య స్త్రీ కార్మికులకు, ముఠా కార్మికులకు, డ్రైవర్సు, రిక్షా కార్మికుల కొరకు అంజయ్య లేబరు మినిష్టరుగా వున్నప్పుడు హమాలీస్ యాక్టు అని పెట్టారు. ఎన్ఫోర్స్ మెంటు ఆఫీసర్సును పెట్టినప్పటికీ ఆ యాక్టును యింతవరకు అమల జరుపలేకపోతున్నారు. ఎన్ఫోర్స్మెంటు ఆఫీసరులతో-ఫోర్స్ కనబడడం లేదు. ఆయన యజమానులకు లంగి పోతున్నారు. లేబరు ఆఫీసర్సు గాకుండా ఎన్ఫోర్స్మెంటు ఆఫీసర్సును వేశారు. ఈ కూలీ కు, కార్మికులకు సరైన వేతనాలు యిస్తున్నారా, మస్టర్సు చేస్తున్నారా అనే విషయం చూడడానికి - ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద తెల్లవారి జామున 4 గంటలకు పక్కలో వున్న పిల్లలను వదిలిపెట్టి స్త్రీ కార్మికులు పని మీద ఎక్కి 8 గంటలకు మరో పెడుతుంది వారు 12 గంటలకు దిగిపోతారు, అప్పుడు 8 గంటలకు దిగిన వారు 11 గంటలకు తిరిగి పనిమీదకు వస్తారు వారికి, యీ మధ్యన ఫ్యాక్టరీలో రెండు గంటలు కరంటు పోతే 7 రూపాయలు పేజెస్లో రెండు గంటలకు ఎంత అవుతుందో లెక్క కట్టి తగ్గించి యిస్తున్నారు తెల్లవారుజామున వచ్చి రాత్రి 8 గంటలకు సేవచేస్తున్నవారికి యీ విధంగా ఇబ్బంది పెడుతున్నారు నీకు కరంటు లేకపోతే నేనా బాధ్యుడను ? ప్రభుత్వ ఆక్టులో స్పష్టంగా వుంది, జి. ఒ వుంది, పూర్తి వేజెస్ యివ్వవలసిందని స్పష్టంగా వుంది ఇది ఎన్ఫోర్స్మెంటు ఆఫీసర్లు అమలుపరచడం లేదని మీ దృష్టికి తెస్తున్నాను. ఇక మీదనైనా ఆ కార్యక్రమము చేయకపోతే పక్కమీద పిల్లలను వదిలి పెట్టి పొట్ట కరకు తెల్లవారుజామున 4 గంటలకు వచ్చి కష్టించి పని చేసిన స్త్రీ కార్మికులకు అన్యాయం చేసినట్లు అవుతుంది. రెండు గంటలు కరంటు లేకపోతే వారిని శిక్షిస్తారా ఏమిటి న్యాయం ? అందుకని జాగ్రత్తగా చూడాలని కోరుతున్నాను.

ఇక పోతే విజయవాడ పట్టణములో వున్న ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం దగ్గర్తో పండ పడకలను యిచ్చింది అందుకు హెల్త్ మినిస్టరుగారికి అభినందనలు తెలుపుతున్నాను. వాటిని త్వరగా ఓపెన్ చేయవలసిందని కోరుతున్నాను. మంచాలు లేవు. విజయవాడ 6 లక్షల జనాభా పట్టణం. 300 పడకలు వున్నవి, యింకా రెండు వందల పడకలు యిస్తే సంతోషిస్తాము. వారిని అభినందిస్తాము. ఈ బడ్జెటును సమర్థిస్తూ యింతకంటే ఎక్కువ యింకెవరైనా చేయగలిగింది ఏమీ లేదని ఆర్థిక మంత్రిగారి అభినందిస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలువుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును చూస్తే అంకెల గారడీగా కన్పిస్తున్నది. ఎందుకంటే వారి లెక్కల ప్రకారం, తలసరి ఆదాయం పెరిగింది. ధరలు తగ్గినవి, అంతా సవ్యంగా వుంది అని చూపించారు. గారడీ

వాడు తట్టలో కుందేలు పిల్లను చూపించి మామిడి చెట్టు నాటి పండ్లు పండించి అందరికి తినిపించి, అన్ని చేయగలిగినవాడుగా చూపించి ఆఖరుకు వచ్చి పాపెళ, అర్థ రూపాయ యిస్తామని అందరికి అపరిమితంగా ఈ బడ్జెట్లో కనిపిస్తున్నది. అన్నీ వున్నవి ఆఖరుకు వచ్చి ఏమీ లేవని జనం నుండి వసూలుచేసే పరిస్థితి కనబడుతున్నది. ఈ బడ్జెటులో వాస్తవానికి ప్రజల యొక్క ఆదాయమును పెంచడానికిగాని ప్రజల అవసరాలను తీర్చడానికిగని పెద్దగా ఏమీ వున్నట్లు కన్పించడం లేదు. వారు కొన్ని చిట్కాలు ప్రవేశపెట్టారు. అదేమంటే 7, 8 పాయింట్లు - యిండ్లకు యిచ్చాను, నీటి సరఫరాకు యిచ్చాను, పారిశుధ్యానికి యిచ్చాను అని ఇవి అన్నీ లెక్కపెడితే చిల్లికుండలో పాశం వండి శతకోటి లింగాలకు సంతర్పణ పెట్టినట్లుగా వుంది. ఎవరికి అంటువు బలహీన వర్గాలకు గృహాలు అని వారు చెప్పినదానిని తీసుకుందాము. ఇంతవరకు సభ్యులు అటు పక్షము నుండి యిటు పక్షము నుండి చెప్పారు మీరు యిచ్చే వేయి రూపాయలకు గుడిశె అన్నారు. ఇంతవరకు చెన్నారెడ్డిగారు 400 రూపాయలు గుడిశెకు యిస్తే అవి యిప్పుడు చెదలు పట్టిపోయి మళ్ళీ మొదటికి వచ్చాయి. ఈ వేయి రూపాయలు వారికే యివ్వ బోతున్నారు, ఏడాది తిరగకుండానే తిరిగి ఎదురుచూసే స్థితిలో వుంటారు ఎందుకంటే తాటాకులు కూడ రాని పరిస్థితిలో వేయి రూపాయలు కేటాయిస్తున్నారు కనీసం నాలుగు వేలు అయినా కేటాయిస్తే నిలదొక్కుకునే పరిస్థితి వుంటుంది 4 వేల రూపాయలలో రెండు వేలు గ్రాంటుగా యిచ్చేప్పుడు దీనిలో రెండు వేలు యివ్వాలనే జ్ఞానం ఎందుకు రాలేదో అర్థం కావడం లేదు. రెండు వేల రూపాయలతో ఒక కప్ప్ర అయినా వేసుకోడా నికి ఎట్లా సాధ్యం అవుతుందో అర్థం కాని అంశము. దీనిని బ్రహ్మాండంగా యిండ్లకు కేటాయించామని మంత్రిగారు చెబుతున్నారు. వారు చెప్పేది ఏమిటి ? మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి, ఎప్పుడూ ఎదిరి చూస్తూ వుండాలి వారు. మేము యిస్తామన్నట్లుగా వుండా లనే వుద్దేశమేమో తెలియడంలేదు. రాయలసీమ గురించి వెంకట్రామయ్యగారు చెప్పారు. సమర్థిస్తున్నానంటూనే విమర్శిస్తూ మంచినీటి కొరత గురించి చెప్పారు. అనంతపురం తరువాత నల్లగొండను పేర్కొనవచ్చు. నాలగైదు సంవత్సరాలనుండి వరుసగా కరువు పరిస్థితులే. మంచినీరు లేకుండా పోయింది. మీరు యిదివరకు వేసిన బోర్స్. త్రవ్విన బావులు ఎండిపోయినవి. ఇదివరకు 100 అడుగులు వేసినవి యిప్పుడు 150 అడుగు లకు, 150 అడుగులకు వేసినవి 200 అడుగులకు వేయవలసి వస్తుంది. రోజు రోజుకు నీటి మట్టం దిగిపోతుంటే మీరు వేసిన బోర్ వెల్స్ వృధా కావడం జరిగింది. మంచినీటి కొరకు జనం అవస్థ ఎప్పటిలాగానే వుంటున్నది. ఇలాంటివి బడ్జెటులో పెట్టాలని మిని స్టరుగారి దృష్టిలో వున్నట్లు లేదు. ఇప్పటికి నాలుగైదు వేల జనాభా వున్న వూరుకు రెండు మూడు బోర్సు యిచ్చి సంతృప్తి పడండి అంటున్నారు. తెల్లవార్లు కుండలు బిందెలు పట్టుకొని తన్నులాడుకుంటున్నారు. బోర్సు లేని గ్రామాలు యిప్పటికీ వున్నవి. అటువంటి గ్రామాల్లో, తండాల్లో బోర్లు వేయాలంటే యింకా ఎన్ని ఏండ్లు బడ్జెట్లు పెడుతూ వుంటారో ఆలోచించండి. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి వెళ్ళినట్లు మీరు పదే

పదే కబుర్లు చెబితే ఏమి వుపయోగం? గ్రామీణ పారిశుధ్యానికి మీరు కేటాయించింది కోటి రూపాయలు గ్రామాలు, తండాలు అన్ని లెక్కకడితే 50 వేలు వున్నాయి. కోటి రూపాయలు అంటె వూరికి 500 రూపాయలు యివ్వగలరా? దానివల్ల ఆ గ్రామములో జరిగే పారిశుధ్యం ఎంత? మరుగుదొడ్లు కట్టిస్తున్నామంటున్నారు. ఏ రూపములో కట్టిస్తున్నారు, సంవత్సరానికి ఎన్ని చొప్పున ఎన్ని గ్రామాల్లో పూర్తి చేయగలరు? ఇప్పటికీ గ్రామాల్లో, వీధుల్లో పోవడం తప్ప మరుగుదొడ్డి అనేది వుందా? ఎక్కడైనా? సామాన్య జనంకు వారి గుడిశే తప్ప మరేమి లేదు, వేరే బాటల్లో బయలుకు పోవడం జరుగుతుంది. గ్రామానికి రెండు మూడు ఫర్లాంగుల దూరములో మొదట వాసన వచ్చేది యిదే. ఆ విధమైన స్థితిలో వుంది. గ్రామ పారిశుధ్యం గురించి ఎంత తక్కువ మాటాడితే అంత మంచిది. పంచాయతీ బోర్డు పరిస్థితి చూడండి. వెస్ట్ బెంగాలులో పంచాయతీ బోర్డుకు లక్ష రు.లు యిచ్చి మీ గ్రామానికి అవసరమైన పని చేసుకోండి అన్నారు. మన ప్రభుత్వం పావలా యివ్వడం లేదు. పంచాయతీ బోర్డు ఎన్నికలు జరిగాయి, ఏమి చేయాలో తోచకుండా వున్నారు. కనీసం మీరు యిచ్చిన యింటికొక బల్బు ఎగిరిపోయింది, బల్బు లేదు, వీధి దీపాలు లేని స్థితిలో పంచాయతీ బోర్డులు నడుస్తున్నాయి. వాటి ఆదాయం పెంచడానికి కనీస చర్య తీసుకోలేదు. పారిశుధ్యం గురించి మాట్లాడుతున్నారు. బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం అన్నారు. యిది ఎట్లా వుంది అంటె వెనుకటికి ఒక కోడలు అత్తకు బువ్వ పెట్టేది కాదు. తీరా కొడుకు వచ్చి మా అమ్మకు బువ్వ పెట్టినావా అంటే మీ అమ్మ తినదయ్యా అన్నదట. ఎందుకు తినదు అని అడిగాడట. వీడు అన్నం తినేటప్పుడు ఆ కోడలు అత్త వద్దకు పోయి అత్తా ముక్కుపోగు పెట్టుకుంటావా అందట. నాకెందుకే అని అత్త అన్నదట. వద్దు అన్నదని చెప్పిందట. ఇటా అత్తా ముక్కుపోగు పెట్టుకుంటావా అన్న పద్ధతిలో మధ్యాహ్న భోజనం అని చెబుతున్నారు. బడిలో సీటు లేదు, కూర్చోడానికి స్థలం లేదు, కొంప కూలి మీద పడేట్లుగా వుంటుంది, చెప్పడానికి వుపాధ్యాయులు లేరు, చదువుకోడానికి పుస్తకం లేదు మధ్యాహ్న భోజనం అని పెడుతున్నారు. సేవ్ చేసి మూడు నాలుగు చేతికి యిచ్చి మధ్యాహ్న భోజనం అంటారు. సేవ్ అంటే కారంపూస, దానినే మధ్యాహ్న భోజనం అంటున్నారు నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో. ఇది అత్తా, ముక్కుపుల్లా పెట్టుకుంటావా పసుపు రాసుకుంటావా అన్నట్లుగా వుంది, పిల్లవాడికి బడి వుందో లేదో తెలియదు. అందుకని యీ విషయం క్షుణ్ణంగా పరిశీలించాలి. స్కాలర్‌షిప్స్ యిస్తున్నారు, ఎంత కేటాయించారు. రెండు కోట్లు కేటాయించారు, ప్రాథమిక పాఠశాలల్లో ఎంతమంది హరిజన గిరిజన పిల్లలు చదువుతున్నారు. మొత్తం హరిజన పిల్లలకు హాస్టళ్ళలో ప్రవేశం కల్పించడానికి ప్రభుత్వం పూనుకుంటున్నదా?

(కోరం బెల్)

అందుకని కనీసం స్కూల్సులో చదవుతున్న హరిజన విద్యార్థులందరికి హాస్టలు వసతి కలుగజేస్తామనే హామీని ఈ ఆర్థిక మంత్రిగారు ఇస్తారా? బి. సి. విద్యార్థులకు 580 వరకు హాస్టల్సు కావాలనే ప్రతిపాదన వచ్చింది. అందులో 100 హాస్టల్సు ఇప్పుడు ఇస్తామని అంటున్నారు. 580 హాస్టల్సు కూడా చాలవని డైరక్టరుగారి అభిప్రాయం, అదేవిధంగా బలహీన వర్గాల విద్యార్థులు చదువుకొనడానికి అవకాశం కల్పించడానికి ముందుకు రాకుండా మేము చేస్తున్నామని చెప్పి ఒక కొత్త పద్ధతి ప్రవేశపెట్టి 20, 30 రూపాయలు స్కాలర్‌షిప్ ఇస్తామని అంటున్నారు. ఇందులో చూపించిన 2 కోట్ల రూపాయలలో ఎంతమందికి మీరు ఇస్తారు? బిసి, హరిజన, గిరిజన, బలహీన వర్గాల చదువుకునే విద్యార్థులకు నిర్దిష్టంగా ఈ పని చేస్తామని చెప్పే పరిస్థితి ఉంటే చెప్పాలని కోరుతున్నాను.

పట్టణ ప్రాంతాలలో గుడిసెల నిర్మాణం గురించి చెప్పారు. పట్టణంలో వెయ్యి రూపాయలతో ఏ గుడిసె కాదు. గుడిసెకు కనీసం 4, 5 వేల రూపాయలు అయినా లేకపోతే కాదు. కాని దీనికి కేటాయించింది కోటి రూపాయలు. కేవలం ఆశపెట్టి ఎవరికో కొద్దిమందికి ఇచ్చి ఎంతోమందికి ఇచ్చామని ఎన్నికల ప్రచారం చేసుకొనడానికి ఉపయోగపడుతుంది తప్ప మరి ఎందుకూ ఉపయోగపడదని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు ధరలు తగ్గాయని చెప్పారు. ఇదివరకు నూనె కిలో ధర 14 రూపాయలు వుంటే ఇప్పుడు 15 రూపాయలు అయింది. అదేవిధంగా ప్రతి వస్తువు ధర పెరిగింది. ధరలు తగ్గుతున్నాయని ఒక ప్రక్క చెబుతూ మరొక ప్రక్క డి. ఎ పెంచుతున్నారు. ధరలు తగ్గుతూవుంటే డి ఎ. ఎందుకు పెంచుతున్నారు? అందుచేత ఆ విధంగా విచిత్రమైన గారడి లెక్కలు చూపించడం సరైన పద్ధతికాదు. ఈనాడు తలసరి ఆదాయం పెరిగిందని అంటున్నారు పెరగడం కాదు-దిగుతున్నదని మన నిజ జీవితాలు తెలియజేస్తున్నాయి. రైతు పంట పండించి గత మార్చి నెలలో క్వింటాలు రూ. 120 లకు అమ్ముకొనడం చాలా కష్టమయింది. అదే క్వింటాలు ఇప్పుడు రూ. 160 లు వుంది. ఎకరానికి 18, 20 క్వింటాళ్లు రైతు పండిస్తే 20 × 40 = 800 రూపాయలు ఇప్పుడు దోపిడి చేసారు. రైతుకు వచ్చిన ఆదాయం, దోపిడిచేసిన విలువ ఎంతో చూడండి. దానివల్ల అతని ఆదాయం పెరిగిందో, తగ్గిందో చూడండి. తెలుస్తుంది. మంత్రిగారికి ఈ విషయం తెలియదా? అధికారి చెప్పింది తీసుకొని వచ్చి మొత్తం రాష్ట్రాన్ని తప్పుదు త్రోవ పట్టించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

ఈనాడు వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదు. మొత్తం రాష్ట్రమంతటా భయాందోళనలు ఉన్నాయి. కృష్ణా, గోదావరి జిల్లాలలో కూడా నాట్లు పూర్తి కాలేదు. నాగార్జున సాగర్ ప్రాంతాలలో కూడా చెరువులలోకి, కుంటలలోకి నీరు రావడం లేదు, వ్యవసాయ పంటల నాట్లు జరగడం లేదు, కూలీలకు పనులు లేవు. రైతుల నాయకులు

ఎండిపోతున్నాయి. రోము పట్టణం కాలిపోతూ ఉంటే నీరో ఫిడేలు వాయించుకుంటూ కూర్చున్నట్లు ఈ ప్రభుత్వం కూర్చున్నది. అంతకన్నా ఏమీ కనిపించడం లేదు. మా గొప్పతనం చూడండి, కోటి 18 లక్షల టన్నులకు పంట తీసుకొని వచ్చాము అని చెబుతున్నారు. ఇది నిజమైన పంటా? ఈ సంవత్సరం అంతా కరువే. ఇది అంతా మా ప్రయోజనకరమని చెప్పుకొనడం మంచిది కాదు.

అదేవిధంగా వైద్యం తీసుకుందాము. వైద్య పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉంది. గ్రామీణ ప్రజలకు - రైతులు, వ్యవసాయ కూలీలు హాస్పిటలుకు పోతే డబ్బు లేకుండా డాక్టర్సు చూస్తున్నారని మంత్రిగారు గుండెమీద చేయివేసుకొని చెప్పగలరా? డబ్బు లేకుండా హాస్పిటల్‌లో ఒక బెడ్ దొరుకుతుందని చెప్పగలరా? డబ్బు లేకుండా దొరికే పరిస్థితి ఈనాడు లేదు. వ్యవసాయ కూలీకి టి. బి వచ్చి హాస్పిటలుకు పోతే ఇప్పుడు మిమ్ములను అడ్మిట్ చేసుకొనడానికి లేదు, మందులు వ్రాసి ఇస్తాము అవి ఇంటికి వెళ్ళి వాడండి, పుష్టికరమైన ఆహారం వాడండని డాక్టర్సు చెబుతున్నారు. ఆ కూలి పని చేసుకునే అతను పని చేయకపోతే కుటుంబం నడవదు. అతను ఇంటికిపోయి బలమైన తిండితినమంటే ఏమీ తినగలుగుతాడు. ఆ విధంగా మందులు వాడలేక, బలమైన తిండి తినలేక ఎంతోమంది చనిపోవడం నేను చూసాను ఆదేవిధంగా హాస్పిటల్సు చుట్టూ ప్రదర్శనలుచేసి చివరకు ఊరుకొనడం జరుగుతూ ఉంది. అలాగే ఏమీ ఆదాయం లేనివారికి, చేతివృత్తులవారికి టి. బి లాంటి జబ్బు వస్తే వారు బలమైన తిండి తినడానికి నెలకు 50, 100 రూపాయలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెడతారా?

ఒక్కొక్క సమితిలో ఒక్కొక్క పి.హెచ్ సి. ఉంది లక్ష జనాభాకు ఒక ప్రయిమరి హెల్తు సెంటరు పెడితే అది వైద్యమా? ఈ మందులు దొరకక పసర్లు పోసుకొనడంవల్ల చనిపోయేవారు చాలామంది ఉన్నారు. ఆదేవిధంగా వారికి మందులు సక్రమంగా లభించకపోవడంవల్ల మంత్రాలు వేయించుకొనడంవల్ల ఆ రోగాలు తగ్గక చనిపోయినవారు చాలా మంది ఉన్నారు. ఈ రకంగా వైద్యం ఉంటే బ్రహ్మాండంగా వైద్యాన్ని అభివృద్ధి చేస్తున్నాము అని చెబితే కొంతమంది అధికార పక్ష సభ్యులకు అది కనిపిస్తున్నదంటే దానికి మేము చింతించడం తప్ప ఇంకేమీ లేదు ఇటువంటివారు ఉన్నారని విచారించడము తప్ప ఇంకేమీ ఉండదు.

విద్యుచ్ఛక్తి అనేది నేడు చాలా కీలకమైనపాత్ర నిర్వహిస్తున్నది. దీనియొక్క పరిస్థితి చూస్తే దీనికి కళ్ళు లేవు, చెవులు లేవు, ఏమీ వినదు, కనదు అన్నట్లు ఉంది. ప్రతి శాసనసభ్యుడిని రెండు గ్రామాల పేర్లు ఇమ్మన్నారు, ఇచ్చాము. వాటికి మేము కరెంటు ఇచ్చామని చెబుతున్నారు. ఊరి వరకు ట్రాన్స్‌ఫారంవేసి అక్కడ బుగ్గ వెలిగితే విద్యుచ్ఛక్తి వచ్చినట్లు చెబుతున్నారు. మాకు కావలసింది అదే అంటున్నారు.

మాకు ఇచ్చింది 50 వేలు, దానితో మీ గ్రామానికి ట్రాన్స్‌ఫారం వేస్తామని అంటున్నారు. శాసనసభ్యులు వ్రాసి ఇచ్చిన గ్రామాలు పరిస్థితి ఆ విధంగా ఉంది. ఇక 1000, 1500 రూపాయలు ఖర్చు పెట్టుకొని మామూళ్లు ఇచ్చి తిరిగితే మీటరు ఉంటే తీగ ఉండదు, తీగ ఉంటే మీటరు ఉండదు. మీటరు, తీగ అన్నీ ఉంటే కనెక్షను ఇవ్వరు.

అసలు ఈ విధంగా దీనికి దిక్కు మొక్కు లేనటువంటి పరిస్థితిలో మహా దుర్మార్గంగా ఈ పని సాగిపోతూ ఉంది. మన ప్రజలకు బ్రతుకు తెరువుగా ఉన్నటువంటి ఈ సమస్యను దీనికి పెద్దఎత్తున కేంద్రీకరించి ఇవ్వవలసిందిపోయి ఎదో ఎత్తుగా ఎన్నికలకొరకు చేస్తున్నట్లు వుంది. శాసనసభ్యుడు రెండు ఊర్లు చెప్పాలని వాటికి యిస్తామని అన్నారు. ఐదు సంవత్సరాలలో మూడుసార్లు చెప్పాము. మరి ఎన్ని ఊర్లకు ఇచ్చారు ? ఇకపోతే అవినీతిని అరికడతాము అని మంత్రిగారు చెప్పారు. ఈ శాసనసభలో ఎన్నో సార్లు ఎన్నో లక్షలు, కోట్లు రూపాయలు తిన్న విషయం ఈ నాలుగు సంవత్సరాలలో చెప్పాము. ఏమి చేశారు. ఏమి చెప్పినా ఆలోచిస్తాము. విచారిస్తాము ఎంక్వయిరీ చేయిస్తాము అనడంతప్ప ఒక్కరిమీద ఒక్క కేసు పెట్టారేమో చూపమనండి. సభ్యులకు అర్థము అవుతుంది ఇకపోతే పోలీసు వ్యవహారం. మొన్న సచివాలయంలోనే జరిగింది. అందరికి తెలుసు. ఇక సామాన్య జనం దగ్గర వారి మీద జరిగే దౌర్జన్యాలకు అంతు ఎక్కడిది ? ప్రజలను దొరికిన వారిని బర్లను బాదినట్లు బాదడమే తప్ప గ్రామాలలో జరిగేది ఏమీ లేదు. పోలీసుస్టేషనుకు తీసుకుపోయి రెండు నెలలు మూడు నెలలు ఉంచినా వారిని కొట్టినా అడిగే నాధుడు లేడు. వాడు మీ దగ్గరికి రాడు. చెప్పుకోడు. అడిగినా పాపము ఎస్. ఐ. వ్రాసింది మంత్రిగారు ఇక్కడ చదువుతారు. అసలు మనం నాగరికతా ప్రపంచంలో ఉన్నామా లేక మధ్యయుగంలో ఉన్నామో అర్థం కావడంలేదు. నేను పోలీసు ఎస్. ఐ. ని అడిగాను ఏమయ్యా ఇద్దరు కొట్టుకుంటే అది నేరమని మీరు తీసుకుపోతారు. తీసుకుపోయి మీరుచేసేది ఏమిటి మరల మీరు కొడతారు. వారు కొట్టుకుంటే నేరము, మీరు కొడితే నేరము కాదా ? ఇదేమిటని అడిగితే ఆయన నవ్వుతాడు. చెప్పుకుందామని పోతే విన్నందుకు నాకేమిస్తావు అంటారు. ఈ రోజున హైదరాబాదులో కూడా ఇంటికి తాళము వేసే బయటికి పోయే పరిస్థితిలేదు. ఆడవారు బయటకి తిరిగే పరిస్థితిలేదు ఇప్పుడు దొంగలకే రక్షణ ఉన్నట్లు కనబడుతున్నది గాని సామాన్య జనానికి రక్షణలేదు. మొన్న వరంగల్లులో జరిగిన హత్య చూసినా నల్లగొండలో జరిగిన చూసిన అట్లనే అనిపిస్తున్నది. నడి పట్టణంలో బస్సు స్టేషనులో వందలాది ప్రజలముందు హత్య జరుగుతుంది. హత్య చేసినవారిని పట్టుకోలేదు. నల్గొండ జిల్లాలో తొండ అనే గ్రామంలో భర్తకు వద్ది తీసుకుపోతుంటే ఆమెను ఒకడు గుంజాడు. మరి అది ఏ భర్తా సహించలేడు కదా. అతను ఒక దెబ్బ కొడితే అమీన్ సాబ్ వచ్చి భర్తను పట్టుకుపోయాడు. 307 క్రింద కేసు పెట్టారు.

ఎవరైతే గుంజారో వారిమీద కేసు లేదు. ఇదీ పోలీసుల పరిస్థితి. ఇది ఈ వేళ జరుగుతున్న లా అండ్ ఆర్డరు. ఇక విద్యకి వస్తే 3 నెలలు అయినా పుస్తకాలు ఉండవు. బడులు కూలిపోయేట్లు ఉంటాయి. వాటికి పైసా కేటాయించలేదు. వైద్యము అట్లా ఉన్నది. మరి ఇక మేము ఏదో అభివృద్ధి చేస్తున్నాము అంటే ఎట్లా నమ్మి ఈ బడ్జెట్‌ను బలపరచాలి ?అధ్యక్షా, ఈ కరువు జిల్లాలకు ఇంతకు ముందు జరురాములుగారు చెప్పారు. నల్గొండ జిల్లా మహబూబ్ నగర్ జిల్లా తీవ్రమైన కరువుకి గురి అవుతున్నాయి, శ్రీశైలము ఎడమకాలువ రిగ్యులేటరు పెడతామన్నారు. బడ్జెట్‌లో చూస్తే ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. పోచంపాడు రెండవ దశకు కూడా ఒక్క అర్ధ రూపాయి కూడా కేటాయించలేదు. మరి ఈ రెండిటిని బడ్జెట్‌లో చేర్చకపోతే ఈ రెండు జిల్లాలు తీవ్రమైన కరువుకు గురి అవుతాయి. వీటిని చేర్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రాపురం) :- అధ్యక్షా, మన ఆర్థిక మంత్రి గారు పెట్టిన బడ్జెట్‌ను ఆమోదిస్తూ కొన్ని చోట్లు ఎక్కువ కేటాయింపులు చేసిన దానికి వారిని అభినందిస్తున్నాను. మొత్తం ఈ పార్టీ ఆ పార్టీ అని కాకుండా అన్ని పార్టీలకు పట్టింది, అసలు రాష్ట్రానికే పట్టింది చెద. ఆ చెద ఏలా ఉంది అంటే రాష్ట్రం అనేది ఒక దేహం అయితే దానిలో శిరస్సు రత్నాలు వైఢూర్యాలు, మరి క్రిందకు దిగితే బంగారము వెండి రాగి. ఇక క్రింద మొల దగ్గరనుంచి శుభ్రంగా పుచ్చిపోయింది అనే సంగతి ఎవరూ గుర్తించడం లేదు. పల్లెటూర్లమీద అక్కడ అత్తగారి పెత్తనంలా ఉంది. అక్కడ వారి రక్త మాంసాలు పీల్చి పన్నులు తీసుకువచ్చి పట్టణాలలో పెడుతున్నారు అక్కడ కనీసం ఒక మరుగు దొడ్డి అయినా ఉండదు. గ్రామాలను సర్వనాశనం చేసి ఈ పాపాలు చేసి వారి రక్త మాంసాలు పీల్చి తెచ్చి లక్షలు కోట్లు దేవుడికి ఇస్తున్నారు. ఎందుకు ఇది. పల్లెటూర్లనుండి గర్భినిస్త్రీని హాస్పటల్‌కు తీసుకుపోవాలి అంటే సరి అయిన రోడ్డు ఉండదు. పల్లెటూరులో అందరు కలిసి ఒక మీటింగు పెట్టుకుంటాము అనుకుంటే సరి అయిన మీటింగు హాలు ఉండదు.

ఇప్పుడు గ్రామ స్థాయి నుంచి మన నూతన మార్గాలు యేర్పాటు చేసుకొని పటిష్టమైన బిగింపు లేకపోతే గ్రామాలు శిధిలమే కాదు శరీరం అంతా కుంపటి అయిపోతుంది. బ్రిటిష్ గవర్నమెంటు రాక ముందు పల్లెటూర్లలో ఒక కుటుంబంలో యెవరికయినా జబ్బు చేస్తే అప్పుడు ఒక పెద్ద మనిషి పొలానికి అని వీధులో నుంచి పెడుతూ ఉంటే ; ఆ కుటుంబంలో జబ్బు చేసిన వారిని పలకరించి తగిన కార్యక్రమాలు చేస్తే తప్ప వారు పొలానికి వెళ్ళే వారు కాదు. అంతే కాదు ఆ ఊర్లో యే పేటలో అయినా ఒక అమ్మాయి పెద్దది అయి పెళ్ళి కాకపోతే అక్కడ 10 మందితో కలసి మాట్లాడి ఆమెకు పెళ్ళి చేయించే వారు. ఆ విధంగా పెద్ద మనిషి తరతరాగా జరిగేది బ్రిటిష్

గవర్నమెంటు వచ్చిన తర్వాత యీ పద్ధతిని మార్చివేసింది, మరియు పల్లెటూర్లలో పెద్ద రైతు కూరగాయలు, పెరుగు, పాలు తాను అనుభవించకుండా వాటిని అమ్మి నా కొడుకు ఎం. బి. బి. ఎస్. డాక్టరు అయిపోవాలి, పెద్ద చదువు చదవాలి అనే స్వార్థంతో ఉండి గ్రామాలలో ఉండే పరిస్థితి సర్వనాశనం చేసినారు. ఆది మార్పు చేయాలి. ఆ విధంగా చేసినందువల్ల మేము బజారుకు వెడితే తెలుగు వచ్చిన వారు కూడా ఇంగ్లీషు తప్ప యేమీ మాట్లాడడం లేరు. తెలుగు ఉన్నదనేది కూడా వారికి గుర్తు లేదు. తెలుగు మాట్లాడకుండా ఇంగ్లీషు మాట్లాడడం చాలా ద్రోహం అవుతుంది. గ్రామ స్థాయిలో యెట్లా ఉందంటే చిత్రవిచిత్రమైన వడ్డీ వ్యాపారాలు జరుగుతున్నాయి వాటికి చట్టం లేదు, గవర్నమెంటు లేదు. వారిష్టం వచ్చినట్లు - నూటికి రూ. 10, 20 లు చొప్పున వడ్డీ తీసుకొని ఆ డబ్బు వసూలు చేస్తున్నారు. గవర్నమెంటు వడ్డీ వ్యాపారస్థుల చేతిలో పడిపోయింది. కనుక పంచాయితీ యెవరు యెంత వడ్డీకి అప్పు యిచ్చినారు రికార్డ్ చేసి వారి మీద చట్టం పాస్ చేసి చర్య తీసుకోవాలి. ఈ మార్పు తీసుకురాకపోతే గవర్నమెంటుకు ఎవరో అన్నది ఉండదు. అది తప్పకుండా చేయాలి. పల్లెటూర్ల నుంచి పంచాయితీ సమితులకు యెవరయినా అర్జంటుగా కోర్టులకు వెళ్ళాలన్నా, గర్భిణీ స్త్రీలు రెలివరికి హాస్పటల్‌కు వెళ్ళాలన్నా బస్సు స్టాండ్‌లలో బస్సులు దొరకక రద్దీ అయినావా యిబ్బందులకు గురి అవుతున్నారు. కనుక యెవరికి యే అవసరం ఉందో పంచాయితీ నోటీసుకు వచ్చి పంచాయితీ వారు పర్మిషన్ యిస్తే అటువంటి వ్యక్తులనే ఆ బస్సు వారు ఎక్కించుకొనే నిబంధన పెట్టాలి. లేకపోతే యిష్టం వచ్చినట్లు డబ్బులు సంపాదించి విలాసానికి బయలుదేరే వారికి తప్ప గ్రామం నుంచి ముఖ్యమైన పనులకు వెళ్ళే వారికి బస్సులలో వెళ్ళడానికి అవకాశం లేకుండా ఉంటుంది. అందువల్ల పంచాయితీలలో నేను చేసిన సూచనలు పాటిస్తే యీ కష్టం ఉండదు. నేను మొదట అసంబ్లీకి వచ్చినప్పుడు యుద్ధ ప్రాతిపదిక మీద యిళ్ళ స్థలాలు యివ్వాలి లేకపోతే యే కార్యక్రమం సాల్వ్ చేయలేమని చెప్పినాను. మనము యిచ్చిన అప్పులతో వారు యిళ్ళు కట్టుకుంటున్నారు. కాని ఆ అప్పులు యెప్పటికి వస్తాయనే ఆలోచన కూడా మనకు ఉండాలి ఎక్కువ మొత్తాలలో రుణాలు ఆకర్షించకుండా వాటిని తగ్గించి అవి 5 సంవత్సరాలకో, 10 సంవత్సరాలకో తిరిగి వసూలు కావడానికి పరిష్కారం చేయాలి. తర్వాత మాట్లాడితే కోర్టుకు వెడతారు. ఎవరయినా యిళ్ళ స్థలాల కోసం దరఖాస్తు పెడితే యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వారు యేమి చేస్తున్నారంటే ఆ యిళ్ళ స్థలాల కోసం అప్లికేషన్ పెట్టుకున్నవారిని మా ఎం. ఎల్. ఏల చేతనో, లేక సమితి ప్రెసిడెంట్ చేతనో యిప్పించి అవి కలక్టరుకు చేరితే తర్వాత సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసు వారు ఆ బెనిఫిషరీస్ దగ్గరకు పోయి మీకు యిళ్ళ స్థలాలు యిప్పిస్తాము యేమి యిస్తారు అని మాకు తెలియకుండా ఒక్కొక్కరి దగ్గర రూ. 25, 50 యి వసూలు చేస్తున్నారు. ఇదంతా గజిట్ పబ్లికేషన్ అయిపోయిన తర్వాత ఆ సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసు వారు యీ యిళ్ళ స్థలాలు

కావలసిన వారిని వదిలి యీనాందార్ల దగ్గరకు పోతున్నారు. వీరి దగ్గరకు పోయి అక్కడి రిప్రజంటేటివ్ గ్రామ కరణం, గ్రామ మునసబు, మరియు ఆ వేట పెద్ద మనిషితో భాగస్వామి అయి వీరంతా జాయింట్ అయి పెద్ద మొత్తం తీసుకొని యింకొక విధంగా బాగా పెండింగులో పెట్టడం లేకపోతే కోర్టుకు వెళ్ళాలని సోషల్ వెల్ ఫేర్ ఆఫీసులో యిచ్చిన సలహాకు కలక్టర్ యిచ్చిన గజిట్ పబ్లికేషన్ కాపీ రూ. 800 లకు అమ్ముతున్నారు. ఇదంతా యెంత చెండాలంగా ఉందంటే అంత చెండాలంగా ఉంది. అందువల్ల గవర్నమెంటు ఆలోచించి కోర్టులో పెండింగు లేకుండా ఒక సంవత్సరం లేకపోతే 6 మాసాలు అనేది నిర్ణయం లేకపోతే ముందు ముందు పని జరగడానికి అవకాశం ఉండదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రాజేశ్వరరావుగారు ఒక క్లారిఫికేషన్ అడుగుతారుట. తరువాత మీరు మాట్లాడండి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : ముఖ్యమంత్రిగారు యీ సెక్రటేరియట్ అసోషియేషన్ వారితో మాట్లాడి యీ నాటి సమావేశం లోపల ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాము. అందువల్ల ఆ సమావేశం జరిగిందా ? అంతవరకు యీ సభను పొడిగించి ఆ వార్త విందామా ? లేకపోతే...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఈ సభను పొడిగిద్దాము. వారు కూడా చెబుతారు.

Sri K. Prabhakara Rao : That is what I told him. It is settled.

Sri Ch. Rajeswara Rao : That is what I am anticipating.

శ్రీ పిల్లి అప్పారావు : 1935లో కోటిపల్లి నుంచి కాకినాడకు రైల్వేలైను వేశారు. ఆ విధంగా వేసిన తర్వాత మనకు యుద్ధం వచ్చినప్పుడు వారి అవసరాల కోసం యీ బ్రిటిష్ గవర్నమెంటు దానిని లాగివేశారు. అక్కడ ఎం.పి.లు ఆ లైను కోసం కేంద్రప్రభుత్వాన్ని యెంత అడిగినా యెప్పుడూ లేదు, లేదు అని మొండి చేయి చూపిస్తున్నారు. ఇప్పుడు కాకినాడ కోటిపల్లి మీదుగా నర్సాపురం కలపాలని చూసినారు. కనీసం అవి కాకపోయినా ఆ వేసిన పాత లైను కోటిపల్లి టు కాకినాడకు తప్పనిసరిగా కలపవలసిందిగా అది కేంద్రం దృష్టికి వచ్చేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. ఇంకొక విషయం యేమిటంటే మేము రైలు టిక్కట్టు కోసం రైల్వే వారిని అడిగితే ఫలానా తారీఖు వరకు ఫిలప్ అయిపోయినాయి బెర్త్‌లు లేవంటారు. మేము ఎం.ఎల్.ఏలము ప్రజల పనుల కోసం అర్జంటుగా వెళ్ళవలసి వస్తే రైలు టిక్కట్లు లేవంటే యెట్లా ?

రైల్వే వారికి ఎం.ఎల్.ఏలు అనే గౌరవం లేకుండా పోయింది. అందువల్ల నేను అతి ముఖ్యమైన తొందర పనుల గురించి వెళ్ళవలసి వస్తుంది కనుక యితర రాష్ట్రాలలో మాదిరిగా ఒక గంట ముందు మేము పాస్ చూపిస్తే రైళ్ళలో వెళ్ళే పరిస్థితి కల్పించాలి. దీనిని మంత్రివర్గం ఆలోచించి సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తీసుకు వచ్చి తప్పకుండా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

మునిసిపల్ ఎన్నికల్లో కోట్లకొలది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. రాజ్యము ఎవరి చేతుల్లో వుందో వాళ్లు ఈ ఖర్చును కంట్రోల్ చేయవలసిన అవసరముంది. ఇది గనుక చేయకపోతే భవిష్యత్తులో మనకు డబ్బు రాదు. డబ్బు లేకపోతే ప్రభుత్వము ఏమి చేస్తుంది? డబ్బు ఎక్కువగా వున్నవాళ్ళకు పిచ్చి పడుతున్నది. అప్పులున్న పేద వాళ్లకు, అప్పులు ఎక్కువయి, పిచ్చి పడుతున్నది. అందుచేత ఇద్దరిని కలపాలి. భవిష్యత్తులో కొత్త మార్గాలు రావాలి. ఎక్కువ డబ్బులు వసగూడే మార్గాలను ప్రభుత్వము చూపాలి.

వృద్ధాప్య పెన్షన్ విషయంలో సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు ఎక్కువ డబ్బు కేటాయించారు. సంతోషము. కొన్ని దేశాలలో వెయ్యి రూపాయలు తెచ్చే జీతగాడు 100 కి ఒక రూపాయి పెన్షన్ పట్టుకొంటారు. 100 కి ఒక రూపాయి ప్రకారం శిశు సంరక్షణకుగాను పట్టుకొంటారు. ఇటువంటి పథకాలద్వారా, ఎవ్వరికైతే బ్రతుకు దానికి వీలులేదో, అటువంటి వారిని "దేహి" యని పల్లెటూర్లలో చెంబులు మోయకుండా, కంచాలు పట్టుకోకుండా వుండేటటువంటి చట్టాలను ప్రభుత్వము తయారు చేయాలి. ఇపుడు పాస్ చేసిన డబ్బు చాలదు. వెయ్యి రూపాయలు ఆదాయమున్న ప్రతివాని నుండి మనము రూపాయి వసూలు చేయాలి. ఆ విధంగా వచ్చే వనరులను మనము కంట్రోల్ చేయాలి. దిక్కులేని వృద్ధులను వూరిలో స్వేచ్ఛగా వుంచకుండా, వారినందరిని హాస్టల్లో పెట్టే ఏర్పాటు చేయాలి. మనము 35 ఏండ్లనుండి ఎన్నో కష్టాలు పడుతున్నాము. ఎంతో బాధపడుతున్నాము. ఎన్నో ప్రభుత్వాలు వస్తున్నాయి. దుర్వినియోగమయ్యే డబ్బును మనము బయటకు తీయకపోతే ఇది ప్రభుత్వమే కాదు.

కోఆపరేటివ్ సొసైటీలున్నాయి. ఇక్కడ జరిగే మోసాలు ఏ డిపార్టుమెంటులో కూడా లేవు. పది మందికి రు. 50 ల చొప్పున డబ్బు యిస్తే వాటితో పెద్దవాళ్లు వడ్డీ వ్యాపారము చేసి, ఏడాదికి 1-2 లక్షలు డబ్బు కట్టవచ్చు. పేదవాడికి కోఆపరేటివ్స్ నుండి డబ్బు అందడం లేదు. గట్టిగా, కట్టుదిట్టంగా, న్యాయంగా పని చేయాలంటే, మనమిచ్చే 1000 మందిలో 100 మందిని సెలెక్టుచేసి, వాళ్లలో ఎటువంటి అప్పు లున్నాయి, ఏ వడ్డీమీద వున్నాయి వీటన్నిటిని పరిశీలించి, కాబూలి వాండ్ల కంపెనీల నన్నిటిని డబ్బు యిచ్చే ముందు వాచ్ చేసి, కాబూలి వాండ్లను పల్లె జోలికి వస్తే, లాకప్ చేస్తామనే చట్టాన్ని చేయాలి. 20 పర్సెంట్సు, 25 పర్సెంటు వడ్డీ పుచ్చుకునే వడ్డీదార్లను

నిలుపుదల చేసి, వాళ్ళ వడ్డీ కార్యకలాపాలను కాన్సెల్ చేసి, 5 సంవత్సరాలకు అసలు మాత్రమే వాళ్ళకు యిచ్చేటట్లు చేయాలి. యిచ్చే అప్పులు, చేతికి యివ్వక్కరలేదు. మామూలు లోను కాకుండా, ఆ కుటుంబములో వున్న ఖర్చు ఎంత ? చూడాలి. 2 వేలు ఆదాయము వస్తూ వుంటే 4 వేలు డబ్బు వచ్చేటట్టుచేసి, ఆ డబ్బును ఇవ్వకుండా దానికి బదులుగా ఎరువులు, బట్టలు, తిండిగింజలు అన్నీ వారికి సప్లయి చేస్తూ, ఆ అప్పు సంవత్సరంలో తీరకపోతే, 2వ సంవత్సరానికి దాన్ని అలాగే పెట్టుబడి పెట్టి ఆ వ్యక్తి సమస్యలనన్నిటిని ఒక ప్రణాళిక క్రింద తయారుచేసి, ఆ రకంగా చేస్తేతప్ప బీదలు బాగుపడరు. ఎన్నోకోట్ల బకాయిలున్నాయి. పేదవారిని బాగుచేయాలంటే ఇపుడున్న కోపరేటివ్స్ ఎవరి చేతుల్లో వున్నాయో, ఎవరెవరు ఎంతెంత పట్టుకొని పోతున్నారో చూడాలి.

ఒక గ్రామములో వందరూపాయల బస్తా ధాన్యాన్ని రు. 40 లు జూన్ నుండే ఇస్తారు. అడ్వాన్సు ఇపుడిచ్చి, వందరూపాయల బస్తా తీసుకొంటారు. అలాగే అన్ని రకాల చండాలం గ్రామస్థాయిల్లో వుంటున్నది. అది మార్పు చేయాలి. ఇతరచోట్ల రాయిగడలోనో మరి ఎక్కడనో ఒకరు నాకు చెప్పారు. ఏమిటంటే ఒక షావుకారి, డబ్బు మొత్తము పెట్టుబడి పెట్టి, మొత్తము పంట అంతా పండకపోతే, రెండవ సంవత్సరము మరల పెట్టుబడి పెట్టి, వచ్చిన పంటనంతా అతను తీసుకోను, వాడు రెండవ వాడి దగ్గరకు వెళ్ళడానికి వీలులేదు. వాని దగ్గరే తీసుకోవలెను. వీళ్ళు కోపరేటివ్స్‌కు వెళ్ళేదానికి వీలులేదా ? కోపరేటివ్స్‌ద్వారా కోటీశ్వరులే బాగుపడు తున్నారు. కాని అట్టడుగునపడిన వారు బాగుపడేదానికి ఏమాత్రమూ వీలులేదు. దీనిని మార్పు చేయాలి.

పోలవరం ప్రాజెక్టుగురించి ఎంతో చరిత్ర వుంది. ఆ ప్రాజెక్టువల్ల ఎంతో చక్కగా, అమోఘమైన ఫలితాలువచ్చి, రైతులకున్న కరువుకాటకములన్ని తీరిపోయి. పారిశ్రామికంగా విశాఖపట్టణమునకు అందించే మార్గాలున్నాయి. ఆ నడక ఏమిటో, ఏమి నడుస్తుందో, ఎవరు శ్రద్ధ పెడతున్నారో. దాన్ని గురించి ఏమైనా అవసరమైతే నిరాహారదీక్ష చేయడానికి సిద్ధంగా వున్నాము. దానికొక స్టడి గ్యాంగ్ తయారు అవు తోంది. అది మాత్రము ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని. గట్టి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

ఇర్రిగేషన్ గురించి ఒక మాట చెప్పవలసి వుంది. ఇతర రాష్ట్రాలలో చదువు రాని ఎం. ఎల్. ఎ. లకు ఒక యు డి. సి. ని ఇస్తున్నారు. ఇక్కడ చదువుకున్న చదువులేని ఎం. ఎల్. ఎ. లకు యు. డి. సి. న్ని యిస్తే బాగుంటుంది. లేకపోతే ఎం. ఎల్. ఎ. గా నెగ్గినందువల్ల లాభముండదు. ఇక్కడ పరిస్థితి ఎలా వుందంటే

పెద్దమోతుబర్రు అవడమూ, సమితి ప్రెసిడెంట్ అవడమా లేక పెద్ద రెడ్డి అవడమా కేవలము ఇవి అనుకోవడం తప్ప ఒరిజినాలిటి ఏమీలేదు. ఒరిజనల్‌గా వున్న కాలువలన్నీ తీసివేస్తున్నారు, కాలువలకు అడ్డుగోడలు వేస్తున్నారు. గండ్లు కొడుతున్నారు. ఏమైనా అంటే మీ తాతకు చెప్పుకో ఫో అని అంటున్నారు. పైన ఆయన సాగుబడి చేస్తారు, క్రింది వాళ్ళకు ఆకుమడికి నీరు కావలెనంటే క్రిందవున్న మైనర్, ఫీకర్ సెక్షన్స్ నీరు ముట్టుకుంటే చెట్టుకు కట్టేస్తామని అంటున్నారు. పంట కాలువలు బాగుచేయవలెను. పెద్ద రైతులు చిన్న రైతులను తినే బాధను పోగొట్టాలంటే, కాలువలన్నిటిని సిమెంటు చేయాలి. ఇందుకుగాను బడ్జెటులో ఎక్కువ డబ్బు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కట్నాల విషయం చూద్దాము. ఈ కట్నాల విషయంలో పెద్దలు మాట్లాడేటప్పుడు నన్ను కూడా పిలుస్తారు, ఏమి ప్రమాదం రాకుండా వుంటుందని పిలుస్తారు. అక్కడ జరిగే విషయాలు ఏమిటంటే కుర్రాడి జీతం ఎంత? మూడు వేలు. ప్రయివేటు ఆదాయము ఎంత? నాలుగు వేలు, అని చెబుతారు. ప్రతిపక్షాల వారిలో వున్నారు పెండ్లికొడుకులు, మా పక్షములో వున్నారు. ప్రయివేటు అంటే మన సమాజంలో వున్న కుళ్లు, కుళ్లు. ఆ కుళ్ళును పోగొట్టాలి. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ, వచ్చే సంవత్సరానికి డెవలప్‌మెంట్ డబుల్ చేస్తారని, వారిని అభినందిస్తూ, ఈ అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

## ANNOUNCEMENT

re: Constitution of Joint Select Committee

Mr. Deputy Speaker:- As promised The Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 1982 has been referred to a Joint Select Committee consisting of 20 members; 15 members from the Assembly namely:—

1. Sri Bhavanam Venkatram, Member-in-charge of the Bill.
2. Sri B.T.L.N. Chowdary
3. Sri M. K. V. Reddy
4. Sri K. Venkata Ramaiah
5. Sri P. Rajam

6. Sri N. Srinivasul Reddy
7. Sri D. K. Samarasimha Reddy
8. Sri B. Seetharamaiah
9. Sri E. Ayyapu Reddy
10. Sri Koratala Satyanarayana
11. Sri P. Janardhan Reddy
12. Sri N. Narasimha Reddy
13. Sri Janga Reddy
14. Sri Poola Subbaiah
15. Sri Sulthan Salauddin Owaisi

and 5 members from the Council. This Assembly recommends to the Council that Council do join in the said Joint Select Committee and Communicate to the Assembly the names of the members to be appointed by the Council to the said Joint Select Committee.

Amendments to Andhra Pradesh Gram Panchayats Establishment Rules, 1974 issued in G. O. Ms. No. 315 dated 13-5-81 is deemed to have been laid on the Table of the House.

## STATEMENT BY THE FINANCE MINISTER

re: Strike by the Secretaiat Employees.

Sri K. Prabhakara Rao:- With your permission on behalf of the Chief Minister I am happy to intimate to the House that the strike in the Secretariat has been called off.

రెండు రోజులనుంచి సెక్రటేరియట్‌లో నడుస్తున్న సమ్మె నిలుపదల చేయబడింది. వారి ప్రతినిధులతో యింతవరకూ చర్చించిన తరువాత యిద్దరు మంత్రులము వారి ప్రతినిధులతో కలిపి ఆమోదించిన విషయాలు సభకు తెలియపరుస్తున్నాను.

1) Statusque ante in regard to the Trade Union Rights. to have lunch hour peaceful demonstrations are recognised.

2) Prohibitary orders within the Secretariat in respect of employees shall not be imposed unless there is danger to property or life.

3) Magisterial enquiry to be expedited on the incidents of 2-8-82 within the Secretariat.

4) Discussions on demands to be presented with the Chief Secretary along with Mr. A. V. S. Reddy and then with the Chief Minister.

5) The Impugned order in respect of Panchayati Raj institutions which led to the agitation is kept un abeyance.

6) Period of strike is treated as special casual leave.

7) Ex-gratia to the injured on proof of injury.

8) No victimisation in any form on the striking employees.

9. Notice issued after de-recognising the Associations in the Secretariat is withdrawn.

These are the things.

శ్రీ ఎమ్. ఓంకార్ ఆనాలుగవ పాయింట్ ఏమిటో చెపుతారా?

Sri K. Prabhakara Rao:- They have presented some demands and about that the Chief Secretary and A. V. S. Reddy will have discussions with them. Further discussions will be held with the Chief Minister.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:- మొత్తం మీద సమ్మె నిలుపుదల అయినందుకు సంతోషిస్తున్నాము. ఈ పరిస్థితులు మరల పునరావృత్తం కాకూడదని కోరుతున్నాను. ప్రభుత్వం కూడా భవిష్యత్తులో యిటువంటి పరిస్థితులు రాకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:- ఈ సమ్మె అంతమైనందుకు సంతోషిస్తున్నాను.

All is well that ends well.

Mr. Deputy Speaker:- The House now stands adjourned till 8-30 A. M. on Thursday the 5th August 1982.

— — —